ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
30-6-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 150, పేజీలు : 12 వెల : 6.50

రథయాత్ర ప్రమాదంపై మేజిస్టీరియల్ విచారణ 9లో

అమెరికా కాన్సులేట్ బయట కాల్పులు

## మోడీ కేబినెట్‌లో మార్పులు, చేర్పులు!



### 3న పూర్తి స్థాయి మంత్రివర్గ సమావేశం
### ఎన్నికల వ్యూహంపై చర్చలు
### సంస్థాగత ప్రక్షాళనకూ అవకాశం

**న్యూఢిల్లీ,జూన్ 29:** విదేశీ పర్యటన తర్వాత ఆర్థిక వ్యవహారాల కేబినెట్‌కమిటీ సమీక్షను నిర్వహించిన ప్రధానిమోడీ పూర్తిస్థాయికేబినెట్ సమావేశం నిర్వహించేందుకు సిద్ధం అవుతున్నారు. జులై 3వ తేదీ ఆయన మొత్తం కేబినెట్ సమావేశం నిర్వహిస్తున్నారు. ఢిల్లీలోని ప్రగతిమైదాన్‌లో కొత్తగా నిర్మించిన కన్వెన్షన్ సెంటర్‌లో ఈసమావేశం ఉంటుంది. ఈ ఏడాదిచివరిలో కొన్ని రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలుండటం, వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలకు ఇప్పటికే ప్రణాళికలు వేస్తున్న నేపథ్యంలో ఇక కేవలం ఏడాది మాత్రమే గడువు ఉన్నందున కేబినెట్ విస్తరణ ఉంటుందన్న ప్రచారం జోరందుకుంది. ప్రగతిమైదాన్ కాంక్లేవ్ లోనే జి20 సదస్సును సెప్టెంబరులో నిర్వహించనున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా ఇతర కీలకపార్టీ నాయకులతో మోడీ ఇప్పటికే విస్తృత చర్చలుజరిపారు.
కీలక సమావేశంలో బిజెపి అధ్యక్షుడు నడ్డా పాల్గొనడంతోమంత్రివర్గంలో మార్పులు ఉంటాయన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ≫2

# కార్మిక భద్రతకు ప్రత్యేక చర్యలు



### పరిశ్రమల్లో ప్రణాళికాయుత విధానాలు అమలు
### ఎంఎస్ఎంఇలకు టెండరు సెట్ల ఫీజు, కనీస టర్నోవరు
### నిబంధనలనుండి మినహాయింపు: సిఎం జగన్

**విజయవాడ, జూన్29,ప్రభాతవార్తప్రతినిధి:** కార్మికులు ప్రయోజనాల కోసం ప్రభుత్వం పారిశ్రామిక భద్రతా విధానాన్ని ప్రణాళికగా యుతంగా అమలులోకి తీసుకుని వస్తోంది. పరిశ్రమల్లో పనిచేసే కార్మికులందరి పూర్తి భద్రత, భరోసా కచ్చితంగా కల్పించాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ఈప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు చర్యలను ప్రభుత్వం చేపట్టింది. రాష్ట్రంలో విశాఖలో గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ జరిగిన నేపథ్యంలో ఎపికి భారీగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రూ.లక్షల కోట్లకు మేర పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. ఈ క్రమంలోనే కొన్ని పెట్టుబడుల ఒప్పందాలుకార్యచరణలోకి వచ్చాయి.
ఈ క్రమంలో పారిశ్రామిక భద్రతా విధానాలను ప్రభుత్వం అమలు చేస్తోంది.ప్రతి పరిశ్రమ పరిధిలో కార్మిక భద్రతా చర్యలపై దృష్టిపెట్టింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు జారీ చేస్తున్న ఆదేశాల్లో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోని పరిశ్రమలు,ఇండస్ట్రియల్ పార్కులను వీటన్నింటిని సూచిస్తూ ఇండస్ట్రియల్ అట్లాస్‌ను రూపొందించాలని నిర్ణయించారు.ఎలాంటి పరిశ్రమలు ఏయే ప్రాంతాల్లో ఉన్నాయన్నదానిపై ఈ అట్లాస్‌లో వివరాలు పొందుపర్చాలన్నారు.కేటగిరి ప్రకారం ఎక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలన్న దానిపై ఈ అట్లాస్ ఉపకరించే విధంగా ఉండాలన్నారు.ఈ అట్లాస్‌రూపకల్పన వేగంగా అందుబాటులోకి రావాలన్నారు.
పరిశ్రమలు దాఖలు చేసే కాంప్లియన్స్ నివేదికలను ఏడాదికి రెండుసార్లు ఇచ్చేలా చూడాలన్నారు. వీటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నామన్న అంశాన్ని సంబంధిత కంపెనీలు బోర్డులపై పెట్టాలన్నారు. కేవలం పరిశ్రమల్లోనే కాకుండా ఇండస్ట్రియల్ పార్కుల్లో కుడా నిబంధనలు అమలు చేయాల్సి వుందన్నారు.ఈ విషయంలో గతం నిర్వహించిన సమీక్షా సమావేశ అనంతరం పురోగతి నివేదికల రూపంలో ఉండాలన్నారు.ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా పర్యవేక్షణ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. పరిశ్రమలో ఎటువంటి దుర్ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పారిశ్రామిక ప్రమాదాల నివారణకు ఒక పారిశ్రామిక భద్రత విధానం ఉండాలని ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యానించారు.ఈ దిశలోనే గతంలో మనం తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా సేఫ్టీపాలసీని తీసుకుని రావడం జరుగుతుందన్నారు. పరిశ్రమల భద్రత కోసం ప్రస్తుతమున్న రెగ్యులేటరీ వ్యవస్థలన్ని సేఫ్టీపాలసీ కిందకు తీసుకుని రావాలనే దిశలో ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందన్నారు..ఏడాదికి రెండు సార్లు కాంప్లియన్స్ నివేదికలు,నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు అమలు చేయా ≫2

## సిమ్లా కాదు, బెంగళూరులో..
### జులై 13న విపక్షాల రెండో సమావేశం

**న్యూఢిల్లీ,జూన్ 29:** నేషనలిస్టు కాంగ్రెస్‌పార్టీ చీఫ్ శరద్‌పవార్ విపక్ష కూటమి రెండో సమావేశం సిమ్లాలో కాకుండా బెంగళూరులో ఏర్పాటుచేయాలని ప్రతిపాదించారు. బెంగళూరులో వచ్చేనెల 13వ తేదీజరుగుతుందని తెలిపారు. ఈనెల 23వ తేదీనే విపక్ష కూటమి సమావేశం పాట్నాలో జరిగింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ఆ సమావేశంలో స్వయంగా రెండో సమావేశం సిమ్లాలో జరుగుతుందని ప్రకటించారు. మొదటి సమావేశానికి మొత్తం 16 విపక్షపార్టీలు హాజరు అయ్యాయి. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని కట్టడిచేయడం ఒక వ్యూహం కాగా, ఎన్‌డిఎను గద్దె దించాలన్న ఏకైక లక్ష్యంతో ఈపార్టీలు పనిచేస్తున్నాయి నాలుగు గంటలపాటు జరిగిన ఈ సమావేశం కాంగ్రెస్, ఆమ్ ఆద్మీపార్టీల మధ్య మాటల యుద్ధాన్ని పెంచింది. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్‌ను వ్యతిరేకించని పక్షంలో తాము భవిష్యత్తు సమావేశాలకు రాబోమని, కాంగ్రెస్‌పార్టీ వైఖరిని తెలియజేయనిపక్షంలో తాము విపక్షానికి సహకరించలేమని కూడా స్పష్టంచేసింది. ఇటీవలే పవార్ మాట్లాడుతూ పాట్నా సమావేశంలోప్రధాని అభ్యర్థిపై ప్రస్తావనకు రాలేదని అన్నారు. కేవలం ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వంటి వాటిపైనే చర్చించామని, ≫2

## మణిపూర్‌లో రాహుల్ కాన్వాయ్ అడ్డగింత

**ఇంఫాల్, జూన్ 29:** జాతుల మధ్యవైరంతో ఉద్రిక్తంగామారిన ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పర్యటిస్తున్నారు. గురువారం రాష్ట్రానికి చేరుకున్న ఆయన, ఆ వెంటనే ఘర్షణలకు కేంద్ర బిందువైన చుర్‌చాంద్‌పుర్ జిల్లాకు బయలుదేరారు. అయితే రాహుల్ అక్కడికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. మార్గం మధ్యలోనే ఆయన కాన్వాయ్‌ను నిలిపివేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా రాహుల్, గురువారం మణిపుర్ చేరుకున్నారు. పార్టీ వర్గాలు తెలిపిన షెడ్యూల్ ప్రకారం, ఆయన చురాచాంద్‌పుర్ శిబిరాల్లో తలదాచుకుంటున్న ప్రజలతో మాట్లాడతారు. శుక్రవారం రాజధాని నగరం ఇంఫాల్‌లోని శిబిరాల్లో ఉన్న ప్రజలను పరామర్శించనున్నారు. అలాగే అక్కడి పౌర సమాజం నేతలతో మాట్లాడనున్నారు. మైతేయ్- కుకీ జాతుల మధ్య విభేదాలే మణిపుర్‌లో ప్రస్తుత పరిస్థితికి కారణంగా నిలిచింది. మైతేయ్‌లకు ఎస్టీహోదాను వ్యతిరేకిస్తూ మే 3న నిర్వహించిన 'గిరిజన సంఘీభావ ర్యాలీ' తీవ్ర ఘర్షణకు దారితీసింది. అప్పటి నుంచి హింసాత్మక ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. వీటి వల్ల 100 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. 300 శిబిరాల్లో 50వేల మంది ఆశ్రయం పొందుతున్నారు. మణిపుర్‌లోని పరిస్థితులపై కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపిపై కాంగ్రెస్ విమర్శలు గుప్పిస్తోంది. దాదాపు రెండు నెలలుగా మండుతోన్న మణిపుర్‌లో శాంతి స్థాపన దిశగా ప్రయత్నం చేయాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తోం ≫2

## బహిరంగ చర్చకు రాగలరా?
### 99శాతం హామీలు నెరవేర్చామంటూ సిఎం చెప్పడం పచ్చి అబద్ధం
### హామీలెన్ని? అమలుచేసినవెన్ని?: టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



గురువారం మీడియా సమావేశంలో అచ్చెన్నాయుడు

**అమరావతి, జూన్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:** పాదయాత్రలో ఊరువాడా తిరిగిన జగన్‌మోహన్ రెడ్డి 650కు పైగా హామీలిచ్చి వాటిలో 10శాతం కూడ అమలుచేయలేదని, తన మేనిఫెస్టో తనకు బైబిల్ అన్న జగన్‌రెడ్డి దానిలో 25శాతం హామీలు కూడ నెరవేర్చలేదని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు విమర్శించారు. 99 శాతం హామీలు అమలు చేశామంటున్న జగన్, టిడిపి, ప్రజల ముందు ఉంచి వాస్తవాలపై బహిరంగ చర్చకు రాగలరా ? అంటూ ఆయన ప్రశ్నించారు. గురువారం మంగళగిరిలోని టిడిపి జాతీయ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు నేతలతో కలిసి 'ప్రకాశించని నవరత్నాలు-జగన్‌రెడ్డి మోసపులీలలు' పేరుతో ఉన్న పత్రాన్ని విడుదల చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 99శాతం హామీలు అమలు చేశానని సిఎం, మంత్రులు, వైఎస్సార్సీ మ్మెల్యేలు చెప్పటం పచ్చి అబద్ధమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలెన్ని, అమలు చేసినవి ఎన్ని అనే దానిపైసిఎం బహిరంగ చర్చకు రాగలరా అని సవాల్ విసిరారు. సమయం, స్థలం చెబితే ప్రజలసమక్షంలోనే జగన్‌రెడ్డి బాగోతాన్ని ఎండగడతామని అన్నారు.
జగన్‌మోహన్‌రెడ్డి 2019 ఎన్నికలకు ముందు పాదయాత్ర పేరుతో జనంలోకి వెళ్లి తిరిగి, అందరికీ అడ్డగోలుగా హామీలిచ్చారని అన్నారు. స్వతంత్ర భారతదేశంలో ప్రజల్ని మోసగించటంలో జగన్ రెడ్డిని మించిన ఘనుడు మరొకరు లేదరన్నారు. పాదయాత్రలో ప్రజలకు 650 హామీలిచ్చారని, చివరకు ఎన్నికలు దగ్గరపడ్డాక వాటన్నింటినీ కుదించి, ప్రజలను మైమరపింపజేస్తూ మేనిఫెస్టో రూపొందించారన్నారు. సిఎం అయ్యాక దాన్ని మరింత కుదించి నవరత్నాలు అనే పేరుపెట్టారని, వైఎస్సార్సీ మేనిఫెస్టో తనకు బైబిల్‌తో సమానమని దాన్ని తూచాతప్పకుండా అమలుచేస్తానని ప్రజల్ని నమ్మించారన్నారు. ఆ బైబిల్‌లో జగన్ ప్రధానంగా 9 హామీలిచ్చి, 40అంశాలను పొందుపరిచారని, వాటిలోఈ నాలుగేళ్లలో నెరవేర్చింది ఒకే ఒక్క హామీ అన్నారు. అదేంటంటే.. సామాజిక పింఛన్లు పొందే వృద్ధులవయోపరిమితి తగ్గించటం అన్నారు. గతంలో 65 ఏళ్లుగా ఉన్న వయోపరిమితిని 60 ఏళ్లకు తగ్గించారన్నారు. అది తప్ప జగన్ అంతకు ముందు ప్రజలకు చెప్పిన వాటిలో ఒక్కటీ అమలు చేయలేదన్నారు.
మొత్తంగా చూస్తే రాష్ట్రమంతా తిరిగి ప్రజలకు ఇచ్చిన 650 కి పైగా హామీల్లో, సిఎం అయ్యాక అమలు చేసింది కేవలం 10శాతం మాత్రమే అన్నారు. మేనిఫెస్టోలో కేవలం 25శాతం హామీలు మాత్రమే నెరవేర్చారని దుయ్యబట్టారు. ఎన్నికలకు ముందు టిడిపి ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసినా, అన్నదాత సుఖీభవ పథకంతో రైతులను ఆదుకున్నా, జగన్ చెప్పిన మాయమాటల్ని ప్రజలు నమ్మారన్నారు.. వైఎస్సార్సీ అధికారంలోకి వచ్చాన ఆయన సిఎంగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే జగన్ ప్రతిరైతుకి ఏటా పెట్టుబడిసాయం కింద రూ.13,500 ఇస్తానని చెప్పారని, కానీ నాలుగేళ్లుగా రాష్ట్రంలోని రైతుల సంఖ్యను కుదించటంతో పాటు వారికి ఇస్తానన్న ≫2

## 331 స్పెషలిస్టు పోస్టుల భర్తీకి నోటిఫికేషన్
### వాక్-ఇన్ ఇంటర్వ్యూ ద్వారా భర్తీ
### శాశ్వత, ఒప్పంద విధానంలో నియామకాలు

**విజయవాడ,జూన్29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ వైద్యఆరోగ్యశాఖా పరిధిలో పలు వైద్యుల పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.ఇందులో భాగంగా శాఖ పరిధిలోకి రానున్న ఎపి వైద్య విధాన పరిషత్ ఆస్పత్రుల్లో 331 స్పెషలిస్టు డాక్టర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను ఇచ్చింది.14 స్పెషాలిటీ విభాగాల్లో నియామకానికి జూలై 5,7,10 తేదిల్లో వాక్ ఇన్ ఇంటర్వ్యూ విధానంలో వైద్యుల పోస్టులను భర్తీ చేస్తుంది.అర్హులైన వైద్యులు విజయవాడవ, గొల్లపూడిలోని ఏపీఇవీవీపీ కమిషన్ కార్యాలయంలో హాజరు కావాలని నోటిఫికేషన్‌లో వైద్య ఆరోగ్యశాఖ స్పష్టం చేసింది.
శాశ్వత,ఒప్పంద విధానంలో గిరిజన, గ్రామీణ ఆస్పత్రుల్లో ఈ నియామకాలు చేపట్టనున్నట్లు నోటిఫికేషన్‌లో వెల్లడించారు.కాంట్రాక్ట్ పోస్టుల భర్తీకి స్థానికత, రోస్టర్ విధానంలో ప్రభుత్వం సడలింపును ఇచ్చింది.ఈ ఏడాది జూన్1వ తేది నాటికి 70 ఏళ్లు పైబడని రిటైర్డ్ వైద్యులు అర్హులని తెలిపారు.5వ తేది జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్, డెర్మటాలాజీ, మైక్రోబయాలజీ, ఫోరెన్సిక్ మెడిసిన్ స్పెషాలిటీల్లో, 7వ తేది గైనకాలాజీ, ఆనస్తీషియా, ఈఎన్‌టీ,పాథాలజీ, 10వ తేది పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్స్, ఆప్తమాలాజీ, రేడియాలజీ, సైక్రియయాట్రి స్పెషాలటీల్లో ఇంటర్వ్యూ నిర్వహిస్తామని వివరించారు.ఈ నోటిఫికేషన్ను సంబంధించి పూర్తి వివరాల కోసం అభ్యర్థులు హెచ్‌ఎంఎఫ్‌డబ్ల్యు.ఎపీ.జీవోవి.ఐఎన్‌లో సైట్‌లో చూడాలని సూచించారు. ఇతర వివరాలకు 0630113872కు ఫోన్ నెంబరులోగాని సంప్రదించవచ్చును.
ప్రభుత్వాస్పత్రుల్లో ఒక్క పోస్టుకుడా ఖాళీగా ఉండకుండా చూడాలనే చర్యల్లో భాగంగా ప్రభుత్వం ఇప్పటికే 48 వేలకుపైగా పోస్టులను భర్తీ చేసింది. ఏపీవీవీపీ పరిధిలోని గిరిజన, గ్రామీణ ఆస్పత్రుల్లో స్పెషలిస్టు వైద్యులను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచడానికి ఇప్పటికే పలు మార్లు వాక్-ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించారు.వివిధ కారణాలతో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి మరో సారి ఇంటర్వ్యూ నిర్వహించనున్నారు.



కిడ్నాప్ అయిన బాలునితో సిపి క్రాంతి రాణాటాటా, ఎసిపి హనుమంతరావు

## బాలుని కిడ్నాప్ కేసు గంటల్లోనే పరిష్కారం

**విజయవాడ క్రైం,జూన్ 29,ప్రభాతవార్త:** భవానీపురంలో కిడ్నాప్ అయిన బాలుని కేసును గంటల వ్యవధిలో పశ్చిమ మండల ఎసిపి హనుమంతరావు పర్యవేక్షణలో ఛేదించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసుకు సంబంధించిన వివరాలను తెలిపారు. భవానీపురానికి చెందిన ఓ మహిళ భవానీపురం పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఉదయం నలుగురు వ్యక్తులు వచ్చి తన భర్త గురించి విచారించి లేడని తెలుసుకొని వెళ్లిపోయారని, కొద్దిసేపటికే బయట ఆడుకుంటున్న తన కుమారుడు కనిపించ లేదని, చుట్టుపక్కల వెతికినా ఆచూకీ తెలియక పోవడంతో భర్తకు ఫోన్‌చేసి తెలిపిందని పేర్కొన్నారు. కొద్దిసేపటి తర్వాత ఆమె భర్త ఆమెకు

**నిందితుల అరెస్ట్**

ఫోన్ చేసి దేవేంద్ర అనే వ్యక్తి అతనితో పాటు వచ్చిన వారు చుట్టుపక్కల ఉన్నారేమో చూడమని తెలుపగా,ఆమె చూసి లేరని చెప్పిందని, దేవేంద్ర సదరు బాలుని కిడ్నాప్ చేసి రూ.50 లక్షలు డిమాండ్ చేసాడని, లేకపోతే చంపేస్తామని బెదిరించారని ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు భవానీపురం పోలీసులు కిడ్నాప్ కేసును నమోదు చేశారు. నగర పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా ఆదేశాల మేరకు డిసిపి విశాల్ గున్ని సూచనలతో ఏసిపి హనుమతరావు పర్యవేక్షణలో భవానీపురం సిఐ అబ్దుల్ సలాం ≫2

## ఆస్కార్ 'జ్యూరీ'లో రామ్‌చరణ్, ఎన్టీఆర్, కీరవాణి
### టాలీవుడ్ ప్రముఖులకు అరుదైన గౌరవం



రామ్‌చరణ్



ఎన్టీఆర్



ఎంఎం కీరవాణి



చంద్రబోస్

**గుంటూరు, జూన్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగోడి సత్తా ఏంటో ప్రపంచానికి చాటిన అరుదైన చిత్రంగా 'ఆర్ఆర్ఆర్' నిలిచిన సంగతి తెలిసిందే.. ఈచిత్రం ప్రపంచ సినీయవనికపై చెరగని ముద్రవేసింది.. ప్రఖ్యాత హాలీవుడ్ దిగ్గజాల్లో కూడ ఈచిత్రం చర్చనీయాంశమైంది. ఈచిత్రం ఆస్కార్ అవార్డులను కూడ దక్కించుకుంది. తాజా విశేషం ఏంటంటే.. ఈచిత్రానికి పనిచేసిన ఆర్టిస్టులు, సాంకేతిక నిపుణులకు అరుదైన గౌరవం లభించింది. అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్స్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్-2023లో సంస్థలో చేరటానికి 398మంది ప్రముఖ కళాకారులు, ఎగ్జిక్యూటివ్‌లకు ఆహ్వానాలను పంపగా, ఆర్టిస్టుల నుంచి రామ్‌చరణ్, ఎన్టీఆర్ సహా సాంకేతిక నిపుణుల్లో సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి, లిరిసిస్ట్ చంద్రబోస్, సినిమాటోగ్రాఫర్ సెంథిల్‌కుమార్‌లకు ఈ జాబితాలో స్థానం లభించింది. అకాడమీ సంస్థలో సభ్యత్వం ఎంపిక వృత్తిపరమైన అర్హతలపై ఆధారపడి ఉంటుంది. అకాడెమీ ప్రతినిధులుగా ఎంపిక కావటం అనేది 'ఆస్కార్' ను గెలుచుకోవటం కంటే ఎంతోగొప్పదిగా భావిస్తారు. ఈ జాబితాలో మన తెలుగు వారికి సముచితస్థానం లభించింది.
ఇదిలా ఉంటే కొత్తగా సభ్యత్వం పొందిన దర్శకుల జాబితాలో ఆర్ఆర్ఆర్ దర్శకుడు రాజమౌళి పేరు లేకపోవటం ఒకింత నిరాశకు గురిచేసింది. అయితే ఈజాబితాలో సూపర్ మోస్ట్ సీనియర్ దర్శకుడ మణిరత్నం పేరు సుస్థిరంగా కన్పించింది. ఈ కళాకారులు, సాంకేతిక నిపుణులను మా సభ్యత్వంలోకి స్వాగతిస్తున్నందుకు అకాడెమీ గర్విస్తోందని, వారు సినిమా విభాగాల్లో అసాధారణమైన ప్రతిభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారని అకాడెమీ ≫2

## టైటాన్ శకలాల్లో మానవ అవశేషాలు 9లో



మహారాష్ట్రలో ప్రజలు ఆషాఢ ఉత్సవాలను జరుపుకుంటున్న దృశ్యం

# మార్పులు, చేర్పులు!

≫ అలాగే పార్టీపరంగా కూడా ఉన్నత శ్రేణిలో కీలక మార్పులురావచ్చని అంచనా. 2024లో లోక్‌సభ ఎన్నికలు, ఈ ఏడాది చివరిలో కొన్ని రాష్ట్రాలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేబినెట్ విస్తరణ అంశం తెరపైకి వచ్చింది. రాజస్తాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, తెలంగాణ, మిజోరాంలలో ఈ ఏడాదిచివరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. గడచిన కొన్ని రోజులుగా హోంమంత్రి అమిత్‌షా, జెపినడ్డా, బిజెపి జాతీయ కార్యదర్శి అంతర్గత వ్యవహారాలుచూస్తున్న బిఎల్‌సంతోష్‌లు అనేక విడతలుగా చర్చలుజరిపారు. సంస్థాగతంగాను, రాజకీయంగాను పలు అంశాలు వీరి చర్చల్లో భాగం అయ్యాయి. మరోవైపు పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జులై మూడో వారంలో జరుగుతున్నందున ఈలోపు పూర్తిస్థాయి కేబినెట్ సమావేశం నిర్వహణకు నిర్ణయించడంపై కచ్చితంగా మంత్రివర్గంలో మార్పులు,చేర్పులు ఉంటాయన్న సమాచారంతో ప్రస్తుత కేబినెట్ సభ్యులు మల్లగుల్లాలుపడుతున్నారు. గడచిన రెండేళ్లుగా మోదీ మంత్రివర్గంలో ఎలాంటి మార్పులు, చేర్పులు జరగలేదు. అయితే ఈ ఏడాదిమేనెలలోనే ప్రధానిమోదీ ప్రభుత్వం కిరెన్‌రిజిజును న్యాయశాఖమంత్రిగా తొలగించి ఆయన స్థానంలో అర్జున్‌రామ్ మేఘ్వాల్‌ను నియమించింది. 2021 జులైలో భారీ విస్తరణ కొనసాగించారు. 12 మంత్రులను తొలగించిన మోదీ 17 మంది కొత్త మంత్రులను ఎంపికచేసారు. గత ప్రక్షాళనలో మంత్రులు రవిశంకర్‌ప్రసాద్, హర్షవర్ధన్, ప్రకాష్ జవ్‌దేకర్, రమేష్‌పోఖ్రియాల్ నిశాంక్, సంతోష్ గ్యాంగ్‌వార్ వంటివారిని కేబినెట్‌నుంచి తొలగించారు. ఇక కొత్తవారయిన జోయతిరాద్యి సింధియా, నారాయణ రాణే, శరబానందసోనోవాల్, అశ్వినివైష్ణవ్‌లు కేబినెట్‌లోకి వచ్చారు. ఈనేపథ్యంలో రెండేళ్లుగా మళ్లీ విస్తరణ జోలికి వెళ్లని మోదీ రానున్న ఎన్నికల కోసం అయినా మంత్రివర్గ ప్రక్షాళనకు పూనుకుంటారని ఆశావహుల్లో కొంతమేర ఆశలు చిగురించాయి.

# కార్మిక భద్రతకు ప్రత్యేక చర్యలు

≫లని సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.ఫ్యాక్టరీలపై బలమైన పర్యవేక్షణ యంత్రాంగం,థర్డ్ పార్టీ తనిఖీలు జరగాలన్నారు. పరిశ్రమల భద్రత,పర్యావరణ పరిరక్షణకు అమలు చేస్తున్న నిబంధనల పరిశీలనకు జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలిపారు.ఆయకు సంబంధించి ఉత్తర్వులను జారీ చేసినట్టు అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. జిల్లా స్థాయి కమిటీలు ఆయా పరిశ్రమలన్నింటిని మూడు నెలలలోపు తనిఖీ చేసి,నివేదికలు సమర్పించాల్సి ఉంటుంది. ప్రమాదకర పరిశ్రమలు,ఖనిజాలు,రసాయనాల నిల్వచేసే,తయారు చేసేవి,రక్షణరంగానికి అవసరమైన పేలుడు పదార్థాల నిల్వ,తయారీ కర్మాగారాలు, ప్రమాదాలు జరగడానికి ఆస్కారమున్న రెడ్ కేటగిరీలో ఉండే పరిశ్రమలపై కచ్చితంగా జిల్లా స్థాయి కమిటీలు పర్యవేక్షణ నిర్వహించాల్సి ఉంటుంది.ఆయకు అనుగుణంగా నివేదికను రూపొందించి అందజేయాల్సి వుంటుంది.ఈ కమిటీల్లో ఛైర్మన్‌గా జిల్లాజాయింట్ కలెక్టర్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్,ఇన్‌స్పెక్టర్ ఆఫ్ బాయిలర్స్,కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ అధికారి, డిప్యూటీ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్, జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి, జిల్లా పరిశ్రమలశాఖ అధికారులుంటారు. కమిటీల విధివిధానాలపై ఇప్పటికే అధికారులు రూపొందించిన నివేదికపై. ముఖ్యమంత్రి జగన్ తాజా అంశాలపై అధికారులను ఆరా తీశారు. ఈ కమిటీలు గుర్తించిన లోపాలను సరిచేసి, ఆయకు సంబంధించిన నివేదికను నిర్దేశిత నమూనాలో 30రోజులలోపు పరిశ్రమల నిర్వాహకులకు అందించాలన్నారు. ఈ కమిటీల నివేదికలను కచ్చితంగా ఆయా కంపెనీలు,ఫ్యాక్టరీలు అమలు చేసి తీరాల్సివుంటుందని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆదేశించారు. అభివృద్ధి చెందిన పాశ్చాత్యదేశాల్లో కాంప్లియన్స్ నివేదికలు ఇవ్వకపోతే భారీ జరిమానాలు విధిస్తారన్నారు.ఇటు వంటి విధానం మనం తీసుకునే భద్రతా చర్యల్లో ఇది అంతర్భాగం కావాలన్నారు.పారిశ్రామిక ప్రమాదాలు బాధ్యులైన వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలన్నారు. ఎవరైనా ప్రమాదాల్లో మరణిస్తే రూ.50లక్షలు ఇచ్చే విధంగా పారిశ్రామిక భద్రతా చట్టంలో అంతర్భాగంగా రావాలన్నారు.ప్రమాదకర పరిశ్రమల పరిశీలనకు కమిటీలఏర్పాటు చేయాలనే ముఖ్యమంత్రి జగన్ అధికారులకు మార్గదర్శకాలను జారీ చేశారు. పరిశ్రమల్లో పోటు చేసుకుంటున్న ప్రమాదాల విషయంలో అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ప్రమాదాలకు కారణాలను అన్వేషించాలన్నారు.ఇదే సందర్భంలో విశాఖపట్నంలోని బ్రాండిక్స్ కు పునాది వేసి సుమారు 30వేల కుటుంబాలకు శాశ్వత ఉపాధి కల్పించడం గర్వించదగ్గ విషయమన్నారు.అక్కడ మహిళాసాధికారిత పెద్దపీట వేసేలా ఎక్కువశాతం మహిళామణులే కుటుంబాలను ముందుండి నడిపిస్తుండటం చెప్పుకోదగ్గ విషయమని పేర్కొన్నారు.వస్త్ర తయారీ పరిశ్రమలకు నెలవైన ఎపిలో 'టోరే' సహా ఎన్నో పరిశ్రమలు సాక్ష్యాలుగా నిలిచాయని తెలిపారు. వస్త్ర పరిశ్రమ ప్రగతిలో మరింతగా రాణించేందుకు అన్వేషించాల్సిన మార్గాలపై, వనరులను ఉపయోగించుకుని కొరతలు, వలసలను తగ్గించి ఉపాధి అవకాశాలను కల్పించడం, ఎపిని దేశీయ రంగంలో మరింతగా రాణించడం కోసం అధ్యయనం చేసి ప్రణాళిక చేయనున్నామన్నారు.రాష్ట్రంలోని ఉత్పత్తులైన నూలును ప్రాసెసింగ్ మార్చడం, గార్మెంట్స్, గ్లోబల్ టెక్స్‌టైల్ రంగంలో గమ్యస్థానం మార్చడంపై ప్రత్యేక చర్యలు తీసుకున్నాన్నారు. వస్త్రాల తయారీలో సాంకేతికపరిజ్ఞానం, పరిశోధనాసంస్థలను, శిక్షణతోపాటు పరిశ్రమలతో సమన్వయం చేసుకోవడానికి తగిన ఆర్థిక, మౌలిక సదుపాయాలు, ఉత్తర ప్రోత్సాహక విధానాలతో కేంద్రప్రభుత్వ పథకాల ద్వారా అభివృద్ధి చేయనున్నారు. వస్త్ర తయారీరంగంలో ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేకంగా నిలిపేలా మౌలిక సదుపాయాలు అందజేయడంతోపాటు టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటుకు ముందుకు వచ్చేవారికి 50% రాయితీ అందించనున్నారు. దిగుమతి, ఎగుమతులతో సహా పోర్టులకు సమీపంలో కారిడార్‌ల ద్వారా రవాణా సంబంధిత అంశాలను అనుసంధానం చేసి సహకరించనున్నారు. సహజ వనరులను వినియోగించుకుంటూ ఎటువంటి సవాళ్లనైనా స్వీకరించడానికి ప్రభుత్వం సన్నద్ధమై ఉంది.



హర్యానాలోని గురుగ్రామ్‌లో కుండపోత వర్షాలకు రోడ్లపై భారీగా వరదనీరు ప్రవహిస్తున్న దృశ్యం

# గంటల్లోనే పరిష్కారం

≫ తన సిబ్బందితో కలిసి నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి చుట్టుపక్కల జిల్లాల్లోని పోలీసులకు సమాచారం అందించారని,సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించిన అనుమానితుల కదలికలపై పూర్తి నిఘాను ఏర్పాటు చేశారని తెలిపారు. దర్యాప్తులో భాగంగా కృష్ణాజిల్లా,గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తుమ్మలపాలెం వద్ద అనుమానితులను గుర్తించి వారిని అదుపులోకి తీసుకొని వారినుండి బాలుడిని క్షేమంగా రక్షించి నట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, దుర్గానగర్‌కు చెందిన లింగం దేవేందర్,పామర్రు మండలం గూడూరుకు చెందిన ఊస సుభాషిణి, తూలిమెల్ల మంగారాణిలను అదుపులోకి తీసుకున్నా మని వెల్లడించారు. దర్యాప్తులో లింగం దేవేందర్ అలియాస్ దేవేంద్ర హైదరాబాద్‌లో 2012 బ్యాచ్‌లో హోంగార్డుగా నియామకమయ్యాడు. 2022లో ఇతనిపై గోల్కొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి కిడ్నాప్ కేసులో అరెస్ట్ కాబడి జైలుకు వెళ్లాడు. ఈ క్రమంలో ఇతనిని హోంగార్డు విధుల నుండి తప్పించారు. గోపీకృష్ణ,లింగం దేవేందర్‌ల మధ్య ఉన్న ఆర్థిక లావాదేవీల నేపథ్యంలో గోపీకృష్ణను ఎలాగైనా పట్టుకుని డబ్బులు వసూలు చేయాలని లింగం దేవేందర్, వనంబత్తిన బుజ్జిబాబు,ఊస సుభాషిణి, తూలిమెల్ల మంగారాణిలు కలుసుకొని తొలుత ఒక ప్రణాళిక వేసుకొని విజయవాడలోని గోపీకృష్ణ ఇంటికి వచ్చారు. గోపీకృష్ణ ఇంటిలో లేకపోవడంతో అతని భార్యను వివరాలడిగి తెలుసుకొని,ముందుగా వేసుకున్న ప్రణాళిక ప్రకారం ఇంటి బయట ఆడు కుంటున్న గోపీకృష్ణ కుమారుడిని కిడ్నాప్ చేసి తుమ్మలపాలెంకు తీసుకొని వెళ్లిపోయారు. రూ.50 లక్షల డబ్బులివ్వకపోతే గోపీకృష్ణను చంపేస్తామని ఫోన్‌చేసి బెదిరించారు. పోలీసులకు,ప్రత్యేక బృందాలకు వచ్చిన సమాచారం మేరకు కేవలం గంటల వ్యవధి లోనే 28 రాత్రి సమయంలో గూడూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని తుమ్మలపాలెం వద్ద అనుమానితులను గుర్తించి వారిని అదుపులోకి తీసుకొని బాలుడిని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించినట్లు వెల్లడించారు. గంటల వ్యవధిలో నిందితులను పట్టుకొని బాలుడిని రక్షించడంలో కీలక పాత్ర పోషించిన ప్రత్యేక బృందాలను ఈ సందర్భంగా సిపి క్రాంతి రాణా టాటా అభినందించారు. బాధిత కుటుంబం సిపి క్రాంతి రాణా టాటాను కలిసి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# కాన్వాయ్ అడ్డగింత

≫ దని అభిప్రాయపడింది. అలాగే ప్రధాని మోడీ మౌనాన్ని ప్రశ్నిస్తోందని ఆ పార్టీ పేర్కొంది. రాహుల్ యాత్రపై పోలీసులు స్పందించారు. భద్రతా కారణాలతో ఇంఫాల్‌కు 20 కిలోమీటర్ల దూరంలో బిష్ణుపుర్ వద్ద కాంగ్రెస్ నేత కాన్వాయ్‌ను నిలిపివేశామని చెప్పారు. చురాచాంద్‌పుర్‌కు రోడ్డు మార్గంలో కాకుండా హెలికాప్టర్‌లో వెళ్లాలని సూచించామన్నారు. హింసాత్మక ఘటనలు పునరావృతమవుతాయని మేం ఆందోళన చెందాం. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా, ఆయన కాన్వాయ్‌ను బిష్ణుపుర్‌లో ఆపివేయాలని కోరాం' అని వెల్లడించారు.

# బెంగళూరులో..

≫ మతపరమైన హింసను సమిష్టిగా కట్టడిచేయాలని, అలాంటి కుట్రలను భగ్నంచేయాలని నిర్ణయించినట్లు సమావేశం తర్వాత పవార్ పేర్కొన్నారు. రాష్ట్రాలవారీ వ్యూహంతోపాటు జాతీయ ఎన్నికలకు ఉమ్మడి వ్యూహంపైనా చర్చించినట్లు తెలిపారు. అయితే ఇపుడు హటాత్తుగా సిమ్లాలో కాకుండా బెంగళూరులో ఏర్పాటుచేయాలని ఎన్‌సిపి అధినేత పవార్ సూచించడంతో ఇపుడు విపక్ష కూటమి రెండోభేటీ హిమాచల్‌ప్రదేశ్‌నుంచి కర్ణాటకకు మారింది.

## SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:29/06/23

DAY - SINGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 783614
2nd Prize Rs.7000/- 23060
3rd Prize Rs.3500/-
03886 16125 26960 50116 51311
63285 67552 86962 89964 95384
4th Prize Rs.200/-
1937 2042 3409 4137 5293 6053 6120
8564 8755 9401
5th Prize Rs.100/-
2815 3064 3510 5687 5758 6535 6759
7123 8617 8829
6th Prize Rs.50/-
0132 1903 3419 4703 6541 7858 9270
0259 2165 3649 4723 6675 7885 9511
0656 2274 3701 4785 6851 7913 9576
0668 2631 3708 5007 7009 7943 9659
0680 2677 3866 5046 7041 8031 9701
1009 2684 3948 5078 7175 8331 9837
1067 2753 3974 5095 7233 8346 9847
1147 2786 4015 5451 7302 8487 9863
1170 2931 4056 5678 7414 8549 9869
1178 3042 4384 5879 7428 8703 9889
1427 3166 4393 6068 7560 8950
1757 3303 4399 6288 7581 9019
1797 3318 4632 6447 7615 9128
1844 3326 4682 6485 7681 9166
1870 3346 4683 6504 7747 9229

DAY - KUIL SERIES Dr No:193
1st Prize Rs.100000/- 348482
2nd Prize Rs.7000/- 14308
3rd Prize Rs.3500/-
24693 31806 44316 44696 48439
53311 71169 81114 84346 93015
4th Prize Rs.200/-
1295 2601 2807 2827 5482 6115 6251
8747 9313 9555
5th Prize Rs.100/-
0891 1798 4110 4283 5113 5373 6022
6471 8157 8571
6th Prize Rs.50/-
0037 1489 3072 4426 6299 7442 8940
0064 1609 3075 4801 6302 7557 9208
0239 1612 3141 4843 6352 7638 9234
0253 1800 3144 4887 6422 7646 9290
0254 1831 3358 4889 6460 7865 9395
0394 2035 3373 4950 6494 7931 9561
0446 2044 3375 5236 6593 7950 9622
0608 2156 3605 5337 6745 7994 9709
0645 2448 3709 5597 6746 8007 9728
0672 2631 3829 5601 6758 8459 9754
0920 2736 4003 5636 6879 8574
0992 2806 4218 5688 7085 8733
1081 2959 4300 5727 7164 8762
1152 2961 4342 5941 7247 8824
1357 3022 4405 6199 7430 8934

## ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:29/06/23

DAY - ROSA SERIES Dr No:193
1st Prize Rs.100000/- 564529
2nd Prize Rs.7000/- 05771
3rd Prize Rs.3500/-
11443 14527 28988 34167 35481
60878 65261 82685 87564 87647
4th Prize Rs.200/-
1540 2949 4764 5605 5931 6820 7218
7616 9029 9207
5th Prize Rs.100/-
1915 2301 4671 5220 5314 7639 7951
8282 9416 9562
6th Prize Rs.50/-
0136 2225 3316 4707 6107 7500 9180
0279 2410 3319 4777 6209 7521 9374
0392 2416 3463 4788 6433 7629 9460
0675 2448 3471 4824 6453 7704 9465
0699 2512 3567 4908 6587 7734 9601
0845 2614 3586 4970 6858 7795 9703
1023 2689 3601 5255 7050 8146 9780
1320 2696 3712 5444 7069 8191 9824
1809 2964 4096 5558 7089 8555 9856
1836 2976 4116 5564 7210 8667 9935
1876 3027 4406 5897 7219 8757
1905 3076 4450 5927 7256 8828
1960 3125 4464 5972 7315 8844
1974 3248 4510 6070 7455 8979
1995 3275 4683 6095 7470 9094

DAY - DEAR SERIES Dr No:193
1st Prize Rs.100000/- 667287
2nd Prize Rs.7000/- 81577
3rd Prize Rs.3500/-
01749 40372 44938 49305 59987
62885 81525 83482 89425 98707
4th Prize Rs.200/-
0145 0361 3432 4924 5487 6158 6219
6720 9480 9709
5th Prize Rs.100/-
0680 0737 1400 4334 5425 5516 5919
8347 9449 9856
6th Prize Rs.50/-
0024 1492 2092 4102 5195 7511 8889
0114 1503 2556 4212 5228 7532 8938
0140 1593 2587 4259 5380 7567 8991
0220 1626 2925 4270 5656 7651 9076
0242 1639 3110 4352 6204 7688 9148
0384 1642 3134 4460 6459 7930 9174
0397 1698 3200 4503 6621 7994 9292
0470 1774 3221 4610 6645 8045 9492
0663 1817 3306 4632 6697 8109 9666
0793 1888 3363 4759 6842 8150 9729
0797 1890 3415 4911 6860 8274
0946 1919 3419 5026 6917 8324
1228 1921 3634 5058 6947 8428
1247 1994 3865 5113 6950 8459
1421 2034 4028 5169 6953 8816

## THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:29/06/23

DAY - THANGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 928253
2nd Prize Rs.7000/- 80712
3rd Prize Rs.3500/-
14919 16317 16326 41820 42533
54176 74126 77666 86085 91895
4th Prize Rs.200/-
1009 1389 1716 3242 3990 5139 5883
6209 7687 9690
5th Prize Rs.100/-
1211 3037 5588 5706 6115 6122 6331
9269 9613 9903
6th Prize Rs.50/-
0012 1517 3042 4659 6204 7418 8818
0030 1648 3051 4902 6222 7546 8886
0089 1732 3109 5097 6314 7585 8913
0091 1813 3293 5437 6376 7652 9393
0465 1837 3400 5565 6377 7703 9628
0640 1966 3467 5648 6390 8060 9634
0675 2115 3483 5725 6480 8121 9713
0766 2138 3572 5765 6601 8208 9715
0876 2187 3657 5822 6730 8300 9819
0947 2370 3891 5885 6942 8307 9986
1183 2485 4058 6097 6945 8310
1209 2720 4102 6107 6952 8326
1260 2754 4365 6150 7024 8417
1404 2794 4415 6159 7080 8501
1459 2938 4638 6202 7373 8513

DAY - VAIRAM SERIES Dr No:52
1st Prize Rs.50000/- 118631
2nd Prize Rs.7000/- 61938
3rd Prize Rs.3500/-
02516 05304 05980 26681 33428
39767 48252 48664 66843 99351
4th Prize Rs.200/-
0003 0377 2374 2671 3029 3848 4695
5210 6486 7131
5th Prize Rs.100/-
0112 0221 1133 1339 2378 3536 4616
5961 6980 8169
6th Prize Rs.50/-
0009 1330 3304 4484 5721 6777 8890
0030 1475 3346 4529 5734 6817 9035
0051 1570 3400 4595 5750 6891 9067
0099 1637 3408 4787 5778 7107 9082
0160 1662 3453 4924 5787 7232 9379
0251 2243 3475 5032 5828 7436 9383
0480 2307 3494 5121 5901 7454 9480
0603 2467 3644 5185 5998 7548 9584
0604 2514 3820 5221 6146 7858 9872
0689 2626 3915 5231 6208 7941 9948
0693 2832 4004 5243 6356 8007
0794 2926 4072 5328 6411 8165
0852 3026 4140 5427 6436 8457
0928 3242 4148 5449 6466 8779
1146 3251 4454 5472 6702 8816

## NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:29/06/23

DAY - NALLANERAM SERIES Dr No:193
1st Prize Rs.50000/- 252483
2nd Prize Rs.7000/- 54026
3rd Prize Rs.3500/-
12203 14133 17655 32411 35172
38414 58309 60891 61898 82615
4th Prize Rs.200/-
1133 2370 3928 4204 4280 4433 5210
6865 7090 9149
5th Prize Rs.100/-
0547 1960 2460 3691 5145 5585 5791
6150 6157 7910
6th Prize Rs.50/-
0176 1188 2851 4385 5795 7170 9144
0323 1351 2859 4415 5898 7397 9264
0344 1412 3014 4437 5903 7427 9487
0468 1444 3024 4492 5920 7524 9545
0489 1522 3168 4683 6152 7627 9562
0500 1603 3241 4703 6569 7683 9634
0553 1696 3604 4816 6574 7769 9637
0631 1699 3649 5002 6593 7997 9707
0751 1772 3738 5188 6698 8204 9747
0759 1846 3803 5273 6854 8568 9945
0884 2031 3880 5281 6871 8572
0888 2083 4107 5294 6891 8671
1025 2151 4175 5385 6971 8799
1030 2450 4341 5533 6978 8889
1039 2642 4376 5739 7073 8940

DAY - MANI SERIES Dr No:52
1st Prize Rs.50000/- 647953
2nd Prize Rs.7000/- 02161
3rd Prize Rs.3500/-
03717 05013 09861 28424 37744
43611 46772 47845 70169 88791
4th Prize Rs.200/-
0575 1770 2268 3260 3550 3809 5185
6034 7711 8707
5th Prize Rs.100/-
0036 0132 1259 3898 4129 4266 5736
8303 9658 9953
6th Prize Rs.50/-
0071 1689 2642 4294 6663 7960 9255
0116 1742 2700 4337 6733 8097 9274
0120 1847 2903 4441 6752 8098 9332
0140 1978 2948 4875 7117 8286 9393
0215 2056 3283 5217 7264 8351 9525
0225 2060 3424 5257 7268 8357 9629
0408 2088 3779 5348 7323 8443 9723
0613 2115 3819 5514 7375 8488 9882
0795 2128 3909 5709 7389 8617 9914
0797 2284 3933 5861 7412 8666 9962
1242 2354 4021 5995 7422 8752
1267 2374 4097 6239 7535 9008
1477 2433 4168 6381 7797 9068
1581 2531 4174 6408 7842 9122
1686 2599 4176 6657 7915 9187

## KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:29/06/23

DAY - KUMARAN SERIES Dr No:193
1st Prize Rs.50000/- 745614
2nd Prize Rs.7000/- 35751
3rd Prize Rs.3500/-
02919 10436 33176 41781 42451
55996 57018 63831 82061 88398
4th Prize Rs.200/-
0736 1648 3066 3845 5218 6653 7695
9205 9317 9678
5th Prize Rs.100/-
0104 4523 4998 6642 7382 7391 8956
9311 9833 9963
6th Prize Rs.50/-
0239 1390 2412 4191 5746 7143 8707
0316 1447 2444 4212 5829 7153 8780
0352 1460 2632 4271 6003 7225 8872
0390 1476 2737 4355 6021 7418 8988
0497 1523 2774 4398 6165 7442 9264
0499 1810 3041 4414 6319 7641 9307
0526 1811 3260 4415 6422 7662 9394
0628 1821 3397 4553 6514 7717 9726
0702 1855 3507 4585 6663 8077 9857
0706 1864 3586 4714 6709 8195 9968
0722 1904 3681 4854 6719 8252
0776 2168 3755 5184 6744 8406
1080 2301 3770 5636 6844 8505
1191 2343 3978 5674 6882 8526
1283 2397 4187 5700 6978 8584

DAY - VISHNU SERIES Dr No:193
1st Prize Rs.50000/- 442527
2nd Prize Rs.7000/- 53114
3rd Prize Rs.3500/-
06765 16640 29133 51757 64018
69047 77380 82822 83098 96953
4th Prize Rs.200/-
0069 1911 2203 2273 2523 4776 5012
6737 8601 9761
5th Prize Rs.100/-
0028 2199 2703 2906 3395 4266 5163
6654 7720 9320
6th Prize Rs.50/-
0027 1878 3655 4742 6500 7896 9036
0198 1909 3656 4762 6577 7903 9077
0252 2044 3660 4830 6580 8049 9264
0419 2091 3676 5122 6642 8114 9309
0515 2105 3747 5316 6815 8135 9469
0784 2289 3906 5321 6820 8171 9551
0901 2494 3943 5362 6833 8190 9694
0971 2564 3988 5389 7048 8226 9884
1044 2630 4078 5390 7208 8432 9946
1058 2664 4227 5466 7211 8531 9991
1121 3055 4322 5891 7273 8611
1175 3081 4352 6018 7527 8615
1682 3354 4411 6205 7544 8812
1754 3611 4442 6313 7580 8898
1798 3651 4552 6419 7700 8936

## SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:29/06/23

SWARNALAXMI SERIES Dr No:193
1st Prize Rs.50000/- 859804
2nd Prize Rs.7000/- 83203
3rd Prize Rs.3500/-
15109 26371 37413 48438 59535
61826 72615 83923 94516 95737
4th Prize Rs.200/-
0474 0676 1923 4993 5342 5782 6381
6659 9075 9762
5th Prize Rs.100/-
1337 1371 1717 3321 4882 6309 7241
7661 8278 9568
6th Prize Rs.50/-
0127 1571 2764 4070 5955 7468 8953
0235 1654 2815 4242 6100 7670 9074
0254 1727 2821 4485 6254 7737 9108
0349 1786 3068 4712 6351 7875 9159
0525 1847 3090 4744 6409 7978 9387
0553 1866 3091 4946 6443 8054 9596
0557 2056 3250 4957 6802 8183 9601
0563 2096 3267 4958 7015 8190 9778
0638 2180 3420 5141 7038 8216 9802
0703 2195 3505 5169 7111 8334 9857
0950 2230 3761 5280 7142 8543
1053 2606 3810 5359 7233 8551
1253 2691 3856 5436 7319 8553
1404 2693 3911 5574 7320 8742
1461 2710 4069 5848 7376 8923

DAY - LION SERIES Dr No:52
1st Prize Rs.50000/- 836906
2nd Prize Rs.7000/- 58242
3rd Prize Rs.3500/-
14565 25538 36155 47363 58762
69804 71636 82322 82948 93888
4th Prize Rs.200/-
0819 1402 1469 2242 2818 4426 5912
7869 8818 9778
5th Prize Rs.100/-
0646 0738 1218 2020 2126 2598 3257
3938 5003 9991
6th Prize Rs.50/-
0058 2100 3441 4791 6161 8162 9414
0189 2388 3480 4825 6280 8168 9446
0266 2482 3481 4972 6412 8461 9455
0312 2561 3596 5124 6453 8522 9476
0317 2620 3692 5135 6584 8551 9506
0732 2701 3830 5260 6997 8673 9538
0935 2759 3891 5406 7068 8917 9571
1203 3050 4057 5422 7100 8941 9612
1479 3092 4081 5477 7223 9004 9850
1617 3133 4369 5479 7273 9015 9909
1827 3146 4438 5919 7291 9153
1829 3166 4488 5938 7421 9215
1842 3299 4529 6022 7778 9238
1884 3380 4626 6026 7850 9373
2052 3437 4731 6114 7856 9409

# తెలంగాణలో 4,01,405 ఎకరాల పోడుకు పట్టాలు సిద్ధం

## నేడు అసిఫాబాద్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్‌చే పారంభం

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాల పంపిణీకి సిద్ధమయ్యాయి. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చేతుల మీదుగా శుక్రవారం ఆసిఫాబాద్‌లో పోడు భూములకు పట్టాల కార్యక్రమాన్ని ప్రారంభించను న్నారు. రాష్ట్రంలోని 2,845 గ్రామాలు, తండాలు, గూడేల పరిధిలో ఆదివాసీ, గిరిజనుల ఆధ్వర్యంలో ఉన్న 4,01,405 ఎకరాల పోడు భూములకు అధికారులు పట్టాలను సిద్ధం చేశారు. వీటి ద్వారా 1,50.224 మంది గిరిజనులకు మేలు చేకూర నుంది. రాష్ట్రంలోనే అత్యధికంగా కొత్తగూడెం జిల్లాలో 1.50 లక్షల ఎకరాలకు పోడు పట్టాలు అందనున్నాయి. కాగా ఈ నెల 24వ తేదీ నుండి 30వ తేదీ వరకూ రాష్ట్రంలో గిరిజనులకు పోడు పట్టాల పంపిణీ చేయాలని మంత్రివర్గ సమావే శంలో నిర్ణయించారు. అయితే సాధారణ ఎన్నికల సన్నాహకాలను సమీక్షించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం హైదరాబాద్ రావడం, అన్ని జిల్లాల కలెక్టర్ల, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో సమావేశాలు నిర్వహించడంతో ఈ నెల 30వ తేదీకి వాయిదా పడింది.

ఆసిఫాబాద్‌లో పోడు భూములకు పట్టాల పంపిణీ ప్రారంభించడానికి ముందు సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా పోలీస్ కార్యాలయం, బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయం ప్రారంభో త్స వం చేయనున్నారు. కోమురం భీమ్ ,కొట్నాక భీంరావ్ విగ్రహాల ఆవిష్కరణ చేయనున్నారు. తర్వాత జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారు.

# తమిళనాడు కేబినెట్‌నుంచి బాలాజీ డిస్మిస్

## గవర్నర్ విచక్షణాధికారాలతో తొలగింపు

**చెన్నై,జూన్ 29:** మనీలాండరింగ్ ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అరెస్టుచేసిన తమిళనాడు అబ్కారీ, విద్యుత్‌శాఖలమంత్రి సెంథిల్ బాలాజీని తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎస్ రవి డిస్మస్‌చేసారు. ఈమేరకు గురువారం గవర్నర్ కార్యాలయం ప్రకటన విడుదలచేసింది. మంత్రివర్గం నుంచి గవర్నర్ తనకున్న విశేషాధికారాలను ఉపయోగించి సెంథిల్ బాలాజీని తొలగించారు. బాలాజీని మండలిలో కొనసాగిస్తే చట్ట విరుద్ధం అవుతుందని, సహేతుకమైన విచారణకు ఆటంకం కూడా కలుగుతుందని గవర్నర్ అభిప్రాయపడ్డారు. అలాగే రాజ్యాంగం ఉల్లంఘించినట్లవుతుందని కూడా ఆయన చెప్పారు. ఇదిలా ఉంటే ఒక రాష్ట్ర కేబినెట్‌మంత్రిని డిస్మిస్‌చేసే అధికారాలు గవర్నర్‌కు లేవని తమిళనాడు సిఎం ఎంకెస్టాలిన్ పేర్కొన్నారు. బాలాజీని డిస్మిస్‌చేయడంపై న్యాయపరంగాపోరాటంచేస్తామని తమిళనాడు సిఎం వెల్లడించారు. తమిళనాడు కేబినెట్‌లోమంత్రిగా బాలాజీ కొనసాగుతున్నా ఆయనకు ఎలాంటి శాఖలు కేటాయించలేదు. ఆయన శాఖలను ఇద్దరు సీనియర్‌మంత్రులకు కేటాయించారు.

# బహిరంగ చర్చకు రాగలరా?

≫ సాయాన్ని రూ.7,500లకే పరిమితం చేశాన్నారు. జగన్ మాటలు నమ్మిమోసపోయి రైతులకు చివరకు చావులే దిక్కయ్యాయని అన్నారు. రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలోనే 2వస్థానంలో నిలిచిందంటే అందుకు కారణం జగన్ నిర్వాహకమే అన్నారు. పంటల బీమా కింద రైతులకు చెల్లించాల్సిన వాటాను కూడ తమ ప్రభుత్వమే చెల్లిస్తుందనిచెప్పి, వారిని నమ్మించి, చివరకు వారి వాటా, ప్రభుత్వ వాటా ఏదీ కట్టకుండా రైతులను నట్టేటముంచారన్నారు.

**పేదల వైద్యంలోనూ మోసమేనా?**

అన్ని జబ్బులకు ఆరోగ్యశ్రీ వర్తింపజేస్తామని చెప్పిన జగన్, ఆ ప్రకారం రూ.1000 దాటిన అన్ని వైద్యసేవలు ఆరోగ్యశ్రీ పరిధిలోకి వస్తాయి, కార్పొరేట్ ఆసుపత్రుల్లో పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యసేవలు అందుతాయని ఊదరగొట్టారని, 4 ఏళ్లుగా రాష్ట్రంలో ఎక్కడైనా పేదలకు సరైన వైద్యం అందుతోందా? జగన్ చెప్పిన ఆరోగ్యశ్రీ పేదలు అనారోగ్యశ్రీగా మారి పూర్తిగా అటకెక్కిందన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వం ఆరోగ్యశ్రీకింద ఆసుపత్రులకు చెల్లించాల్సిన నిధులు చెల్లించకపోవటంతో పేదలకు అందాల్సిన వైద్యసేవలు రాష్ట్రవ్యాప్తంగా పూర్తిగా నిలిచిపోయింది నిజంకాదా అని ప్రశ్నించారు. పేదలకు వైద్యం దూరం చేయటమేనా 99శాతం హామీలు నెరవేర్చడమంటే? అని అన్నారు. పేదలకు25 లక్షల ఇళ్లు నిర్మిస్తానని చెప్పిన జగన్ నాలుగేళ్లలో 865 ఇళ్లు మాత్రమే కట్టారన్నారు. రాష్ట్రంలో 16 లక్షల మంది విద్యార్థులుంటే కేవలం 10 లక్షల మందికి ఫీజురీయింబర్స్‌మెంట్ చెల్లిస్తూ, మిగిలినవారి నోట్లో మట్టికొట్టారన్నారు. టిడిపి ప్రభుత్వంలో 16 లక్షలమంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందుకున్నారని అన్నారు.

**తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక ప్రతిరైతుకీ ఏటా రూ.20వేల పెట్టుబడిసాయం**

తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక రైతులకు న్యాయంచేసి తీరుతామని అన్నారు. రైతు ఆత్మహత్యలు లేకుండా చూస్తామని, రాష్ట్రంలోని ప్రతి రైతుకి ఏటా రూ.20వేల పెట్టుబడిసాయం అందిస్తామని తెలిపారు. సమావేశంలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, నక్కా ఆనంద్ బాబు, బొండా ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరారవు, ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు, జాతీయ అధికార ప్రతినిధి నసీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# రామ్‌చరణ్, ఎన్టీఆర్, కీరవాణి

≫ ప్రకటించింది. ఈసందర్భంగా అకాడెమీ ప్రెసిడెంట్ జానెట్ యాంగ్, సిఇఒ బిల్ క్రామెర్ మాట్లాడుతూ, చలన చిత్ర కళలు శాస్త్రాలపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులపై కీలక ప్రభావం చూపారని వ్యాఖ్యానించారు.

**అకాడెమీ -2023 కొత్త సభ్యత్వంలో ఆహ్వానితులు:**

నటీనటులు: జర్ అమీర్-ఇబ్రహీమి, సాకురా ఆండో, సెల్మా బ్లెయిర్, మార్షా స్టెఫానీబ్లేక్, ఆస్టిన్ బట్లర్, రౌల్ కాస్టిల్లో, చాంగ్ చెన్, రామ్‌చరణ్, కెర్రీ కాండన్, రాబర్ట్ జాన్‌డేవి, డాలీ డి లియోన్, మార్టినా గెడెక్, బిల్ హాడర్, నికోలస్ హౌల్ట్, స్టెఫానీ హ్సు, టిన్‌లోక్ కూ, విక్కీ క్రిప్స్, జోవన్నా కులిగ్, లాషన లించ్, ఒక మార్టినెజ్, నోయెమీ మెర్లాంట్, పాల్ మెస్కల్, రిచర్డ్ మోఫ్-డామిజో, కేకే పామర్, పార్క్ హే-ఇల్, కే హుయ్ క్వాన్, ఎన్టీరామారావు జూనియర్ (ఎన్టీఆర్), పాల్ రైజర్, రోసా సలాజర్ ఉన్నారు.

**సంగీతం-సాహిత్యం విభాగం:**

జీవ్ మిచెల్ బెర్నార్డ్, రఫీక్ భాటియా, అలైన్ బౌబ్లిల్, డేవిడ్ బక్లీ, డేవిడ్ బైర్న్, డొమినిక్ జార్జ్ సెర్టో, చంద్రబోస్, ఇయాన్ చాంగ్, అన్నే-కాత్రిన్ ఎలిసబెత్ డెర్న్, అన్నా డ్రుబిచ్, ఎంఎం కీరవాణి, పెంక కౌనెవా, ర్యాన్‌లాట్, జెల్టియా మోంటెస్, స్టార్ పేరోడి, టేలర్ స్విఫ్ట్, దారా టేలర్, అబెల్ మక్కోనెనన్ టెస్ఫే, 'ది వీకెండ్' ఉన్నారు. కాగా, దర్శకుల విభాగంలో మణిరత్నం, సినిమాటోగ్రాఫర్స్ విభాగంలో కెకె సెంథిల్ కుమార్ పేర్లు కన్పించాయి.

## వారం - వర్జ్యం

**30-6-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆరుద్ర
ద్వాదశి రా.09-55; విశాఖ మ.01-22
వర్జ్యం సా.05-19 ల 06-54
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** ఖర్చులు అధికం. వ్యాపారుల సమస్యలు పరిష్కారమవుతాయి.

**వృషభం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మిథునం:** భోజన సౌఖ్యం. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.

**కర్కాటకం:** స్త్రీలకు సమస్యలుంటాయి. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి.

**సింహం:** దేశాంతర ప్రయాణ సూచనలు న్నాయి. ఆర్థిక సమస్యలుంటాయి.

**కన్య:** ఊహించని వార్తలు వింటారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**తుల:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** విశేష వస్తువులు సమకూర్చుకుం టారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**ధనుస్సు:** బంధు, మిత్రులతో ఉత్సాహంగా గడుపుతారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మకరం:** ఉద్యోగులకు బాగుంటుంది. అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు.

**కుంభం:** స్వల్ప ధన లాభం. ఉత్సాహంగా గడుస్తుంది.

**మీనం:** ఆరోగ్య సమస్యలుంటాయి. స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## నేటి నుండి గోవిందరాజస్వామి ఆలయంలో జ్యేష్టాభిషేకాలు

**తిరుమల,జూన్ 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలో ఉన్న గోవిందరాజస్వామి ఆలయంలో శుక్రవారం (నేటి)నుండి మూడురోజులపాటు జ్యేష్టాభిషేకాలు (అభిధేయక అభిషేకాలు)జరగనుంది. శ్రీదేవిభూదేవి సమేత గోవిందరాజస్వామి ఉత్సవమూర్తులకు ఏడాదికోసారి స్వర్ణకవచాలను తొలగించి శుద్ధిచేసి తిరిగి అమర్చుతారు. ఇందులో భాగంగా శుక్రవారం తొలిరోజు కవచాధివాసం, జులై 1న రెండవరోజు కవచప్రతిష్ట, చివరగా 2వతేదీ కవచసమర్పణ చేస్తారు. ఈ ఉత్సవం సందర్భంగా మూడురోజులు ఆలయంలో మహాశాంతిహోమం, పుణ్యాహవచనం చేపడతారు. ఉదయం 10గంటలకు స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం, మధ్యాహ్నం శతకలశస్నపనం, సాయంత్రం వీధి ఉత్సవం నిర్వహిస్తారు. ప్రతి ఏడాది ఆషాఢ మాసం జ్యేష్టానక్షత్రం రోజున ఆలయంలో జ్యేష్టాభిషేకం నిర్వహిస్తారు.

## స్పై విజయవంతం
### తిరుమలలో నటుడు నిఖిల్

**తిరుమల,జూన్ 29ప్రభాతవార్తప్రతినిధి:** ఇటీవల విడుదలైన స్పైచిత్రం విజయవంతంగా ప్రదర్శిస్తోందని, ప్రేక్షకులు అభిమానంతో చిత్రం డిస్ట్రిబ్యూటర్లు లాభాలు అందుకుంటున్నారని నటుడు నిఖిల్ అన్నారు. వేంకటేశ్వరస్వామి దయతో చిత్రం అందరి అభిమానం చూరగొందన్నారు. చిత్రం విజయవంతంతో గురువారం ఉదయం దేవుని ఆశీస్సులందుకున్నానని నిఖిల్ తెలిపారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారిసేవలో ఉత్తంకుమార్‌రెడ్డి

**తిరుమల,జూన్ 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం ఎంపి ఉత్తమకుమార్‌రెడ్డి దర్శించుకున్నారు. తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## కపిలేశ్వరుని పవిత్రోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ



**తిరుమల,జూన్ 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని ప్రసిద్ధ శైవాలయం కపిలతీర్థంలోని కపిలేశ్వర స్వామి ఆలయంలో మూడురోజులు జరిగే పవిత్రోత్సవాలకు గురువారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. సాయంత్రం 6గంటల నుండి విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, అంకురార్పణ చేపట్టారు. నేడు ఉత్సవమూర్తులకు పవిత్రప్రతిష్ట, రేపు పవిత్రసమర్పణ, 2వతేదీ మహాపూర్ణాహుతి జరుగుతుంది. చివరగా 2వతేదీ సాయంత్రం 6గంటలకు పంచమూర్తులకు తిరువీధి ఉత్సవం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, ఎఇఒ సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి,అర్చకులు పాల్గొన్నారు.

## కొమ్మినేనికి నాటా అవార్డు

**విజయవాడ,జూన్29,ప్రభాతవార్తప్రతినిధి:** ఉత్తర అమెరికా తెలుగు సమితి(నాటా) అవార్డు ఇన్ జర్నలిజం-2023కు ఆంధ్రప్రదేశ్ సి.రాఘవాచారి మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు ఎంపికయ్యారు. ఈ నెల30 నుంచి జూలై3వ తేది వరకు అమెరికాలోని డల్లాస్ నగరంలోని డల్లాస్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును కొమ్మినేని శ్రీనివాసరావు అందుకుంటారు. మీడియా అకాడామి కార్యాలయ వర్గాలు ఈ విషయాన్ని ఒక ప్రకటనలో తెలిపాయి. తెలుగు ప్రజల పంస్కృతి,సంప్రదాయాలను ప్రోత్సహిస్తూ వివిధ రంగాల్లోని ప్రముఖులు,ఆయా రంగాల్లో చేసిన విశేషకృషికి నాటా ఉత్సవా సందర్భంగా అవార్డును ప్రధానం చేసి సత్కరిస్తారు.

కొమ్మినేని శ్రీనివాసరావు నాలుగు దశాబ్దాలుగా తెలుగు పాత్రి కేయ రంగంలో వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. కొన్ని ప్రసార మాధ్యమాల్లోను ఆయన పలు కార్యక్రమాలు నిర్వహించారు.నాటా ఆయన ప్రతిభను గుర్తించి ఈఏడాదికి ఈ పురస్కారాన్ని అందజేస్తోంది.

# అల్లాహ్ ఆదేశాల్ని అమలు చేసారు.. చిరస్థాయిగా నిలిచారు



ఈదుల గుంట ఈద్‌గాహ్‌లో బక్రీద్ సందర్భంగా ప్రసంగిస్తున్న ముఫ్తీనయిం

### కల సందేశాన్ని అమలుకు పూనుకున్న ప్రవక్త
### బక్రీద్ ప్రార్థనల్లో మత గురువుల బోధన

**శ్రీకాళహస్తి, జూన్ 29 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలో గురువారం మూడు ఈద్‌గాహ్‌లు ముస్లిం సోదరుల ప్రార్థనలతో పునీతమయ్యాయి.బక్రీద్ సందర్భంగా రాజీవ్‌నగర్,ఈదుల గుంట, అయ్యలనాడు చెరువుల్లోని ఈద్‌గాహ్‌లలో భక్తి ప్రపత్తులతో అల్లాహ్‌కు మొకరిల్లి తాము తెలిసి తెలియక చేసిన పాపాలను క్షిమించాలంటూ కన్నీరు మున్నీరు అయ్యారు. ముఖ్యంగా ఈదుల గుంట ఈద్ గాహ్‌లో ముఫ్తీనయిం సాహెబ్ ప్రసంగం ఇట్టే ఆకట్టుకుంది.పేస్ ఇమాంలు హాఫీజే ఖుర్ ఆన్‌లు రేహాన్, మహమ్మద్ అలిలు పాల్గొన్నారు.

**ప్రవక్తల త్యాగనిరతి మార్గదర్శకం కావాలి:**

మహనీయులు,ప్రవక్తల త్యాగనిరతి భావి తరాలకు మార్గ దర్శకం కావాలన్నదే అల్లాహ్ సందేశం అని గురువారం మసీదుల్లో జరిగిన ఈదుల్ అజ్‌హా ప్రార్థనల్లో మత గురువు ముఫ్తీ నయిం సాహెబ్ వివరించారు.ఈదుల గుంట ఈద్‌గాహ్‌లో ముఫ్తీ నయిం సాహెబ్ ప్రవక్తలలో ఇబ్రహీం ఖలీలుల్లా సత్యసంధతను వివరిస్తూ అల్లాహ్ ఆదేశాల్ని అమలు చేయటం ఒకటైతే కలలో వచ్చిన సందేశాన్ని తూచ తప్పక భావితరాల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు. ఇబ్రహీం ఖలీలుల్లా సొల్లె అలా సొల్లం. ముఖ్యంగా బక్రీద్ అంటే 'ఖుర్బాని' అని అర్థంగా వివరించారు. స్తోమత ఉండి కూడా ఖుర్బానీ ఇవ్వని వారి జీవితం నిరర్థకమన్నారు. 'దైవాజ్ఞతో కన్నబిడ్డను బలిదానం ఇవ్వటానికి కూడా వెనుకాడని మహనీయుని జ్ఞాపకార్థం జరుపుకునే పండగే బక్రీద్ అని అలాంటి మహనీయుల సంతతి నేడు ఎలా ఉందో మనం ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు.

**ప్రవక్తల దైవభక్తి అనిర్వచనీయం:**

ఇస్లాం పుట్టినప్పటి నుంచి ఎందరో ప్రవక్తలు జన్మించారని వారిలో చివరి ప్రవక్త మహమ్మద్ సొల్లె అలా సొల్లం అని వివరించారు. ఆయన కుటుంబీకులు ఇబ్రహీం ఖలీలుల్లా, ఇస్మాయిల్ జజీఉల్లాలు తండ్రి కొడుకులని వివరించారు. ఇబ్రహీం ఖలీలుల్లాకు వృద్ధాప్యంలో ఇస్మాయిల్ జబీఉల్లా జన్మించారన్నారు. ఇబ్రహీం ఖలీలుల్లా జీవితాంతం అల్లాహ్ ఎన్నో దైవభక్తి పరీక్షలు నిర్వహించి భావి తరాలకు మార్గదర్శకం చేశారన్నారు. ఆయన ఇస్లాం మత వ్యాప్తికి విగ్రహారాధనను వ్యతిరేకించినందుకు అగ్గిపరీక్షను ఎదుర్కొన్నారని తరువాత దైవాజ్ఞను ఆచరించటానికి తన భార్యా బిడ్డల్ని మంచినీరు సైతం లేని కారడవుల్లో వదలిపెట్టిన ఆయన మరో పరీక్షలో కన్నబిడ్డను బలిదానం ఇవ్వటానికి సిద్ధపడ్డారని వివరించారు. అంటే ఏదైనా దైవాజ్ఞతోనే జరుగుతుందన్నది వాస్తవమన్నారు.అలాంటి బలిదానాల సంతతి నేడు ఏం చేస్తుందో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ఆర్థిక స్థోమత కల్గిన వారు 'హజ్' చేయాలని అలాగే ఖుర్బానీ ఇవ్వాలని దివ్యఖుర్ ఆన్ సూచిస్తుందని అయితే ఎందరు ఆచరిస్తున్నారో ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ధర్మాన్ని మనం కాపాడితే దైవం మనల్ని కాపాడుతాడని గ్రహించాలన్నారు. ఏర్పాట్లను కమిటి అధ్యక్షులు హాజీ బియస్ అక్రమ్ సాహెబ్, ఖలీలుల్లా హుసేని, ఉమర్ వారి సహచరులు పర్యవేక్షించారు.అలాగే హాఫీజే ఖుర్ ఆన్‌లు నసీం అఖ్తర్, మహమ్మద్ ఆలీ పాల్గొన్నారు. నూర్‌ఏ మస్‌జిద్ తరఫున మీర్జాం సాహెబ్, ఎస్ ఆర్ రఫీ అహమ్మద్‌లు సహకరించారు.

**భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు:**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పండగల్ని హిందూ ముస్లింలు కలసి జరుపుకోవటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో గురువారం ముస్లింల బక్రీద్ పండగ సందర్భంగా పలువురు స్నేహితులు ఈద్‌గాహ్‌ల వద్ద హాజరై శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పట్టణంలోని రాజీవ్ నగర్‌లో ఉదయం 7గంటలకు అయ్యలనాడు చెరువు ఈద్‌గాహ్‌లో ఉదయం 8గంటలకు ప్రార్థనలు జరిపారు.9 గంటలకు అయ్యలనాడుచెరువు వద్ద ప్రార్థనలు జరిపారు. పండగ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరై తమ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజలు దేశం,తెలంగాణలో మార్పుకోరుకుంటున్నారు



### వరుణదేవుడు కరుణించి రైతులను ఆదుకోవాలి: మాజీ ఎంపి పొన్నం

**తిరుమల,జూన్ 29ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో రైతులు ఆనందంగా ఉంటే వ్యవసాయం అభివృద్ధిచెందుతుందని, రైతాంగం సంతోషంగా ఉండటానికి వరుణదేవుడు సకాలంలో వర్షాలు కురిపించాలని కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రతిపక్షాలు, రాష్ట్రదేశంలోని ప్రజలు రానున్న రోజుల్లో రాజకీయంగా మార్పులు కోరుకుంటున్నారని, ముఖ్యంగాతెలంగాణాలో గత పదేళ్ళపాలనలో అభివృద్ధిశూన్యమన్నారు. ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, రైతులకు న్యాయం జరగలేదని, సాయం అందలేదని,పేదలకు ఇళ్ళపట్టాలు లేవని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ తెలంగాణాలో పుంజుకుని ఎన్నికల్లో గెలిచి సోనియా నాయకత్వంలో తెలంగాణా అన్ని విధాలా అభివృద్ధిచెందుతుందని ఆకాంక్షించారు. గురువారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్‌లో వెంకన్నను దర్శించుకున్నారు.

# కాస్త విశ్రాంతి తీసుకోనివ్వండి!





### కొండపై క్షురకులకు విశ్రాంతి గదుల్లేవంటూ ఆవేదన

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రోజురోజుకూ తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య రెట్టింపవుతుండటం....ఏడుకొండల వెంకన్నను దర్శించుకుంటున్న 90వేలమంది భక్తుల్లో సరాసరి 40వేలమంది భక్తులు తమ మొక్కుబడుల్లో తలనీలాలు సమర్పిస్తున్నారు. భక్తుల సంఖ్యకు తగ్గట్లు తిరుమలలో టిటిడి తలనీలాలు తీయించేందుకు వీలుగా ప్రధాన కల్యాణకట్టతో బాటు మరో 10వరకు మినీ కల్యాణకట్టలు నిర్వహిస్తోంది. ఏటా తలనీలాల విక్రయాల ద్వారా తిరుమల తిరుపతి దేవస్థానానికి దాదాపు 400కోట్లరూపాయలకుపైగానే ఆదాయం వస్తోంది. భక్తుల సంఖ్యకు తగ్గట్లు కల్యాణకట్టలో తలనీలాలు తీసేందుకు క్షురకులనునియమించారు. తిరుమలలో ప్రస్తుతం మొత్తం 1189 మందివరకు క్షురకులు విధులు నిర్వహిస్తుండగా వీరిలో 214మంది మహిళా క్షురకులు ఉన్నారు. వీరంతా 337మంది రెగ్యులర్ క్షురకులు, 639 మంది పీస్‌రేట్‌క్రింద సేవలందిస్తున్నారు. వీరికి సహాయకులుగా 20మంది మేస్త్రీలు,

**46మంది సహాయకులు రోజువారీగా**

3షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తున్నారు. తిరుమలలోని ప్రధాన కల్యాణకట్ట ప్రతి రోజూ 24గంటలూ భక్తులతో రద్దీగా ఉంటుంది. ఇక వారాంతం,సెలవురోజుల్లో ప్రత్యేక పర్వదినాల్లో మరీ భక్తుల సంఖ్య రెట్టింపయితే తలనీలాలు సమర్పించేవారి సంఖ్య కూడా పెరుగుతుంది. వీరంతా విధులు నిర్వహించే సమయంలో మధ్యాహ్నం వేళ,రాత్రిపూట విధులు ముగించుకుని కొంతసమయం విశ్రాంతి తీసుకునే సదుపాయం లేదనే వాదన క్షురకులు వ్యక్తం చేస్తున్నారు. మారుతున్న కాలానికనుగుణంగా కల్యాణకట్టలో కూడా సేవలు విస్తృతం కావడంతో భక్తులకు సేవాభావంతో క్షురకులు తలనీలాలను భక్తితో తీస్తున్నారు.గతంలో క్షురకులకు విశ్రాంతి గదులు అవసరమని పలు దఫాలుగా టిటిడి ధర్మకర్తలమండలికి, టిటిడి అధికారులకు విన్నవించారు. అయినా ఇంతవరకు ఆ దిశగా కార్యాచరణ రూపొందించలేదనేది క్షురకుల వాదన. విశ్రాంతి గదులు ఉంటే కొంతసమయం క్షురకులు విశ్రాంతి తీసుకోవడమో లేక తిరుపతి పరిసరాలనుంచి విధులకు హాజరయ్యే క్షురకులు కొంతముందుగా వచ్చి తిరుమలకొండపై విశ్రాంతి తీసుకునేందుకు వీలుంటుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం టిటిడిలో ఉద్యోగుల సమస్యలపై, సంక్షేమంపై సానుకూలదృక్పథంతో ఆలోచన చేస్తున్న టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కల్యాణకట్టల్లో విధులు నిర్వహించే క్షురకులకు విశ్రాంతి గదులు ఏర్పాటుచేయాలని కోరుతున్నారు. ఆదిశగా ఇప్పటికే టిటిడి జనరల్ ఉద్యోగుల సంక్షేమ అసోసియేషన్ అధ్యక్షుడు మునివెంకటరెడ్డి, కార్యదర్శి రామకృష్ణ, ఎల్ఎన్‌వి రవికుమార్ సమస్యను ఇఒ ధర్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.

## నేడు అర్జున తపస్సు! కదలి రానున్న భక్త జనం



అర్జున తపస్సు దృశ్యం(ఫైల్)

**శ్రీకాళహస్తి,జూన్ 29 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఉత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది తరలివచ్చి తరించే ఉత్సవాల సందర్భంగా అధికారులు భారీ ఎత్తున ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేపట్టారు. కాబట్టి అంగరంగ వైభవంగా భక్తులు, పట్టణప్రజలు మెచ్చే విధంగా నిర్వహించుటకు సన్నాహాలు చేపట్టారు. ప్రతి ఏడాది అధికారులు ప్రణాళికా బద్ధంగా నిర్వహించటం ఆనవాయితి. దాంతో మున్సిపల్, దేవాదాయశాఖ, పోలీసు శాఖలు సమన్వయంతో పని చేస్తున్నారు. ఓ వైపు ఆలయం మరో వైపు పోలీసు అధికారి, ఇంకొక వైపు మున్సిపాలిటి భక్తులకు సౌకర్యాల కల్పనలో తలమునకలై ఉన్నారు.

శుక్రవారం మధ్యాహ్నం ఆలయం ఎదురుగా 'అర్జున తపస్సు కార్యక్రమాల్ని' నిర్వహించనున్నారు. ఈ ఉత్సవానికి చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వారు పట్టణ నలుమూలల్లోని భక్తులు వేలాది మంది తరలి వస్తారు. వచ్చిన భక్తులకు ఆహ్లాదం కల్పించుటకు ఇప్పటికే ఎన్నో వినోద కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆలయంచుట్టు ఏర్పాట్లు చేశారు. ఇక శ్రీకాళహస్తీశ్వరాలయం అధికారులు ఇప్పటికే బారికాడ్లు నిర్మాణంలో తలమునకలై ఉన్నారు.అంతేకాక భక్తుల తోసులాట తొక్కిసలాట చోటు చేసుకోకుండా ఏర్పాట్లు చేపట్టాలని ఇఒ తన సిబ్బందికి సూచించారు. ఇక్కడ ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందుల్లేకుండా డెప్యూటీ ఇఒ వెంకటసుబ్బయ్యకు సూచించారు. ఈ నేపథ్యంలో ఇంజనీరింగ్ విభాగం ఇక్కడతిష్టవేసి ఏర్పాట్లు చేపట్టారు. పురాతన కాలం నుంచి ఇక్కడి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో చివరి మూడు రోజులు భారీ ఎత్తున కార్యక్రమాలు నిర్వహించటం ఆనవాయితి. ఆ రోజు నుంచే అగ్నిగుండ ప్రవేశం చేసే భక్తులు కంకణ ధారణ గావించటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో ఏర్పాట్లు సమీక్షిస్తున్నారు.

**భారీ బందోబస్తుకు ప్రణాళిక:**

సాధారణంగా మహాశివరాత్రి, ధర్మరాజుల తిరునాళ్ళకు బయటి ప్రాంతాల నుంచి కూడా పోలీసుల్ని బందోబస్తుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుత డివైయస్‌పి, సిఐలు బయటి పోలీసుల్ని రప్పించకుండానే ప్రణాళిక బద్ధంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్ని నిర్వహించిన తీరులోనే నిర్వహించుటకు చర్యలు తీసుకున్నారు. డివిజన్‌లో ఉన్న వారితోనే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతల్ని కాపాడటానికి ప్రయత్నిస్తున్నారు. ప్రతి రోజూ ఆలయం వద్ద ఆయనే సమీక్షించుకుంటున్నారు.

ఇక మున్సిపాలిటి మంచినీటి సరఫరా, శానిటేషన్స్‌కు సంబంధించి పరిశీలిస్తున్నారు.మున్సిపల్ కమిషనర్ బి.బాలాజినాయక్ శానిటరీ విభాగానికి చెందిన ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు మేనేజర్ ఉమామహేశ్వరరావులు పారిశుధ్య పనుల్ని సమీక్షిస్తున్నారు.

ఉత్సవాలకు సర్వ సిద్ధం చేశారు. శుక్రవారం నుంచి అగ్నిగుండ ప్రవేశం చేసేవారు. కంకణాలు ధరించుటకు సన్నాహాలు జరుగుతున్నాయి.ఉత్సవాల పర్యవేక్షకునిగా వెంకటస్వామి,దుర్గా ప్రసాద్‌ను నియమించారు. ఆయన గతానుభవాలతో ఉత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నారు.



## లోకకల్యాణార్థం చతుర్వేద హవనం
### నాలుగువేదాల్లోని మంత్రాలు పఠనం

**తిరుమల, జూన్ 29ప్రభాతవార్త ప్రతినిధి:** లోక కల్యాణార్థం తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం ప్రాంగణంలో తొలిసారిగా శ్రీనివాస చతుర్వేద హవనం ప్రారంభించినట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. వారంరోజులపాటు ఈ చతుర్వేద హవనం 32మంది రుత్వికులు,వేదపండితులు శాస్త్రోక్తంగా చేపడుతారన్నారు.గురువారం ఉదయం 8గంటలకు నాలుగువేదాల్లోని మంత్రాలనుపఠిస్తూ, ఆయా దేవతలకు ఆహుతులను ఇవ్వడం ద్వారా సత్ఫలితం సిద్ధిస్తుందని తెలిపారు.కంచి పరమాచార్యులు చెప్పిన నియమాలను పాటిస్తూ రుగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అథర్వణవేదంలోని మంత్రాలను పఠిస్తూ హవనం నిర్వహిస్తారు. జులై 5వతేదీ వరకు ఏడురోజులు 32మంది రుత్వికులు ఈ హోమ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. సృష్టిలోని సకల జీవరాశులు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించారు. రుత్వికులు తొలుత కలశస్థాపన,కలశ ఆవాహన తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం యజమాని సంకల్పం, భక్తసంకల్పం, గణపతి పూజ,అగ్నిప్రతిష్ఠ కార్యక్రమాలు చేపట్టారు. సాయంత్రం ఆధ్యాత్మిక ప్రవచనాలు, భక్తిసంగీత కార్యక్రమాలు జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.తొలిరోజు హవనంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, జెఇఒ సదా భార్గవి, కార్యక్రమ మార్గదర్శకుడు చిర్రావూరి శ్రీరామశర్మ, ధర్మప్రచారపరిషత్ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసులు, ఎస్వీఉన్నత వేదాధ్యయన సంస్థ ప్రత్యేకాధికారి డాక్టర్ విభీషణశర్మ, టిటిడి ఉద్యోగ సంఘాల నాయకులు చీర్లకిరణ్, ఆంజనేయులు, హేమలత, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## జూలై 13న చంద్రయాన్ ప్రయోగం



హీట్‌షీల్డ్ మధ్య చంద్రయాన్-3

**శ్రీహరికోట (తడ), జూన్ 29 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన చరిత్రలో కీలకమైన చంద్రయాన్-3 ప్రయోగం జూలై 13న జరగనుంది. ఇంతకుముందు ఈ ప్రయోగాన్ని జూలై 12న జరపడానికి తలపెట్టారు. అయితే జూలై 12 నుంచి 19వ తేదీ వరకు ఇస్రో ఏ క్షణాన అయినా చంద్రయాన్-3ని ప్రయోగించడానికి అనుమతి తీసుకొని ఉన్నందున ఖచ్చితమైన సమయాన్ని ఇంకా నిర్ధారించలేదు. గురువారం చంద్రయాన్-3 ప్రయోగాన్ని ఒక్కరోజు ఆలస్యంగా జరుపుతున్నట్లు షార్ వర్గాల ద్వారా తెలిసింది. ఇప్పటికే చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని మోసుకెళ్లే ఎల్‌విఎం3 రాకెట్ ప్రయోగానికి సిద్ధంగా ఉంది. చంద్రయాన్-3లోని ల్యాండర్, రోవర్‌ల తుది పరీక్షలు జరిపి రాకెట్ చివరి భాగంలోని హీట్ షీల్డ్ మధ్య ఉపగ్రహాన్ని భద్రంగా అమర్చిపెట్టారు. ఈ నెల శాటిలైట్‌తో కూడిన రాకెట్ ప్రయోగ కేంద్రానికి తరలివచ్చే అవకాశం ఉంది. శ్రీహరికోటతో పాటు దేశంలోని ఇతర ఇస్రో కేంద్రాల డైరెక్టర్లు, సీనియర్ శాస్త్రవేత్తలు ఈ ప్రయోగ ఘట్టాలను వీక్షించడానికి ఒక్కొక్కరుగా షార్‌కు తరలివస్తున్నారు.

## పవన్ నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు
### మంత్రి అంబటి రాంబాబు



**విజయవాడ,జూన్29,ప్రభాతవార్త ప్రతినిధి:** పవన్ కల్యాణ్ మతిస్థిమితం లేకుండా నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పవన్ కల్యాణ్ ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు. ఆయన రాజకీయ సామాజిక పరిస్థితులపై అవగాహన, ప్రభుత్వం నిర్వహిస్తు సంక్షేమాభివృద్ధి పట్ల కనీస పరిజ్ఞానం లేదన్నారు, ప్రజల మనోభావాలు కుడా తెలియవన్నారు.తెలిసిందల్లా చంద్రబాబు, ఆయన అనుకూల సామాజిక మాధ్యమాల ప్రతినిధులు అందించిన స్క్రిప్ట్‌ను చదవడమేనన్నారు. వారాహి యాత్ర పేరుతో పవన్ కల్యాణ్ ఇష్టానుసారంగా మాట్లాడటం వెనుక చంద్రబాబు ఉన్నారన్నారు.అమ్మవారి పేరు పెట్టుకున్న వారాహి వాహనంపై నిలబడి పవన్ బూతులు, అబద్దాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. అతను చేసే ప్రతి పని వెనుక ఓ కథ ఉంటుందన్నారు. కథలు చెప్పే కంత్రీ నాయకుడిగా పవన్ మారిపోయాడని ఏద్దేవా చేసారన్నారు. స్థిరత్వం లేని వ్యక్తి పవన్ కల్యాణ్ అన్నాడు, రాజకీయాలకు అయన పనికిరాడని దుయ్యబట్టారు.లోకేష్ యువగళానికి అసలు గళమే లేదన్నారు. సిఎం జగన్మోహనరెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రగతి పథంలో పయనిస్తోందన్నారు.ప్రజలు ఆయనప విశ్వాసంతో ఉన్నారని తెలిపారు. అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు.మళ్లీమళ్లీ సిఎంగా వైఎస్ జగన్మోహనరెడ్డినే అవుతారని చెప్పారు. సిఎం జగన్‌పై ఉన్న ప్రజాదరణ ఎట్టి పరిస్థితుల్లో చెక్కుచెదరదన్నారు.పవన్ కల్యాణ్, చంద్రబాబు, లోకేష్ వంటి వారు ఎంతటి దుష్ప్రచారం చేసినా ప్రజలు నమ్మరన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో పలురైళ్లకు ప్రయోగాత్మక స్టాపింగులు

**గుంతకల్లు రైల్వే, జూన్ 29 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం, దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో తిరిగే పలు రైళ్లకు వివిధ స్టేషన్లలో ప్రయోగాత్మక హాల్టింగ్/స్టాంపింగ్ సదుపాయాన్ని కల్పించింది. ఆరు నెలలపాటు ప్రయాణికుల రాకపోకలు, తద్వారా రైల్వేకు లభించిన ఆర్థికాదాయాలను బట్టి ఈ హాల్టింగ్ భవిష్యత్తులో కొనసాగించే అంశాన్ని రైల్వే శాఖ పరిశీలిస్తోందని రైల్వే వర్గాలు తెలిపారు. తిరుపతి నుంచి లింగంపల్లి వెళ్లే నెంబర్ 12733 నారాయణాద్రి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు పిడుగురాళ్ల నడికూడి స్టేషన్లలో స్టాండింగ్ సదుపాయాన్ని కల్పించారు. ఈ రైలు ప్రతిరోజు పిడుగురాళ్లకు తెల్లవారు జామున 01-44/45, నడికూడి 02-04/05 గంటలకు బయలుదేరుతుంది. అలాగే భువనేశ్వర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 17015 విశాఖ డైలీ ఎక్స్‌ప్రెస్ సత్తెనపల్లికి 02-04/05, పిడుగురాళ్ల 02-29/30, నడికూడి 02-59/03-00, చెన్నై నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 12603 డైలీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సత్తెనపల్లికి అర్థరాత్రి 12-14/15, పిడుగురాళ్ల 12-39/40, నడికూడి 01-04/05, నాగర్సోల్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 17232 బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు నడికూడికి 02-09/10, పిడుగురాళ్ల 02-49/50, సత్తెనపల్లి 03-24/35, హైదరాబాద్ నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 12721 దక్షిణ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ బెల్లంపల్లికి తెల్లవారు జామున 02-19/20, సికింద్రా బాద్ నుంచి రాయపూర్ వెళ్లే నెంబర్ 12771 వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ బెల్లంపల్లికి తెల్లవారు జామున 02-19/20, సికింద్రాబాద్ నుంచి గోరఖ్‌పూర్ వెళ్లే నెంబర్ 12590 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు బెల్లంపల్లికి తెల్లవారు జామున 01-14/15 ఎర్నాకులం నుంచి పాట్నా వెళ్లే నెంబర్ 22669 వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు బెల్లంపల్లికి 01-14/15, సికింద్రాబాద్ నుంచి పాటలీపుత్రకు వెళ్లే నెంబర్ 22352 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సిర్పూర్ కాగజ్‌నగర్ ఉదయం 07-59/8:00, హజరత్ నిజాముద్దీన్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 12708 ఎపి సంపర్క్ క్రాంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ బెల్లంపల్లికి తెల్లవారు జామున 03:09/10, గోరఖ్‌పూర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 15023 వీక్లీ ఎక్స్‌ప్రెస్ మహబూబ్ నగర్‌కు రాత్రి 09:43/45, నాగర్‌సోల్ నుంచి చెన్నై వెళ్లే నెంబర్ 16004 వీక్లీ ఎక్స్‌ప్రెస్ మహబూబ్ నగర్‌కు తెల్లవారు జామున 2:48/50, డాక్టర్‌అంబేద్కర్‌నగర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 19301 వీక్లీ ఎక్స్‌ప్రెస్ మహబూబ్‌నగర్‌కు రాత్రి 11:43/45, జైపూర్‌నుంచి మైసూర్ వెళ్లే నెంబర్ 12976 బై వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు గద్వాలకు తెల్లవారుజామున 2:39/40, వాస్కోడిగామా నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 17022 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు గద్వాలకు తెల్లవారుజామున 02:39/40, వాస్కోడిగామా నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 17022 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు గద్వాలకు తెల్లవారుజామున 01:29/30 బయల్దేరే విధంగా ప్రస్తుతం రైళ్ల రాకపోకల వేళలను నిర్ణయించామని తెలిపారు.

వార్త


అధికారం సంపాదించడం, నిలబెట్టుకోవడం, దానిని చెలాయించడం అనే కళే రాజకీయం.

-జార్జి ఆర్వెల్

# యువజన సంక్షోభం?

ధర్మాధర్మాలు తెలియవని కాదు. ఒకటి ఒంటబట్టడం లేదు. మరొకటి వదిలి పెట్టడం లేదు అన్నట్లుగా ఉంది యువత విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. దేశంలో కోట్లాది మంది యువతీయువకులు నిరాశానిస్పృహల్లో నీరసించిపోతున్నారనే విషయం పెద్దలకు తెలియంది కాదు. వారిలో నూతనోత్సాహాన్ని నింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించి కార్యోన్ముఖులను చేసేందుకు తీసుకోవాల్సిన చర్యల గూర్చి కూడా పెద్దలకు తెలియందికాదు. కానీ ఆ వైపు అడుగులు పడడంలేదు. అధునాతన ప్రపంచంలో కాలాన్ని మించిన వేగంతో శాస్త్రసాంకేతిక రంగాలు పురోగమిస్తున్నాయి. ఆధునిక మానవుడు అపూర్వమైన మేధాశక్తిని సంతరించుకొని శక్తియుక్తులు ప్రతిభాసామర్థ్యాలతో విశ్వాంతరాలపై సాధిస్తున్న విజయాల వెనుక యువశక్తి పాత్ర ఎంతోకీలకమైందని నేతలు ఒకపక్క వక్కాణిస్తూనే ఉంటారు. నవభారత నిర్మాణానికి ఉద్యమించి దేశకీర్తి ప్రతిష్టలను ఇనుమడింపచేయాల్సిన పవిత్ర బాధ్యత యువజనుల భుజస్కంధాలపైనే ఉందని, సమాజాన్ని ముందుకు నడిపేది, గొప్ప మార్పులకు, జాతి వికాసానికి చేతులు కలిపి దోహదం చేసేది యువజనులేనన్న విషయాన్ని పెద్దలు పదేపదే సెలవిస్తూనే ఉంటారు. కాగితాలపై కళాల విన్యాసంతో సిద్ధించేవి కావని,పల్లెపల్లెల్లో ప్రతి బస్తీలోనూ స్థితిగతులను చక్కదిద్ది ఆర్థికంగా, సామాజికంగా, సాంస్కృతికంగా యువజనులెందరో కృషిచేస్తేనే ఉజ్వల భవిష్యత్ సుసాధ్యమవుతుందని వెల్లడిస్తూనే ఉంటారు. ఇందుకోసం జాతీయస్థాయిలో కానీ, ఆయా రాష్ట్రాలు కానీ అనేక పథకాలు ప్రవేశపెట్టాయి. కానీ మారిన కాలానుగుణ పరిస్థితుల దృష్ట్యా ముఖ్యంగా విద్యావిధానంలో మార్పు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టంగా తెలిసినా ఆ కోణంలో చర్యలు చేపట్టలేకపోతున్నారు. కానీ కాన్ఫరెన్స్‌లకే పరిమితమవుతున్న ఆలోచనలు, ప్రతిపాదనలు కార్యరూపం దాల్చడం లేదు. చాలా మంది విషయంలో చదివే చదువుకు జీవనోపాధికి సంబంధం లేకుండాపోతున్నది. ఈ పరిస్థితి రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఇంజినీరింగ్ లాంటి ప్రొఫెషనల్ కోర్సులు చేసిన విద్యార్థులెందరో హోంగార్డు, పోలీసు కానిస్టేబుల్ లాంటిఉద్యోగాలకు క్యూ కడుతున్నారు. ఆ ఉద్యోగాల కోసం లక్షలాది రూపాయలు ఖర్చుకు సిద్ధమవుతున్నారంటే పరిస్థితి అర్థంచేసుకోవచ్చు. దళారుల చేతుల్లో మోసపోయిన వారు కోకొల్లలుగా ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగం అనేది ఒక బంగారు కొలువుగా మారిపోయింది. ఆ ఉద్యోగంలో చేరితే తమ కుటుంబానికి ఆరోగ్య, ఆర్థిక సెక్యూరిటీ లభిస్తుందనే ఆశలు పెరిగిపోయాయి. దేశంలో ఎక్కడ ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు పడినా లక్షల సంఖ్యలో పోటీపడుతున్నారు. గ్రామాల్లో ఉన్న యువత పట్టణాలకు చేరుకొని కోచింగ్ సెంటర్ల బాటపడుతున్నారు. గతంలో వేలల్లో ఉండే ఈ ఫీజులు ఇప్పుడు లక్షల్లోకి చేరుకున్నాయి. నిరుద్యోగుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని సొమ్ము చేసుకునేందుకు కొన్ని కోచింగ్ సెంటర్లు తమ శక్తికొలది ప్రయత్నాలు చేస్తున్నాయి. పరీక్షలు ఆలస్యమైనా లేక రద్దయి మళ్లీ పెడుతున్నా కొన్ని కోచింగ్ సెంటర్లకు లక్ష్మీప్రసన్నంగా మారిపోయింది. ఇటీవల తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు సంబంధించి పేపర్లు లీక్‌కావడం దేశవ్యాప్తంగా చర్చకు తెర లేపింది. ఆ సంస్థలో పనిచేసే కొందరు ఉద్యోగులే ప్రశ్నపత్రాలు తస్కరించి అమ్ముకున్న విషయం వెలుగు చూసింది. కోట్లాది రూపాయలు చేతులు మారాయి. ఇంకా దర్యాప్తు జరుగుతున్నది. పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినా శతకోటిదరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు దళారులు ఏదోఒక రూపంలో ఎక్కడో ఒక చోట చొచ్చుకుపోయేందుకు ప్రయత్నం చేస్తున్నారు. అయితే నిరుద్యోగం అనేది ప్రభుత్వ ఉద్యోగాలతో మాసిపోయే అవకాశం లేదు. పరిష్కారం కూడా కాదు. తెలుగు రాష్ట్రాలతోసహా దేశవ్యాప్తంగా కోట్లాది మంది యువతీ యువకులు జీవనోపాధి కోసం ఎదురుచూస్తున్నారు. వీరందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడమనేది సాధ్యమయ్యే పనికూడా కాదు. అలా కోరుకోవడం సమంజసం కూడా కాదు. యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి బాలలు,యువకులే రేపటి దేశభవిత నిర్ణేతలు, యువజన శక్తియుక్తులే దేశానికి బాటలంటూ ఉపన్యాసాలిస్తూ దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. యువజనుల్లో రోజురోజుకు నిరుత్సాహం పెరిగిపోతున్నది. నిరక్షరాస్యులైన యువతీ యువకులే కాదు ఉన్నత చదువులు అభ్యసించిన వారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. చివరకు దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువత పరిస్థితి మరింత దారుణంగా తయారవుతున్నది. చదవిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరకకపోయినా, జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకుసైతం నోచుకోని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్లాడుతున్నారు. పనిచేసే శక్తి ఉంది. ఉన్నంతలో గొద్దోగొప్పో మేధశక్తి ఉంది. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహం ఉంది. సంఘంలో తమకు ఒకస్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. కానీ ఏ ఆధారం లేక, నిరుత్సాహంగా అర్ధాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర పాలకులు కళ్లుతెరవాలి. యువతీయువకుల్లో ఆత్మ విశ్వాసం పెంచాలి. ఇందుకు ముఖ్యంగా ప్రభుత్వ వైఖరిలో మార్పురావాలి. దేశవ్యాప్తంగా యువతీయువకుల కోసం సంక్షేమ కార్యక్రమాలు, స్వయం ఉపాధి పథకాల్లో త్రికరణశుద్ధిగా అవినీతికి, అవకతవకలకు అవకాశం లేకుండా వ్యవహరించగలిగితే కొంతమేరకైనా లక్ష్యానికి చేరవయ్యే అవకాశాలున్నాయి.

కవిత్వాన్ని సృష్టించేటప్పుడు ఉద్భవించే బాధలో ఆనందం ఉంటుంది. ఆ ఆనందం కవికి మాత్రమే తెలుసు.




విలియం కూపర్

యువతను మోసగించడం తేలిక. ఎందుకంటే వారు తొందరగా ఆశలు పెంచుకొని భ్రమల్లో పడిపోతారు.



అరిస్టాటిల్

## ప్రజావాక్కు



### మాటే మంత్రం

**కొందరు** మాటల మాంత్రికులు తమ మాటలతో ఎదుటివారిపై మంత్రం వేయగలరు. వారి మోసపూరిత మాటలు, కల్లబొల్లి కబుర్లతో ఎదుటివారిని కట్టిపడేస్తారు. పొగడ్తలతో ముంచెత్తుతారు. తాను చెప్పేదే వేదమని నమ్మిస్తారు. వారి చెప్పుడు మాటలు వింటే మనమే మోసపోతాం. అత్యంత శక్తివంతమైన ఆయుధం మోసపూరిత మాట. ఇది అన్ని రంగాలలో కనిపించే విషబీజం. ఈ మోసపూరిత మాటల వలన ఎంతో మంది అమాయకులు బలైపోతున్నారు.నిజాన్నిమాట్లాడే వారిపై నిందలు మోపడం,నిజాన్ని నిర్భయంగామాట్లాడే వారిని కించపరుస్తూ అవమానపరచడం వీరి నైజం. లోకులు కాకులు, వ్యక్తిత్వాన్ని చూడరు. చెప్పుడు మాటల్ని మాత్రం గుడ్డిగా నమ్ముతుంటారు. మన ముందు ఒక మాట, మన వెనుక ఒక మాట మాట్లాడే వీరితో భౌతికంగా దూరం పాటించాలి. మాటలు చాలా పదునైనవి కాబట్టి జాగ్రత్తగా ఉండాలి. మోసపూరిత మాటలు చెప్పేవారిపట్ల అప్రమత్తంగా ఉండాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### పిల్లలను బడిబాట పట్టించాలి

**పిల్లలను** పనికి పంపితే తప్ప కుటుంబం గడవని స్థితిలో దేశంలోలక్షలాదిమంది బాలకార్మికులుగా బతుకులు వెళ్లతీస్తున్నారు. ప్రాథమిక పాఠశాల ఒక కిలోమీటర్ పరిధిలోనే ఉండాలని విద్యాహక్కు చట్టం పేర్కొన్నా గిరిజన, మారుమూల వెనుకబడిన ప్రాంతాల్లో అటువంటి పరిస్థితి లేదు. అలాఉన్నవాటిని కూడాపాఠశాలలు విలీనంపేరుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పిల్లలకు దూరం చేయడం దారుణం. ప్రస్తుతవిద్యాసంవత్సరంలో సుమారుగా ఎనిమిది వందల పాఠశాలలను విలీనం చేయబోతున్నట్లు విద్యాశాఖ ప్రకటించడంబాధాకరం.ఇది పేదవిద్యార్థినీ విద్యార్థుల పాలిట శాపంగా మారనున్నది. మొత్తంగా చూస్తే దళిత, గిరిజన, ఒబిసి, మైనార్టీల్లో డ్రాపౌట్స్ అధికంగా ఉన్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఎవరు గెలిచినా ప్రజాపాలన చేయాలి

**అసెంబ్లీ**, పార్లమెంట్ ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. మనదేశంలో ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాల్లో ఏ పార్టీ గెలుస్తుందో చెప్పలేం. ఏ రాజకీయపార్టీ గెలిచినా అభ్యంతరం లేదు. కాని గెలిచిన తరువాత రాజకీయాలు మాని ప్రజాసేవ చేయడం నేర్చుకోవాలి. ప్రతిపక్షాలు పాలక పక్షాలకు సహకరించాలి. ప్రజాబలం ఎవరివైపు ఉంటే ఆ పార్టీ గెలువవచ్చు.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు,సూర్యాపేట జిల్లా

### అణు యుద్ధం వద్దు

**ఐక్యరాజ్యసమితిలో** సూపర్ పవర్ దేశాలైన ఐదు దేశాలు అణు ఆయుధాలు కలిగిఉండొచ్చు అనిఎన్‌పిటి, సిటిబిటి, ఒప్పందాల ద్వారా తెలుస్తోంది. ఈనిర్ణయం ఎంత ప్రమాదకరమో ఇప్పుడే తెలుస్తోంది.రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైన ఒక సంవత్సరం దాటిపోయినా యుద్ధం ఓ కొలిక్కి రాకపోవడంతో రష్యా అధ్యక్షుడు పుతిన్ తమవద్ద అనేక అణ్వాయుధాలు ఉన్నాయని అణు యుద్ధానికి సైతం వెనుకాడబోమని పేర్కొనడం ప్రపంచానికి కంటిమీద కునుకులేకుండా చేస్తోంది.ఇప్పటికే కొన్ని అణ్వాయుధాలను బెలారస్‌కి తరలించారు. తాజాగా వాగ్నర్ గ్రూప్ రష్యాలో తిరుగుబాటులాంటి సాహసాన్నే చేసింది. ఇలాంటి క్లిష్టపరిస్థితుల్లో పుతిన్ విచక్షణ కోల్పోయి ఉక్రెయిన్ యుద్ధానికి త్వరగా ముగింపు పలకాలని అణ్వాయుధాలని ప్రయోగిస్తే ప్రపంచ మొత్తం తీవ్రమైన నష్టాన్ని చవిచూడాల్సి వస్తుంది. ఇప్పటికే రెండు ప్రపంచ యుద్ధాల అనుభవాలను చవిచూసిన ఈప్రపంచం మూడో ప్రపంచయుద్ధాన్ని భరించే స్థితిలో లేదు.

-సాకే మాధవ, సిద్దన్నగారిపల్లి, సత్యసాయిజిల్లా

### రైలుభద్రతపై దృష్టిసారించాలి

**రైలుభద్రతపై** ప్రభుత్వం తగినశ్రద్ధ చూపడం లేదని రైల్వేఉద్యోగులసంఘాలు నిరసనలకు దిగుతున్నాయి. ఇటీవల కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌కు జరిగిన ఘోర ప్రమాదం తర్వాత ప్రమాదానికి కారణాలను విశ్లేషించకుండా తూతూ మంత్రం చందాన దర్యాప్తు జరపడం వలన ఎటువంటి ప్రయోజనం ఉండబోదు. రైల్వేశాఖ భద్రతకోసం ప్రయాణీకులనుండి ప్రత్యేక సెస్ వసూలుచేస్తున్నా భద్రత మెరుగుపరచడం లేదని ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నాయి. రైల్వేభద్రతను మెరుగుపరచడానికి రానున్న కొన్నేళ్లలో ఒక లక్ష కోట్లు ఖర్చు చేయాలి. రెండు రైళ్లఢీ కొనడాన్ని నివారించడానికి రైళ్లలో 'కవాచ్' అనే యాంటీ కొలిషన్ పద్ధతిఏర్పాటుచేసినట్లు రైల్వేమంత్రిత్వశాఖప్రచారం చేస్తోంది. దేశంలోని 97శాతం రైళ్లలో ఇది ఇంకా అమలు చేయలేదు.

-సి.సాయిరుత్విక్, నల్గొండ

### స్పీడు బ్రేకర్ల ఎత్తు తగ్గించాలి

రాష్ట్రంలో ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాలలో విద్యాలయాలు, దేవాలయాలు, మార్కెటింగ్, రవాణా సౌకర్యాలు వివిధ ప్రదేశాలలో నిర్మించే స్పీడ్‌బ్రేకర్లు చాలాఎత్తుగా ఒక కట్టలాగా నిర్మించడం వలన వాహనాలకు తగలడం ద్వారా వాహనాలు మరమ్మతులకు డబ్బులు ఖర్చు చేయవలసి వస్తుంది. కనుక రవాణా శాఖ స్థానిక సంస్థలుస్పీడ్‌బ్రేకర్ల ఎత్తును తగ్గించాలి. వాహనాల యజమానులకు ప్రమాదాలు జరగకుండా చూడాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# తృణధాన్యాల సాగుపై దృష్టి సారించాలి

**భారతదేశం 170 లక్షల టన్నుల కంటే ఎక్కువ తృణధాన్యాలు ఉత్పత్తిచేసే ప్రపంచ కేంద్రంగా మార్చడానికి ప్రణాళికలు రూపొందించాలి. ఆసియాలో ఉత్పత్తి చేయబడిన మిల్లెట్లు అగ్రగామిగా నిలువడానికి కృషి చేయాలి. ఇవి దాదాపు 131 దేశాలలో సాగవుతున్నాయి. ఆసియా, ఆఫ్రికాలో సుమారు 60 కోట్ల మందికి సాంప్రదాయ ఆహారం తృణధాన్యాలే. ఇంత గొప్ప మేలు కలిగించే చిరుధాన్యాల సాగు కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితమయింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో రైతులకు సరైన విత్తనం ఇవ్వడంలేదు. విత్తనం అందుబాటులో లేక రైతులు సుదూర ప్రాంతాల నుండి తెచ్చుకుంటున్నారు. రైతు భరోసా కేంద్రాలు, రైతు వేదికల్లో తృణధాన్యాలు దొరకడం లేదు.**

**డా.ఎం. సురేష్‌బాబు**

ఆకలేస్తే అన్నం తినడం లేదా ఫాస్ట్‌ఫుడ్ తినడం, దాహమేస్తే కూల్‌డ్రింక్ తాగడం అలవాటు చేసుకున్న ప్రజలకు ఏమి తింటున్నాం, ఏమి తాగుతున్నామన్న సోయి లేకుండాపోయింది. అన్నం ఆరోగ్యానికి మేలు చేస్తుందా అంటే అదీ లేదు. లేనిపోని సమస్యలు తప్ప.ఆరోగ్యసమస్యలు వస్తున్నా అన్నాన్నే తింటున్నాం.చిన్నప్పటి నుంచి అలవాటు అయింది కదా. మన తల్లిదండ్రులు మనకు అన్నం తినడమే నేర్పించారు. తృణధాన్యాలు తినడం నేర్పించలేదు. అందుకే అన్నం తప్పించి ఇంకో తిండి తెలియని బతుకులు మనవి. ఇప్పుడిప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే ఏం తినాలి? ఏం తినకూడదు? ఎప్పుడు తినాలి? ఎప్పుడు తినకూడదు అన్న విషయాన్ని తెలుసుకుంటున్నారు. డాక్టర్లు కూడా ఆరోగ్యంగా ఉండలాంటే తృణధాన్యాలను తినాలంటూ సూచిస్తున్నారు. మన పూర్వీకులు చిరుధాన్యాలను తిని బతికినవాళ్లే. మనమే అన్నం తిని బతుకుతున్నాం. అనారోగ్యానికి గురువుతున్నాం. మన తాతలు, ముత్తాతలు చిరుధాన్యాలను తిన్నారు కాబట్టే వందేళ్లు సంతోషంగా బతికారు. ఇప్పుడు అవి తినడం లేదు కాబట్టి ముప్పైఏళ్లకు బిపి, షుగర్, మధుమేహం, కేన్సర్ కొన్ని తెచ్చుకుంటున్నారు. జొన్నలు, సజ్జలు, కొర్రలు, రాగులు, సామలు, అరికెలు, ఊదలు, అవిసెలు వీటిని తృణధాన్యాలు అంటారు. వీటన్నింటిలో ఉండే పోషకాలు కాల్షియం, ప్రోటీన్లు, పీచు పదార్థాలు, యాంటీ ఆక్సిడెంట్లు, మనిషికి వచ్చే రకరకాల లైఫ్‌స్టైల్ రోగాలను రానివ్వవు. ప్రతిరోజు చిరుధాన్యాలు తినడం అలవాటు చేసుకుంటే రోగాలను దూరం చేసినవారవుతారు. ముఖ్యంగా గుండెజబ్బులు, డయాబెటిస్, ఊబకాయం, నరాల బలహీనత, కీళ్ల నొప్పులు, రక్తస్రావం వంటి సమస్యలతో బాధపడుతున్న వాళ్లు తృణధాన్యాలు తింటే వాళ్లకు ఆ సమస్యలు తీరుతాయి. అందుకే ఇప్పుడు చిరుధాన్యాలకు మార్కెట్ మంచి గిరాకీ ఉంది. మిల్లెట్‌లు మానవులు పండించే తొలి పంటలలో ఒకటి. వాతావరణ మార్పు ఆహార లభ్యత ఎలా ప్రభావితం చేస్తుందో ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. తృణధాన్యాలు ప్రపంచ ఉద్యమం. ఆహార భద్రత దిశలో ఒక ముఖ్యమైన ముందడుగు. చిరుధాన్యాలు సులభంగా పెరగగలవు, వాతావరణాన్ని, కరవును తట్టుకోగలవు. మిల్లెట్లు సమతుల్య పోషకాహారం. సహజ వ్యవసాయ విధానాలకు అనుగుణంగా తక్కువ నీరు అవసరం. మిల్లెట్స్ పండించడం రైతులకు, సమాజానికి అలాగే వాతావరణానికి ఎంతో మేలు చేకూరుస్తుంది. వాస్తవానికి తృణధాన్యాల వినియోగం గత పది సంవత్సరాలుగా దారుణంగా పడిపోయింది. ఒకప్పుడు దక్షిణాది రాష్ట్రాలు, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌ల్లో రాగులు, కొర్రలు, సజ్జలు, జొన్నలు ఆహారంగా ఉండేది. పది సంవత్సరాల కిందట 8.6 లక్షల హెక్టార్లలో తృణధాన్యాలు పండించేవారు. ఇప్పుడు కేవలం 1.86 లక్షల హెక్టార్లకు పరిమితమయింది. ఫార్మర్స్ ఇంట్రెస్ట్ గ్రూప్ అలాగే రాష్ట్రాల మిల్లెట్ బోర్డులు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యారు. దేశంలో రెండు విడతలుగా 25 కోట్ల సాయిల్ హెల్త్‌కార్డ్స్ ఇచ్చామని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నా రైతులకు ఎంత మేరకు ఉపయోగపడుతుందో తెలు



స్తూనే ఉంది. గత నాలుగు సంవత్సరాలుగా ఒక్కటంటే ఒక్క భూసార పరీక్షా చేపట్టని రాష్ట్రాలు ఉన్నాయి. చాలా రాష్ట్రాల్లో సేంద్రియ కర్బనం పూర్తిగా తగ్గింది. జాతీయ మట్టి సర్వే భూ వినియోగ ప్రణాళిక సంస్థ వారు స్థానిక సాగు భూములు తీరుతెన్నులు, వాతావరణ పరిస్థితులను బట్టి ఏయే పంటలు సాగు చేసుకుంటే ఫలితం బాగుంటుందని సూచనలు ఇస్తున్నారు. ఈ మధ్య వారు ప్రచురించిన నివేదికల్లో తెలుగు రాష్ట్రాల్లోని భూముల్లో సేంద్రియ కర్బనం అడుగంటిందని, ఇప్పటికైనా ప్రభుత్వం రైతులు జాగ్రత్తపడి సేంద్రియ కర్బనాన్ని కనీసం 0.7 కైనా పెంచుకోకపోతే భూములు సాగుయోగ్యం కాకుండాపోతాయని హెచ్చరించారు. భూమిని నమ్ముకోవడం అంటే పంట భూములు ప్రకృతి, సేంద్రియ వ్యవసాయం చేస్తూ సేంద్రియ కర్బనాన్ని పెంపొందించుకోవడం. భూమి ఆరోగ్యానికి సేంద్రియ కర్బనం ఒక ముఖ్యసూచిక. మన భూముల్లో 0.5 శాతం కన్నా సేంద్రియ కర్బనాన్ని పెంపొందించడం కష్టసాధ్యమని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అయితే రసాయనిక ఎరువులకు పూర్తిగా స్వస్తి పలికి ప్రకృతి, సేంద్రియ వ్యవసాయ పద్ధతులు ఆచరిస్తున్న కొందరు రైతులు మాత్రం 2.0 శాతం వరకు పెంచుకోవడం సాధ్యమేనని నిరూపిస్తున్నారు. తక్కువ ఖర్చుతో స్వల్పకాలంలో సేంద్రియ కర్బనాన్ని పెంచుకునే అనేక మార్గాలున్నాయని సూచిస్తున్నారు. శ్రమ తక్కువ ఫలితం ఎక్కువగా ఉండాలని రైతులు భయంకరమైన గడ్డి మందుల వినియోగం చేపడుతున్నారు. కలుపు మొక్కల నివారణకు కూలీలు దొరకడం కష్టసాధ్యం. అలాగే దొరికినా ఎక్కువ కూలీ అడగడంతో గిట్టుబాటుకాక సంవత్సరం వరకు కలుపు రాకుండా ఉండడానికి గడ్డి,తుంగ, పార్థీనియం, పూలగడ్డి, గారభ తదితర నివారణ ప్రత్యామ్నాయం లేక భూమి నిస్సారమైనా పర్వాలేదు బాగుపడతామనే మూర్ఖపు పట్టుదలలో రైతులు ఉన్నారు. భూమిపై ఆహార వైవిధ్యం అవశ్యకతను, పౌష్టికాహారలోపం గురించి నిరంతరం చెబుతున్న ఆహార శాస్త్రవేత్తల హెచ్చరికలను సలహాలను ప్రభుత్వం తుంగలో తొక్కింది. వ్యవసాయం ఏకపంటగా మారితే మన ఆరోగ్యం దెబ్బతింటుంది. ఆహార వైవిధ్యాన్ని పెంచడానికి తృణధాన్యాలు మంచి మార్గమని సూచించినా ప్రయోజనం లేదు. రైతులకు ప్రోత్సాహకాలు అలాగే మంచి విత్తనం, కనీస మద్దతు ధర కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయింది. తృణధాన్యాల సాగు వల్ల సాగుదారులకు భూమి సారవంతమవుతుంది. అలాగే పర్యావరణానికి ప్రయోజనం చేకూరుస్తుంది.ఎందుకంటే వాటికి తక్కువ నీరు అవసరం. సహజ వ్యవసాయ విధానాలకు అనుకూలంగా ఉంటుంది.వ్యవసాయం ఏకపంటగా మారితే అది మన ఆరోగ్యం, మన భూముల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. భారతదేశం 170 లక్షల టన్నుల కంటే ఎక్కువ తృణధాన్యాలు ఉత్పత్తిచేసి ప్రపంచ కేంద్రంగా మార్చడానికి ప్రణాళికలు రూపొందించాలి. ఆసియాలో ఉత్పత్తి చేయబడిన మిల్లెట్లు అగ్రగామిగా నిలువడానికి కృషి చేయాలి. ఇవి దాదాపు 131 దేశాలలో సాగవుతున్నాయి. ఆసియా, ఆఫ్రికాలో సుమారు 60 కోట్ల మందికి సాంప్రదాయ ఆహారం తృణధాన్యాలే. ఇంత గొప్ప మేలు కలిగించే చిరుధాన్యాల సాగు కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితమయింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో రైతులకు సరైన విత్తనం ఇవ్వడంలేదు. విత్తనం అందుబాటులో లేక రైతులు సుదూర ప్రాంతాల నుండి తెచ్చుకుంటున్నారు. రైతు భరోసా కేంద్రాలు, రైతు వేదికల్లో తృణధాన్యాలు దొరకడం లేదు. మిల్లెట్స్ సంవత్సరం సురక్షితమైన, స్థిరమైన, ఆరోగ్యకరమైన భవిష్యత్తు దిశగా సామూహిక ఉద్యమాన్ని ప్రారంభించాలని పౌర సమాజం, ప్రభుత్వం ఆకాంక్షించాలి. ●

# ఉపాధ్యాయుల ప్రమోషన్లు ఎండమావేనా?

**జి. తిరుపతి రెడ్డి**

అందరికీ ఒకే రకమైన విద్య, నాణ్యమైన విద్య ప్రభుత్వరంగంలోనే కేజి నుండి పీజీ వరకు ఉచితంగా అందిస్తామంటే ఉద్యమకాలంలో ఎగిరి గంతేశారు. మన రాష్ట్రం మనకు వస్తే విద్య అందరికీ ఒకేరకంగా అందుతుందని ఆశపడ్డారు. కానీ వచ్చాక చూస్తే ఆ మాటలన్నీ నీటి ముటలని నిరూపితమవుతున్నది. ప్రతి సంవత్సరం విద్యారంగానికి బడ్జెట్‌ను తగ్గిస్తూ వస్తున్నారు. అన్ని వర్గాల పిల్లలకు ఒకే రకమైన విద్య అందించే బదులు కులాల వారీగా, మతాల వారీగా, గురుకులాలను ఏర్పాటు చేసి ఇదే మేము అందించే విద్య అని చెప్తున్నారు. అప్పటికే నడుస్తున్న ప్రభుత్వ పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో నడిచే వేలాది పాఠశాలలను గాలికి వదిలేశారు. ఆయా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించక పోగా, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయకపోవడం వలన పేదల పాఠశాలలు నిర్లక్ష్యానికి గురయ్యాయి. వేలాది టీచర్‌పోస్టులు ఖాళీలుగా ఉన్నాయి. సబ్జెక్టు టీచర్లు లేక పాఠశాలలు ఇబ్బందులకు గురవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అర్హత కలిగిన చాలా మంది ఉపాధ్యాయులు పదోన్నతి రాక నిరాశకుగురువుతున్నారు. రాష్ట్రంలో 33 డిపార్ట్‌మెంట్లకు శాఖల వారీగా రెగ్యులర్‌గా ప్రమోషన్స్ ఇస్తున్నారు. ఎనిమిది సంవత్సరాలుగా ప్రమోషన్లు పొందని శాఖ ఏదైనా ఉందంటే అది విద్యాశాఖ మాత్రమే. ప్రస్తుతం హైకోర్టులో కేవలం బదలీలపై స్టే కొనసాగుతున్నది. ప్రభుత్వం అనుకుంటే ప్రమోషన్ల ప్రక్రియ చేపట్టవచ్చు. విద్యాశాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్యం, పాలకులు పట్టించుకోకపోవడం వలన ఉపాధ్యాయులు ప్రమోషన్లు అందని ద్రాక్ష అయ్యాయి. చాలా మంది ఉపాధ్యాయులు నియామకమైన పోస్టుల్లోనే 20 నుండి 30 సంవత్సరాలుగా సర్వీస్ చేసి అదే పోస్టులో రిటైర్డ్ కావడం బాధాకరం. ఇప్పటికే అర్హతలు ఉండి, ఖాళీ పోస్టులు ఉండి ప్రమోషన్ పొందకుండా వందలాది మంది టీచర్లు రిటైర్ అయ్యారు. వారు ఎంతో మనోవేదనకు గురవుతున్నారు. కొత్త రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యం కోసం, ప్రజలకు పాలన అందుబాటు కోసం 2016లో జిల్లాలు ఏర్పాటు చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని ఆశపడ్డారు. కానీ వారి ఆశలు అడియాశలే అవుతున్నాయి. అన్ని డిపార్ట్‌మెంట్లకు



ఉన్నతాధికారుల పోస్టులను మంజూరు చేసిన ప్రభుత్వం విద్యాశాఖను మాత్రం విస్మరించింది. నూతనంగా 23 కొత్త జిల్లాలు ఏర్పాటు చేసి వాటికి జిల్లా విద్యాశాఖ అధికారి పోస్టులను మంజూరు చేయలేదు. అంతా ఇంచార్జీలతోని నడిపిస్తున్నారు. ఎస్‌సిఆర్‌టి ప్రొఫెసర్లను, డైట్ లెక్చరర్స్, అసిస్టెంట్ డైరెక్టర్‌లకు అదనపు బాధ్యతలు అప్పగించింది. దీనితో పర్యవేక్షణ లోపం వలన విద్యాశాఖ సరైన పద్ధతిలో నడవడం లేదు. రాష్ట్రంలో సుమారు 528 మండల విద్యాధికారుల పోస్టులు ఉంటే 21 మంది మాత్రమే పనిచేస్తున్నారు. నాలుగువేలకుపైగా ఉన్న ప్రధానోపాధ్యాయ పోస్టుల్లో 1900 ఖాళీలుగా ఉన్నాయి.మూడు దశాబ్దాలుగా ఉమ్మడి సర్వీస్ రూల్స్‌ను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వలన 90శాతం ఎంఈఓ పోస్టులు,92శాతం లెక్చరర్ పోస్టులు,వందలాదిగా డిప్యూటీ డివో పోస్టులు ఖాళీగా ఉండటం మూలంగా పర్యవేక్షణ అధికారులు లేని కారణంగా విద్యారంగం తీవ్రంగా నష్టపోతున్నది. 'ఉమ్మడి రాష్ట్రంలో కొన్ని రోజులు నెల వారీగా ప్రమోషన్లు, కొన్ని సంవత్సరాలు, సంవత్సరం కౌన్సెలింగ్ నిర్వహించి ప్రమోషన్స్ చేపట్టి ఉపాధ్యాయులకు మేలు చేసేవారు. నేడు రాష్ట్రంలో ప్రతిసంవత్సరం ప్రమోషన్స్ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. ఈ విషయంపై ప్రభుత్వం దృష్టి పెట్టకపోవడం శోచనీయం. 2015న ఒకసారి మాత్రమే ఉపాధ్యాయులు ప్రమోషన్ పొందారు.ఎనిమిది సంవత్సరాలుగా ప్రమోషన్ల ప్రక్రియ జరగకపోవడంతో ఉపాధ్యాయవర్గం తీవ్ర నిరాశకు లోనవుతున్నది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కోర్టులో ఉన్న కేసుల్ని ఎత్తివేయించి వెంటనే ప్రమోషన్లు, బదలీలు చేపట్టాల్సిన అవశ్యకత ఉన్నది. ప్రభుత్వం వెంటనే చొరవ చూపి హైకోర్టులో ఉన్న కేసుపై సరైన నిర్ణయం తీసుకొని ప్రమోషన్లు కల్పిస్తే విద్యారంగానికి మేలు జరుగుతుంది. అధికారులు ప్రమోషన్లను ఆర్థిక అంశంగా చూడకుండా విద్యాభివృద్ధిగా చూడాల్సిన బాధ్యత ఉంది. ప్రతి పాఠశాలలో ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేస్తే విద్యావ్యవస్థ పటిష్టమవుతుంది.ఈ అంశాన్ని అధికారులు గ్రహించాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యల పరిష్కారం కోసం ఐక్య డిమాండ్‌తో ఉద్యమించాల్సిన అవసరం ఉంది. గతంలో మంజూరు అయిన పండిట్ పోస్టులను, పదివేలకుపైగా హెచ్‌ఎం పోస్టులుగా అప్‌గ్రేడ్ చేసిన పోస్టులను పాఠశాలలకు కేటాయించి ప్రమోషన్ల ద్వారా భర్తీచేయాలి. ప్రమోషన్లు ఇవ్వాల్సిన బాధ్యత ఎమ్మెల్సీలపై ఉంది. ●

# మూడో ఆర్థికశక్తిని ఓడించడం మావోలకు సాధ్యమా?



**పుప్పల నరసింహం**
**సీనియర్ జర్నలిస్టు**

ప్రపంచ కదలికల దిశగా కాలుకదిపితే ఎంతో కొంత ఫలితం కనిపిస్తుంది. అలాగాక సుడిగాలికి ఎదురెళతాం, కెరటాలకు బలమైన అలలకు అడ్డు నిలుస్తాం అంటే విషాదం మిగులుతుంది. ప్రజాస్వామ్య యుగంలో వ్యక్తిగతంగా ఎలాంటి విషాదాలను ఆహ్వానించినా అది వారి ఇష్టం. కాని సామూహికంగా పార్టీ పేర ప్రజల్ని అలా విషాదంవైపు పునః నడిపించడం క్షమించరాని నేరం. భారతదేశ మావోయిస్టులు దీనికి పాల్పడుతున్నారు. పైగా తాము ప్రజల పక్షాన పనిచేసే వారమని చెబుతున్నారు. ఇది పూర్తిగా విడ్డూరం, నయవంచనగాక ఏమవుతుంది? తాజాగా జూన్ 28న ఛత్తీస్‌గఢ్, సుక్మాజిల్లా తాడిమెట్ల గ్రామ ఉపసర్పంచ్ మాడ్విగంగను మరొరిని హతమార్చారు. అంతకు పదిరోజుల ముందు ఆమెను మరికొందరిని మావోయిస్టులు కిడ్నాప్ చేసి తమ చేరలో బంధించి పోలీసులకు ఇన్ఫార్మర్లుగా వ్యవహరిస్తున్నారంటూ చితకబాదారు. చిత్రహింసకు గురిచేశారు. చివరికి కాల్చి చంపారు. ఇలా చేయడం ఇది తొలిసారి కాదు. బహుశ చివరిసారి కూడా కాకపోవచ్చు. మరలాంటప్పుడు మావోయిస్టు పార్టీ ప్రజల పార్టీ అని ఎలా చెప్పుకుంటారు? ఇది కోటి రూకల ప్రశ్న! ఆదివాసీల హక్కులు, మానవ హక్కులు రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, ప్రజాస్వామ్యం ప్రజల సాధికారత గూర్చి గొప్పగా గట్టిగా మాట్లాడే మావోయిస్టులు ఆచరణ అంతా కంగాళీగా కనిపిస్తోంది.ఇన్ని దారుణాలు, దాష్టీకం ప్రజల రక్తం కాల్వలై పారడం ఎలా సమర్థనీయమవుతుంది? అదే రోజు ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ములుగు జిల్లా మంగపేట మండలం, కోమటిపల్లిలో ఐదుగురు మావోయిస్టులు మిలీషియా ముఠా సభ్యులను పోలీసులు అరెస్టు చేశారు. వీరివద్ద పెద్ద మొత్తంలో ఎలక్ట్రిక్ వైరు బిండళ్లు, బ్యాటరీలు, పేలుడుకు ఉపకరించే ఉపకరణాలతో పాటు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మావోల మార్గదర్శనంలో మాటువేసి, పోలీసు గాలింపు బృందాలను హతమార్చేందుకు వీరు కుట్రపన్నారని విచారణలో వెల్లడైనట్టు తెలుస్తోంది. ఓవైపు భారతదేశం ప్రపంచంలో అతిపెద్ద ఐదవ ఆర్థిక వ్యవస్థ నుంచి మూడవ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందుతుండగా, సంపద సృష్టి ఇబ్బడిముబ్బడిగా పెరుగుతూ, ప్రపంచంలో ఏదేశం సాధించని వృద్ధిరేటును సాధిస్తూ అత్యంత ప్రభావశీల దేశంగా ప్రకాశిస్తున్న వేళ ఇలాంటి సాయుధ చర్యలకు అంతర్యుద్ధ ఆలోచనలకు మాన్యత ఉంటుందా? దశాబ్దం క్రితం ప్రపంచంలో పదవ ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ వర్తమానంలో మూడవ శక్తివంతమైన దేశంగా ఎదగడమంటే దేశ ప్రజలు ఎదుగుతున్నారనే కదా అర్థం? ఈ వృద్ధికి ప్రగతికి పెడర్థాలు తీసి



ప్రజలు దగాకు గురవుతున్నారని తమకు అనుకూల సిద్ధాంతాలు వల్లె వేస్తే ఏమిటి ప్రయోజనం? ప్రజాస్వామ్యయుగం లక్షణాన్ని గమనించకుండా, వర్తమాన సాంకేతిక పరిజ్ఞానం, సంపద సృష్టి, ప్రక్రియ మారిందన్న మాటను లక్ష్యపెట్టకుండా కమ్యూనిస్టు నియంతృత్వాన్ని నెలకొల్పుతాం, అందుకే తమ సాయుధ పోరాటమని పేర్కొనడం పసలేని వాదం. దాంతో అజేయమైన ఈ ఆర్థిక శక్తిని ఓడించడం మావోయిస్టులకు సాధ్యమా? ఏ సిద్ధాంతమైనా ప్రజలు కేంద్రకంగా ఉంటేనే పరిఢవిల్లుతుంది. అలాగాక దాదాపు రెండువందల ఏళ్ల క్రితపు మార్క్స్ సిద్ధాంతాలకు ప్రాదిప్రతిష్ట చేస్తామని సాయుధ పోరాటానికి పూనుకుంటే అందులో ఏమైన దార్శనికత, ఆధునికత కనిపిస్తోందా? శూన్యం. మరలాంటప్పుడు ఇన్ని దశాబ్దాలుగా దండకారణ్యంలో, దానిచుట్టూ మారణకాండ సృష్టించడంలో వివేకం కనిపిస్తోందా?అవివేకం తప్ప! కమ్యూనిస్టు దేశం చైనా స్వభావమేమిటో ప్రపంచమంతా గమనిస్తోంది. చిన్న చిన్న దేశాలకు అప్పులిచ్చి కాబూలీవాలాలా వ్యవహరిస్తున్న వైనం స్పష్టంగా కనిపిస్తోంది. విస్తరణ కాదు, సామ్రాజ్యవాదం పోకడలతో ప్రపంచాన్ని ఓ పట్టు పట్టేందుకు సిద్ధమవుతుంది. ఈ స్వభావాన్ని సిద్ధాంతాన్ని ఆదేశ నాయకుడు మావోను, ఆయన నుడివిన సూక్తులను వల్లిస్తూ వాటిని ఆదర్శంగా భావించడం, భారత మావోయిస్టుల దౌర్భాగ్యం తప్ప మరొకటి ఎలా అవుతుంది? తొలి పారిశ్రామిక విప్లవ కాలం నాటి సిద్ధాంతాలనే ఇంకా పట్టుకుని వేలాడితే ఒరిగేది ఏమిటి? వెనుకబాటుతనం తప్ప! మరి ప్రజలెవరూ వెనుకబాటుతనాన్ని కోరుకోవడం లేదు. ఆశించడమూ లేదు. మరి మావోయిస్టులు చర్యలు, చేష్టలు, మాటలు ఎలా ప్రాసంగికమవుతాయి. గత ఆరు దశాబ్దాలుగా శిలాజ రూపంలో అదే సాయుధ మార్గాన్ని నమ్ముకుని మందుతుపాకులు, మరతుపాకులు పేలిస్తే మిగిలింది సమాధులు, బూడిద కుప్పలు, కళేబరాలు మాత్రమే. ఇది కాదుకదా రాజకీయ పార్టీ లక్ష్యం. ఇది కాదు కదా ప్రజల మేలుకోరే మేధావుల ఆకాంక్ష. మరి జరుగుతున్నదేమిటి? ఇంకెప్పుడు ఆత్మవిమర్శకు, ఆత్మపరిశీలనకు పెద్దపీటవేసి ప్రజల నిజమైన సాధికారత, జ్ఞాన ఉన్నతీకరణకు పాటుపడతారు? ప్రపంచం 5జి, 6జి టెక్నాలజీ సెమీకండక్టర్లు, స్మార్ట్‌ఫోన్, చాట్ జిపిటి మాధ్యమంలో మాట్లాడుతూ ఉంటే ఈ సాంకేతిక విజ్ఞాన విప్లవ వెల్లువకు ఎదురు నిలిచి ఎర్రజెండా భుజంపై మోస్తూ దండకారణ్యం కీకారణ్యాలు దాటి ఢిల్లీ ఎర్రకోటపై అరుణపతాకం ఎగురవేస్తాం అని పదేపదే చెప్పడమంటే అది తుపాకి రాముని మాటల్ని తలపిస్తుందే తప్ప మరొకటి కాదు. మొత్తం మానవ జీవన విధానం విప్లవీకరించబడింది. సాంకేతికత ఆరవ ప్రాణంగా ఆక్సిజన్‌గా మారినవేళ సంపద సృష్టి విధి విధానాలు సంపూర్ణంగా మారిన తరుణంలో సెమీకండక్టర్లు ఇరుసుగా ప్రపంచం పరిభ్రమిస్తున్న సమయంలో శ్రమ సిద్ధాంతం అదనపు విలువ అన్న మాటల మాటున మావోయిస్టులు చెబుతున్న ఏ ఒక్క అభిప్రాయానికి ఆలోచనకు ప్రాసంగికత కనిపించడం లేదు. ఆ ఉక్రోషంతో, అపజయాలు, మాటచెల్లుబాటుగాని ఆక్రోషంతో దేశాన్ని పీనుగుల పెంటగా మార్చడం భావ్యంకాదు. ఈదేశం ప్రజలది, కొత్త తరానిది. 'మిలినియల్స్'గా పిలుస్తున్న వర్తమాన యువతది. వారు ఎటువైపు నడక సాగిస్తున్నారో, ఏ విద్యను అభ్యసిస్తున్నారో, వేటిని ఆవిష్కరిస్తున్నారో చూస్తూ వింటూ కూడా ఇలా 'తుపాకి గొట్టం' ద్వారానే రాజ్యాధికారం అని నినదించడం నిష్ప్రయోజనం, నిష్ఫలం. ●

గుంటూరు వార్త





# టీడీపీ మైనార్టీ నేత అన్వర్‌బాషా అరెస్ట్



మాచర్ల, జూన్ 29 ప్రభాతవార్త: తెల్లారితే ముస్లింలకు పవిత్రమైన బక్రీదు పర్వదినం.. అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడ్డారు.. టీడీపీ ముస్లిం మైనార్టీ నేత అన్వర్‌బాషాను బలవంతంగా ఇంటి నుంచి బయటకు తీసుకొచ్చి ప్రైవేటే వాహనం ఎక్కించారు.. మాచర్ల బస్టాండ్ సెంటర్‌కు చేరుకున్నాక అక్కడి నుంచి పోలీస్‌వాహనంలో కారంపూడి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. టీడీపీలో క్రియాశీలకంగా ఉన్నందున అన్వర్‌బాషాను అక్రమంగా తీసుకెళ్లారని టీడీపీ నేతలు ఆరోపించారు. అధికార పార్టీ నేతలు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గురువారం సాయంత్రం అన్వర్‌బాషాను పోలీసులు మాచర్ల పట్టణంలోని నెహ్రూనగర్‌లో గల మేజిస్ట్రేట్ ఇంటి వద్దకు చేరుకొని మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు.

**నాకు సంబంధం లేని కేసులో ఇరికించారు: అన్వర్‌బాషా**

వారం రోజుల క్రితం కారంపూడి పట్టణంలో టీడీపీ, వైసీపీ నేతల మధ్య జరిగిన కేసులో తనను అక్రమంగా 13వ నిందితునిగా చేర్చారని, తనకు ఎటువంటి సంబంధం లేని కేసులో అక్రమంగా ఇరికించారని అన్వర్‌బాషా అన్నారు. మేజిస్ట్రేట్ ఇంటి నుంచి బయటకు వచ్చిన అన్వర్‌బాషా విలేకరులతో మాట్లాడారు. బుధవారం సమావేశంలో సినిమా చూపిస్తా అంటే మాచర్లను అభివృద్ధి చేసి చూపిస్తారేమో అనుకున్నానని, అమాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారని ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఉద్దేశించి అన్నారు. త్వరలోనే పల్నాడు ప్రజలు నీకు సినిమా చూపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అమాయక ప్రజలు ఉసురుపోసుకొని ఎంతకాలం బతుకుతారు.. ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసు నమోదు చేయాలి : ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్



గుంటూరు క్రైమ్ జూన్ 29, ప్రభాతవార్త : గుంటూరు జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ ఆదేశాలతో పోలీసు అధికారులు,సిబ్బంది జిల్లా వ్యాప్తంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే 4836మందిపై 4564కేసులు నమోదు చేశారు.అలా బహిరంగంగా మద్యం సేవించే వారిపై టౌన్ న్యూసెన్స్ చట్టం ప్రకారం,ఐపిసి సెక్షన్ల క్రింద కేసులునమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.గతకొన్ని రోజులుగా జిల్లా వ్యాప్తంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న 4836మందిపై 4564కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫిజ్ తెలిపారు.గత కొన్ని రోజులుగా గుంటూరు జిల్లా వ్యాప్తంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యంసేవించే వారిపై కేసులునమోదు చేయడం వల్ల జిల్లాలో క్రైమ్ రేట్ తగ్గిందని,రోడ్డు ప్రమాదాల కేసులు కూడా నివారణ,నియంత్రం జరిగిందని,మద్యం సేవించడం వల్ల కుటుంబంలో మనస్పర్ధలు తలెత్తే అవకాశముందని,ఆర్థికంగా వెనుకబడి పోతారని అందువల్ల మద్యం సేవించడం వల్ల దుష్పరిణామలు జరుగుతాయని జిల్లా ఎస్పీ తెలిపారు.అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా బహిరంగంగం మద్యం సేవించే పలు ప్రాంతాల్లో పర్యటించి వారిపై టౌన్ న్యూసెన్స్ యాక్టు తోపాటు ఐసిపి సెక్షన్లక్రింద కేసులునమోదు చేయాలని అధికారులను జిల్లా ఎప్పీ ఆదేశించారు.

## పార్టీ ఆశయాలను ముస్లీం, మైనార్టీల దరికి చేర్చాలి: అచ్చెన్నాయుడు



గుంటూరు, జూన్ 29, ప్రభాతవార్త ప్రతినిధి: తెదేపా ఆశయాలను, అధికారంలోకి అందించబోయే సంక్షేమ పథకాలను ముస్లిం మైనారిటీ వర్గాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని ఎపి తెదేపా అధ్యక్షుడు అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు. బక్రీద్ పండుగ సందర్భంగా గురువారం ఇక్కడి పార్టీ కార్యాలయంలో గుంటూరు తూర్పు తెదేపా ఇన్‌చార్జి, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి నసీర్‌కు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు గుడిపాటి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఆప్కో షోరూమ్‌ను సందర్శించిన చైర్మన్ గంజి చిరంజీవి



మంగళగిరి, జూన్ 29, ప్రభాతవార్త : కరూ ్నలులోని తుంగభద్ర ఆప్కో మెగా షోరూమ్‌ని ఆప్కో చైర్మన్,వైసీపీ రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు గంజి చిరంజీవి సందర్శించారు.షోరూమ్ యొక్క ఎగుమతి దిగుమతి లావాదేవీలను పరిశీలించారు.నూతనంగా పెట్టిన 30,50,66శాతం డిసౌ ్కంట్ ఆఫర్ల వల్ల సేల్స్ పెరిగాయని మేనేజర్ తెలిపారు.స్టాక్ అయిపోయిన వెంటనే కొత్తస్టాక్ పెట్టాలని డిఎంఓ కి అధికారులకు సూచించారు.కార్యక్రమంలో ఆప్కో డైరెక్టర్స్ యేళ్ళ సుబ్బారాయుడు, వెంకటేశ్వరరావు,డిఎంఓ భారతీ,అధికారులు పాల్గొన్నారు.

## సద్గురు శ్రీ నారాయణ తీర్థ జయంతి మహోత్సవం

గుంటూరు కల్చరల్, జూన్ 29, ప్రభాతవార్త : స్థానిక రవీంద్రనగర్‌లోని శ్రీకంచి కామకోటి పీఠ హరిహర దత్తక్షేత్రం వేదికగా గురువారం సాయంత్రం గాయత్రి మహిళా సంగీత సన్మండలి,శ్రీకంచి కామకోటి పీఠ హరిహర దత్తక్షేత్రం వారి సంయుక్త నిర్వహణలో గురువారం సాయంత్రం సద్గురు శ్రీ నారాయణ తీర్థ జయంతి మహోత్సవాలు విశేషంగా జరిగాయి.ఈ సందర్భంగా నిర్వహించిన సభా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనమండలి సభ్యులు,గుంటూరు లేళ్ళ అప్పిరెడ్డి పాల్గొని కళాకారులను అభినందించారు.కార్యక్రమాలను ముఖ్యఅతిథి లేళ్ళ అప్పిరెడ్డి,కంచి కామకోటి పీఠ హరిహర దత్త క్షేత్రం నిర్వాహకులు చార్టెర్డ్ అకౌంటెంట్ చావలి గణపతి,గాయత్రీ మహిళా సంగీత సన్మండలి ప్రధాన కార్యదర్శి ఎం.వై.శేషురాణి మరియు కార్యవర్గం వారు జ్యోతి ప్రకాశనం చేసి ప్రారంభించారు.అనంతరం తరంగనార్చనలో అనేకమంది స్థానిక కళాకారులు సద్గురు శ్రీనారాయణ తీర్థ తరంగాలను వీనుల విందుగా గానం చేసి అలరించారర.వీరికి వయోలిన్ పై బివిఎస్ఎన్ శ్రీకృష్ణ,పి.జయతి,మృదంగంపై సిహెచ్ సూర్య,చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు.కంచి కామకోటి పీఠ నిర్వాహకులు చావలి గణపతి,గాయత్రీ మహిళా సంగీత సన్మండలి కార్యవర్గం అతిధులును,కళాకారులను సత్కరించారు.

## తెదేపాతోనే ముస్లీం మైనార్టీల అభివృద్ధి

గుంటూరు క్రైమ్, జూన్ 29, ప్రభాతవార్త : గురువారం బక్రీద్ పండుగ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గంలో ముస్లింలను ఆత్మీయంగా డాక్టర్ నిమ్మల శేషయ్య కలిశారు.ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాలుగేళ్ళ వైసీపీ పాలనలో ముస్లీంలకు జరిగిన అన్యాయాలు,అవమానాలు గత ఏ ప్రభుత్వంలో జరగలేదని,ముస్లీం మైనార్టీల అభివృద్ధి సంక్షేమం టిడిపితోనే సాధ్యమని టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ నిమ్మల శేషయ్య అన్నారు.జగన్‌రెడ్డి ముస్లీం లకు చేసిన మోసానికి గుణపాఠం చెపే ్ప సమయం ఆసన్నమైం దన్నారు.వచ్చే ఎన్నికల్లో ముస్లీం మైనార్టీలు తెలుగుదేశం పార్టీ వాగ్ధానాలను ముస్లీం సమాజంలోనికి విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా టిడిపి హాయాంలో ముస్లీంలకు జరిగిన లబ్ధి,వైసీపీ పాలనలో ముస్లీంలకు జరిగిన అన్యాయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని అధికారంలోనికి తీసుకొచే ్చందుకు ముస్లీం మైనార్టీ సెల్ ఒక ఛాలెంజ్‌గా పనిచేయాలన్నారు.వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించడం ద్వారానే ముస్లీం సమాజానికి ఉపయోగమని ఆయన అన్నారు.కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ ముస్లీం సోదరులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# వినుకొండ రామలింగేశ్వరస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

వినుకొండ,జూన్29,ప్రభాతవార్త: తొలిఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని వినుకొండ కొండపై కొలువుదీరిన గంగాపార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే భక్తులు ఘాట్‌రోడ్డు మార్గం ద్వారా కొండపై ఆలయానికి తరలివచ్చారు. పండగ సందర్భంగా స్వామివారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు



నిర్వహించారు. కొండకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది,



అసౌకర్యం కలుగకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు తదితర నేతలు కొండపై స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రజలకు తిరునాళ్ళ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయా పార్టీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అల్పాహార, అన్నదాన స్టాల్స్‌ను ప్రారంభించారు.

**అఖండజ్యోతిని దర్శించుకున్న లక్షల మంది భక్తులు**

తొలిఏకాదశి పండగ సందర్భంగా ప్రతి ఏటా జరిగే వినుకొండ తిరునాళ్ళకు ఎన్నడూ లేనంతగా ఈ ఏడాది జరిగిన తిరునాళ్ళకు జనం పోటెత్తారు. ఘాట్‌రోడ్డు మార్గం ఉండటం, బస్సులు ఏర్పాటు చేయడంతో భక్తులు కొండపైకి చేరుకునేందుకు ఎలాంటి వ్యయప్రయాసలు పడాల్సిన అవసరం లేకపోవడం,



సౌకర్యవంతంగా కొండపైకి వెళ్లేందుకు అవకాశం ఉండటమే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తుంది. లక్షల మంది జనం వచ్చినప్పటికీ పటిష్టమైన ఏర్పాట్లు చేయడంతో ఎలాంటి ఇబ్బంది కలగలేదు. ప్రతిష్టాత్మకంగా తొలిఏకాదశి తిరునాళ్ళ నిర్వహించాలని గట్టి పట్టుదలతో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనా యుడు చేసిన కృషి ప్రసంశనీయం. పూజ్య శ్రీ హిమాలయ గురుదేవులు ఆధ్వర్యంలో నిర్వహించిన అఖండజ్యోతి ప్రజ్వలనంను లక్షల మంది భక్తులు దర్శించుకొని భక్తిపారవశ్యంలో మునిగి తరించారు. కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే బొల్లా, మాజీ ఎమ్మెల్యే మక్కెనలు అఖండజ్యోతిని వెలిగించారు. అఖండజ్యోతిని దర్శించుకోడం ఎంతో ఆనందంగా, అదృష్టంగా భావిస్తున్నామని భక్తజనసందోహం ఆత్మానందభరితులయ్యారు. తిరునాళ్ళలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అదరహో అనేలా అలరించాయి.

## ఒకటే శాఖ....ఒకటే సర్వీసు రూల్స్

గుంటూరు విద్య, జూన్ 29, ప్రభాతవార్త : ఒకటే శాఖ ఒకటే సర్వీస్ రూల్స్ ఎజెండాతో మున్సిపల్ ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసి ప్రభుత్వాన్ని ప్రాతినిధ్యం చేయనున్నట్లు ప్రొగ్రెసివ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు సోమరౌతు శ్రీనివాసరావు తెలిపారు.యునిట్‌గా 1975 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ప్రకారం మున్సిపల్,కార్పొరేషన్ మరియు గ్రేటర్ కార్పొరేషన్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ ఒకే సర్వీసు రూల్స్ విడుదల కొరకు ప్రభుత్వం 2020లో ఫైల్ ప్రాసెస్ చేసిందని తెలిపారు.ప్రభుత్వ వ్యతిరేకులు కొందరు ఈ సర్వీసు రూల్స్ విడుదలను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.గత 2000సంవత్సరం నుంచి ఉపాధ్యాయ నియామకం జిల్లా యూనిట్‌గా జరుగుతోందని, కానీ బదిలీలు,పదోన్నతులు మున్సిపాలిటీలకు ఒక సర్వీసు రూల్స్,కారొ ్పరేషన్లకు,గ్రేటర్ కార్పొరేషన్లకు ప్రత్యేకంగా వేర్వేరు సర్వీసు రూల్స్ ఉండడం అసంబద్ధమని తెలియజేయాల్సి ఉందని తెలిపారు.తద్వారా సర్వీసు రూల్స్ విడుదల కొరకు,ప్రభుత్వ పెద్దలకు,ఉన్నతాధికారులకు ఉద్యోగ ఉపాధ్యాయుల ఆకాంక్షలను తెలియజేయడం కోసం మున్సిపల్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్,ఆంధ్రప్రదేశ్‌తో కలసి పనిచేయాలని ప్రొగ్రెసివ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకుందని వెల్లడించారు.ఒకటే శాఖ, ఒకటే సర్వీసు రూల్ అనే ప్రత్యేక అజెండాతో మున్సిపల్ ఎడ్యుకేషనల్ యూనిఫైడ్ సర్వీసు రూల్స్ విడుదల,మున్సిపల్ మినిస్టీరియల్ యూనిఫైడ్ సర్వీసు రూల్స్ విడుదల కొరకు ప్రభుత్వ పెద్దలకు,మున్సిపల్ మరియు స్కూల్ ఎడ్యుకేషన్ ఆంధ్రప్రదేశ్ ఉన్నతాధికారులకు ప్రాతినిధ్యం చేయాలని ఆంధ్రప్రదేశ్ ముని ్సపల్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.కృష్ణమోహన్‌రావు,సోమరౌతు శ్రీనివాసరావు నిర్ణయించారు.కొని ్న దశాబ్దాలుగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న ఉద్యోగ మరియు ఉపాధ్యాయులకు జరుగుతున్న వివక్షను పెద్దల దృష్టికి తీసుకురావడం కోసం కలసి పనిచేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు.జూలై మొదటి వారంలో ఒకే శాఖ,ఒకే సర్వీసు రూల్స్ కార్యక్రమం నిర్వహిస్తామని,ఈ సందర్భంగా రాష్ట్రంలోని అందరూ మున్సిపల్ ఉద్యోగులు,ఉపాధ్యాయులు కలసి యూనిఫైడ్ సర్వీసు రూల్స్ విడుదల కోసం కార్యచరణలో పాల్గొనాలని తెలియపరుస్తున్నట్లు వెల్లడించారు.ప్రస్తుతం ఈ యూనిఫైడ్ సర్వీసు రూల్స్ విడుదల జరగకపోతే మున్సిపల్ ఏరియాలో పనిచేస్తున్న సచివాలయ ఉద్యోగులు సైతం తమ హక్కులను కోల్పోతారని,కనుక ఉమ్మడి సర్వీసు రూల్స్ వల్ల పదోన్నతులు వేగంగా జరుగుతాయన్నారు.అలాగే బదిలీల్లో ఎక్కువ అవకాశాలువస్తాయని,కనుక మున్సిపల్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు,ఉపాధ్యాయులు మరియు సచివాలయం ఉద్యోగులు అందరూ కలసి ఐక్యంగా యూనిఫైడ్ సర్వీసు రూల్ ్స సాధించుకోవాలని ఎస్.కృష్ణమోహన్ రావు మరియు సోమరౌతు శ్రీనివాసరావు సంయుక్తంగా పిలుపునిచ్చారు.

## తెనాలి తహాశీల్దార్‌కు డిడిటిగా రివర్షన్

తెనాలి,జూన్ 29, ప్రభాత వార్త : తెనాలి తహాశీల్దార్‌గా గత నాలుగు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న రవిబాబును డిప్యూటీ తహాశీల్దార్‌గా రివర్షన్ ఇస్తూ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమీషనర్ సాయిప్రసాద్ ఉత్తర్వులు ఇచ్చారు. 2014లో ప్రకాశం జిల్లా కొత్తపట్నం మండలం తహాశీల్దార్‌గా విధులు నిర్వహించిన రవిబాబు ఆ సమయంలో అల్లూరు, కొత్తపట్నం రెవెన్యూ గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూములు 124.09ఎకరాలను ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చారనే ఆరోపణలపై క్షేత్రస్థాయిలో ప్రభుత్వం సమగ్ర విచారణ చేసి సంబంధిత అధికారి ఇచ్చిన నివేదిక మేరకు ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమీషనర్ సాయిప్రసాద్ నివేదికలోని ఆరు అంశాల్లో ఒకటి తప్ప ఐదు అంశాలు పాక్షింగా నిర్ధారణ అయినట్లు తేలడంతో డిడిటిగా రివర్షన్ చేసినట్లు సమాచారం. ఇందులో ప్రధానంగా రికార్డులు పరిశీలచకుండా క్షేత్రస్థాయి పరిశీలన చేయకుండా వెబ్ ల్యాండ్‌లో ప్రైవేటు వ్యక్తుల పేర్లు నమోదు చేశారని ఆరోపణలు వచ్చాయి. దీనిపై విచారణ అధికారిని నియమించడంతో సమగ్ర విచారణ చేసి ఇచ్చిన నివేదిక ఆధారంగా చర్యలు తీసుకున్నారు. క్షేత్రస్థాయిలో భూములు ఎవరి అనుభవంలో ఉన్నాయన్నది విచారణ చేయకుండా 100.66ఎకరాల భూమిని ప్రైవేటు వ్యక్తుల పేరుతో రికార్డుల్లో నమోదు చేసినట్లు గుర్తించారు. ప్రభుత్వ భూమిని ఒకే కుటుంబంలోని 14మంది పేర్లతో ప్రైవేటు వ్యక్తులకు వెబ్ ల్యాండ్‌లో నమోదు చేశారు. ఈ మేరకు విచారణ అధికారి ఇచ్చిన నివేదిక ఆధారంగా 1991ఏపిసిఎస్ చట్టం ప్రకారం తహాశీల్దార్ రవిబాబును డిప్యూటీ తహాశీల్దార్‌గా రివర్షన్ ఇస్తూ సాయిప్రసాద్ ఈనెల 26న ఉత్తర్వులు ఇచ్చారు.



## తొలిఏకాదశి విశేషార్చనలు

గుంటూరు కల్చరల్, జూన్ 29, ప్రభాతవార్త : స్థానిక మారుతీనగర్‌లోని శ్రీ కంచి కామకోటి పీఠ మారుతీ దేవాలయ ప్రాంగణంలో తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకాలు,సింధూర అలంకారం నిర్వహించి,స్వామివారికి విశేషార్చనలు నిర్వహించారు.సాయంత్రం 6.30గంటలకు శ్రీ శారదా రామలింగేశ్వర భజన సమాజం ద్వారా భక్తి సంకీర్తన నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్ధప్రసాదాలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో కొర్రపాటి రామారావు,తంగిరాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి-పెన్నా నదుల అనుసంధాన ప్రాజెక్టను మూలన పడేశారు

### మాజీమంత్రి ప్రత్తిపాటి

చిలకలూరిపేట,జూన్29,ప్రభాతవార్త: గోదావరి–పెన్నా నదుల అనుసంధాన ప్రాజెక్ట్‌ను మూలన పడేశారు అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. గురువారం పల్నాడుజిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం కొండమోడు గ్రామం వద్దనుంచి టిడిపి భవిష్యత్‌కు గ్యారెంటీ చైతన్యరథయాత్ర 4వ రోజు ప్రారంభమైంది. ఈ సందర్భంగా కొండమోడు గ్రామం వద్ద మాజీమంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి కన్నా లక్ష్మినారాయణ, మాజీమంత్రి ప్రత్తిపాటి, టిడిపి నాయకులకు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. నెమలిపురి వృక్షాంజనేయస్వామి ఆలయంలో టిడిపి నేతలు అందరూ కలిసి ప్రత్యేకపూజలు నిర్వహించారు. నకరికల్లు గ్రామంలో నాయకులు ముగ్గురికి భారీ గజమాలను క్రేన్ సహాయంతో వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నకరికల్లు వద్ద గోదావరి – పెన్నా నదుల అనుసంధాన ప్రాజెక్ట్ పైలాన్ వద్ద సెల్ఫీ ఛాలెంజ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రెడ్డిపాలెం, రాజుపాలెం గ్రామాల మధ్య ఈ నదుల అనుసంధానికి సంబందించి రూ8కోట్ల విలువైన సామాగ్రి వద్ద సెల్ఫీ దిగారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ పట్టిసీమ ద్వారా గోదావరి–కృష్ణ నదులను అనుసంధానం చేసి చంద్రబాబు ఒక చరిత్ర సృష్టించారాని అన్నారు. నదుల అనుసంధానంతో త్రాగు, సాగునీటి కరువు తీరుతుందని అన్నారు. సముద్రంలోకి వృధాగా పోతున్న నీటిని ఆపి సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయవచ్చునని ముందుచూపుతో చంద్రబాబు నదుల అనుసంధాన కార్య క్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. దానిలో బాగంగానే టిడిపి ప్రభుత్వ హయంలో రూ6వేల కోట్ల రూపాయిలతో గోదావరి–పెన్నా నదుల అనుసంధాన ప్రాజెక్ట్‌లకు చంద్రబాబు శంకుస్థాపన చేయటం జరిగిందని అన్నారు. ఈ అనుసంధానం పూర్తియితే నీరు అందని గ్రామాల పొలాలు పూర్తిగా సస్యశ్యామలం అయ్యే బృహత్తర ప్రాజెక్ట్ గోదావరి–పెన్నా నదలు అనుసంధానం చేయాలని టిడిపి లక్ష్యంగా పెట్టుకుంటే జగన్ అధికారంలోకి వచ్చాక మొత్తం నాశనం చేశాడని అన్నారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు నియోజకవర ్గంలోనే ప్రాజెక్ట్ ఉందనే విషయం మరచిపోయారని అన్నారు. కోట్ల విలువైన నదుల అనుసంధాన సామాగ్రి తుప్పు పట్టిపోతుందని అన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే అధికారం జలవనరుల శాఖ మంత్రికి ఏవరిచ్చారని ప్రత్తిపాటి ప్రశ్నించారు. తక్షణమే పైలెట్ ప్రాజెక్ట్ క్రింద పనులు చేపట్టాలని టిడిపి తరుపున ప్రభుత్వాన్ని





డిమాండ్ చేస్తున్నామని ప్రత్తిపాటి తెలిపారు. అమరావతిని సర ్వనాశనం చేయటమే సిఎం జగన్ అజెండా అని రెండు లక్షల కోట్ల సెల్ ్ఫ ఫెనాన్సింగ్ ప్రాజెక్ట్ అయిన అమరావతిని ముఖ్యమంత్రి పూర్తిగా దెబ్బతీ సారని అన్నారు. జగన్ పుణ్యాన హైదరాబాద్, తెలంగాణా అభివృద్ధి చెందుతుందని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ ప్రశ్నార్ధకంగా మారిందని అన్నారు. పోలవరం పూర్తయితే ప్రత్యక్షంగా, పరోక్షంగా 13 జిల్లాలకు లబ్ది చేకూరుతుందని ప్రత్తిపాటి తెలిపారు. 95శాతం పూర్తయిన టిడ్కో గృహాలను కూడా పూర్తిచేయలేని జగన్‌కు సిఎం కుర్చి ఏందుకని ప్రశ్నిస్తున్నామని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు.

**దస్తావేజులు పోయినవి**

గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణానికి చెందిన జాస్తి రాంబాబు కుమారుడు జాస్తి నాగవంశీకృష్ణ గారికి చెందిన పొన్నూరు స.రి. ఆఫీసు నందు రిజిష్టరు కాబడిన ద.నెం.1689/2020, 1690/2020, 606/2019, 868/2019, 986/2019, 998/2019, 1458/2003 రు గల దస్తావేజులు, బాపట్ల స.రి ఆఫీసులో రిజిష్టరు కాబడిన ద.నెం. 2642/2001, 3842/2020 రు గల దస్తావేజులు, హైవే -19 మొందువా స.రి.వారి ఆఫీసులో రిజిష్టరు కాబడిన ద.నెం. 9519/2011 ఒరిజినల్ దస్తావేజులు జిరాక్స్ తీసుకొని వస్తుండగా పచ్చలతాడిపర్రు ఏరియాలో పోయినవి. దొరికినవారు సంప్ర: 9158042090

# పల్నాడు జిల్లా వార్త



## జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉజుఖానా షెడ్ నిర్మాణానికి రూ 50వేలు ఆర్థికసాయం



చిలకలూరిపేట, జూన్ 29, ప్రభాతవార్త: పట్టణంలోని 14వ వార్డు పరిధిలో రహమత్ నగర్‌నుండి ఉజుఖానా రేకుల షెడ్ నిర్మాణానికి జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలోగురువారం ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా బక్రిద్ పండుగ సందర్భంగా రూ50వేలు ఆర్థిక సహాయాన్ని ముస్లిం పెద్దలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు ముఫ్తీ అనస్‌ఖాన్, జుబేరాఖాన్, పట్నం కరిముల్లా, మాజీ కౌన్సిలర్ షేక్ అబ్దుల్ రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో ఘనంగా బక్రీద్ వేడుకలు

చిలకలూరిపేట, జూన్29, ప్రభాతవార్త: పట్టణంలోని అడ్డరోడ్ సెంటర్ ఈద్గా వద్ద గురువారం పట్టణం, వివిధ గ్రామాలనుంచి వచ్చిన ముస్లిం సోదరులు బక్రిద్ పండుగను పురస్కరించుకొని



నమాజు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు బక్రిద్ పండుగ గురించి నమాజులో పాల్గొన్న వేలాదిమంది ముస్లిం సోదరులకు పండుగ విశిష్టత గురించి వివరించారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ చక్కల గోవిందరావు నమాజు చేసే ముస్లిం సోదరులకు కావలసిన ఎర్పాట్లను చేశారు.

## ముస్లిం స్మశానసమస్యను పరిష్కరించిన మంత్రి రజిని



నాదెండ్ల, జూన్ 29, ప్రభాతవార్త: మండలంలోని చందవరం గ్రామంలో ముస్లింలకు సంబందించి ఖబరస్థాన్ సమస్యను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పరిష్కరించారు. దీనిని పురస్కరించుకొని గురువారం గ్రామానికి సంబందించిన ముస్లిం నాయకులు పట్టణంలోని వైసిపి కార్యాలయంలో వైసిపి యువనాయకుడు విడదల గోపిని కలసి సత్కరించారు. మంత్రి విడదల రజినికి, విడదల గోపికి చందవరం గ్రామ ముస్లింలు ధన్యవాదాల తెలిపారు.

## ఘనంగా ఏకలవ్యుని జయంతి



చిలకలూరిపేట, జూన్29, ప్రభాత వార్త: ఏపి గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం ఏకలవ్య జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏక లవ్య విగ్రహానికి గిరిజన సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఎఎస్ఐ దేవరకొండ రోశిబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బి శ్రీను నాయక్, మనరాజ్యం పార్టీ వ్యవస్థపక అధ్యక్షుడు డాక్టర్ దాసరి చెన్నకేశవులు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నూతక్కి కృష్ణరేఖ, గిరిజనసంఘాల నాయకులు బి చిననాయక్, పాలపర్తి శ్రీనివాసరావు, బి రాంబాబు నాయక్, బి వాగ్యా నాయక్, ఇతర పార్టీల నాయకులు వంజా ముత్తయ్య, కొండ్రముట్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## పసుమర్రులో టిడిపి భవిష్యత్‌కు గ్యారెంటీ

చిలకలూరిపేట, జూన్29, ప్రభాతవార్త: టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం ద్వారా మిని మేనిఫెస్టోను పసుమర్రు గామంలో టిడిపి నాయకులు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల టిడిపి అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు అంబటి సోంబాబు, క్లస్టర్ ఇన్‌చార్జి కోడే హనుమంతురావు, టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, అంబటి ప్రభుదాసు, చంటి, ఇస్మాయిల్, చైతన్య తదితరులు పాల్గొని ఇంటింటికి తిరుగుతూ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు.



## ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



చిలకలూరిపేటటౌన్, జూన్29, ప్రభాతవార్త: ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణం లోని గడియారస్థంభం సెంటర్ వద్ద మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో 29వరోజు కార్మికులకు, పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం ఈ కార్యక్రమం ద్వారా 500మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు టిడిపి నాయకులు షేక్ నాగూర్, షేక్ ఖాజీభాష, అద్దంకి ఉదయ్‌శంకర్ సింగ్, 24వ వార్డు నాయకులు షేక్ ఉమర్, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, జవ్వాజి బుచ్చిబాబు తదితరులు తమ సేవలను అందించారు.

## 18వ వార్డులో టిడిపి భవిష్యత్‌కు గ్యారెంటీ

చిలకలూరిపేట, జూన్29, ప్రభాతవార్త: పట్టణంలోని 18వ వార్డులో మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పిలుపుమేరకు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం మేనిఫెస్టోను వార్డు అధ్యక్షుడు ఆరెకట్ల కోటేశ్వరరావు, కార్యదర్శి ఎం సాంబశివరావు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఎస్ఎస్ సుభానీల ఆధ్వర్యంలో కరపత్రాలను బొబ్బాల సత్యనారాయణ వీధిలో ఇంటింటికి తిరుగుతూ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జి సయ్యద్ వహబ్, టిడిపి నాయకులు షేక్ మౌలాలి, కొండా శ్రీనివాసరావు, మద్దిబోయిన శేఖర్, మల్నేని రమేష్, చింతకాయల వెంకటకోటేశ్వరరావు, ములకయ్య, ఫర్నీచర్ కరిముల్లా, చెన్నూరి చిరంజీవి, వేలూరి చిరంజీవి, వేజెండ్ల సుబ్రహ్మణ్యం, తుళ్లూరి సాంబయ్య, వార్డుకు చెందిన టిడిపి యువత, మహిళలు పాల్గొన్నారు.



## త్రికోటేశ్వరుని సేవలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట, జూన్ 28 ప్రభాతవార్త : మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండపై వేంచేసియున్న త్రికోటేశ్వరున్ని గురువారం ఎమ్మెల్యేడాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ ఇవో శ్రీనివాసరెడ్డితో పాటు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. వేద పండితుల



ఆశీర్వచనాలు తీసుకున్నారు. స్వామి వారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండాలన్నారు. అన్నదాతలతో పాటు అన్నివర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు. అదే విధంగా కోటప్పకొండను గడిచిన నాలుగేళ్ళ కాలంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేసిందని వివరించారు. త్వరలో పాతకోటయ్యస్వామి దేవాలయం వద్దకు మెట్ల మార్గాన్ని నిర్మిస్తామన్నారు. అదే విధంగా సాగర్ కెనాల్ వద్ద శివ కుటుంబం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆయా కార్యక్రమాలు త్రికోటేశ్వరస్వామి దీవెనలతో పూర్తి చేస్తామని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఒరుగంటి శేషిరెడ్డి, వైకాపా నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఆలయ అధికారులు ఉన్నారు.

## ఎస్‌సిఎ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో పోటీలు



నరసరావుపేట, జూన్ 29 ప్రభాతవార్త : పట్టణంలోని ఎస్‌సిఎ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్ నందు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం వన్‌డే క్రికెట్ పోటీలు జరిగాయి. ప్రకాశం, కృష్ణా జిల్లాల జట్ల మధ్య మొదటి పోటీ జరిగింది. వివరాలను గ్రౌండ్ అడ్మినిస్ట్రేటర్ ఎన్.సీతాపతిరావు, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు కె.వి.పురుషోత్తమరావులు తెలియజేశారు. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన ప్రకాశం జట్టు 50 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 314 పరుగులు చేసింది. ఆ జట్టులోని ఎం.అభినవ్ 163 పరుగులు, విష్ణుదత్త 104 పరుగులు సాధించారు. రెండవ సారి బ్యాటింగ్ చేసిన కృష్ణా జిల్లా జట్టు 50 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 234 పరుగులు సాధించారు. శుక్రవారం ప్రకాశం, పశ్చిమగోదావరి జిల్లాల జట్ల మధ్య రెండవ మ్యాచ్ జరుగుతుందని ఈ సందర్భంగా గ్రౌండ్ అడ్మినిస్ట్రేటర్ ఎన్.సీతాపతిరావు, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు కె.వి.పురుషోత్తమరావులు తెలియజేశారు.

## మంచినీటి సరఫరాకు అంతరాయం

నరసరావుపేట, జూన్ 29 ప్రభాతవార్త : పట్టణంలో త్రాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్‌రావు గురువారం తెలిపారు. నకరికల్లు చెరువు నుండి శాంతినగర్ ఫిల్టరేషన్ ప్లాంట్‌కు వచ్చే ప్రధాన పైపులైన్ డ్యామేజీ అవ్వడం జరిగిందన్నారు. యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులను చేయాల్సి ఉంటుందన్నారు. గురువారం రాత్రి మరమ్మత్తు పనులను చేపట్టామన్నారు. శుక్రవారం ఉదయం ఈ కారణంగా మంచినీటి సరఫరా నిలిపి వేస్తున్నామన్నారు. సాయంత్రం యధావిధిగా మంచినీటిని సరఫరా చేస్తామని ఈ సందర్భంగా కమిషనర్ రామ్మోహన్‌రావు తెలియజేశారు.

## ఘనంగా ఏకాదశి పర్వదినం-త్రికోటేశ్వరునికి ప్రత్యేక పూజలు



నరసరావుపేట, జూన్ 28 ప్రభాతవార్త : నరసరావుపేట పట్టణ పరిసర ప్రాంతాలలో గురువారం ఘనంగా ఏకాదశి పర్వదినం నిర్వహించారు. మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. కొండపై వేంచేసియున్న త్రికోటేశ్వరస్వామికి తెల్లవారు జామునుండే ప్రత్యేక అలంకరణలు, పూజలు జరిగాయి. ఆలయ ఇవో శ్రీనివాసరెడ్డి, అధికారులు భక్తుల కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. అదే విధంగా ఆనందవల్లి, నాగేంద్రస్వామి పుట్ట, ధ్యానశివుడు, నందిశ్వరుడు వద్ద భక్తులు కోలహాలం అధికంగా కనింపించింది. అభిషేకాలను మండపంలో నిర్వహించగా భక్తులు ఆ కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. పరిసరప్రాంత ప్రజలతో పాటు వివిధ గ్రామాలు,
పట్టణం నుండి భక్తులు కొండకు తరలివచ్చారు. పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకుని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అకాంక్షించారు. అదే విధంగా దేవాలయానికి ప్రత్యేకంగా తీసుకుని వచ్చిన పూలతో అలంకరణ చేసారు. అదే విధంగా రాత్రి పూట విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరణ నిర్వహించారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గోపిరెడ్డి



నరసరావుపేట, జూన్ 29 ప్రభాతవార్త : ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగను జిల్‌హజ్ నెలలో 10వ రోజున నిర్వహిస్తారని తెలిపారు. మహ్మద్ ప్రవక్త మక్కా నుంచి మదీనాకు తరలివెళ్ళారని తెలిపారు. ప్రతి ముస్లిం తన జీవితకాలంలో హజ్‌యాత్ర చేయాలని ఇస్లాం సూత్రాలలో ఒకటని తెలిపారు. స్వార్థం, అసూయ విడిచిపెట్టి మానవతను అందించాలని బక్రీద్ పండుగ తెలియజేస్తుందన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఎంతో భక్తి శ్రద్ధలతో పండుగను జరుపుకుంటున్న మైనార్టీ సోదరులకు అల్లా దీవెనలు ఎల్లప్పుడు కోరుకుంటున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

## గణపవరంలో టిడిపి భవిష్యత్‌కు గ్యారెంటీ

నాదెండ్ల, జూన్29, ప్రభాతవార్త: మండలంలోని గణపవరం గ్రామంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన టిడిపి మినిమేనిపెస్టో భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు పార్టీ నాయకులతో కలసి 5వ వార్డులోని ఇంటింటికి తిరుగుతూ మేనిఫెస్టో కరపత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ హుస్సేన్, గాత్రం వినాయకరావు, ఎ అనీల్, గోలి రవి, పుట్టా నాగేశ్వరరావు, దావల కిషోర్, శ్రీనివాసరావు, ఎం శ్రీనివాసరావు, నల్లూరి బ్రహ్మయ్య, కొండలు, యలమంద, హరిబాబు, కోటయ్య తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.



## ఘోర రోడ్డు ప్రమాదంః పది మందికి తీవ్ర గాయాలు

కారంపూడి, జూన్ 29 ప్రభాతవార్తః దేవుని దర్శించుకొని ఆటోలో ఇంటికి వెళ్తున్న వారికి వేగంగా వస్తున్న కారు ఢీకొని పది మందికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రమైన కారంపూడిలోని ఇందిరాగాంధీ బొమ్మ సెంటర్లో బుధవారం రాత్రి జరిగింది. వెల్దుర్తి మండలం కొత్తపుల్లారెడ్డిగూడెంకు చెందిన 11 మంది తిరుపతిలోని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకొని రైలులో నరసరావుపేట చేరుకున్నారు. ఆ సమయంలో ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో ఆటోలో తమ స్వగ్రామానికి వస్తున్నారు. మాచర్ల నుంచి అతి వేగంగా వస్తున్న కారు ఆటోను ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న కేతావత్ వీరాంజనేయులు, బుజ్జిబాయి, అఖిల్‌నాయక్, లక్ష్మీపార్వతి, ముత్యాలుబాయి, మూఢావత్ గౌరీబాయి, సాయిముక్షిత్, జి వెంకయ్య తదితరులకు తీవ్ర గాయాలయ్యాయి. ఆ ప్రాంతంలో ఉన్న స్థానికులు, సచివాలయ సిబ్బంది గాయపడిన వారిని 108 వాహనంలో ప్రథమ చికిత్స కోసం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గాయపడిన వారికి పీహెచ్‌సీ వైద్య సిబ్బంది వైద్య సేవలందించారు. సమాచారం తెలుసుకున్న సీఐ దార్ల జయకుమార్ సిబ్బందితో సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మెరుగైన వైద్యం కోసం నరసరావుపేటకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రెవెన్యూ అధికారి అబ్దుల్ సాహెబ్‌కు పదోన్నతి సన్మానం



కారంపూడి, జూన్ 29 ప్రభాతవార్తః మండలంలోని చినగార్లపాడు రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తున్న షేక్ అబ్దుల్ సాహెబ్ పదోన్నతిపై నరసరావుపేట జిల్లా కలెక్టర్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. గ్రామంలో ఉత్తమ సేవలందించినందుకు పదోన్నతి కల్పించారు. పదోన్నతిపై బదిలీపై వెళ్తున్న అబ్దుల్‌సాహెబ్‌కు రెవెన్యూ అధికారులు గురువారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ కీర్తి సుధాస్రవంతి, వీఆర్వోలు కృష్ణ ప్రసాద్, సైదులు, ఎం కోటేశ్వరరావు, వెంకటేష్‌బాబు, రోహిణి, వి కోటేశ్వరరావు, సిబ్బంది వలి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్



కారంపూడి, జూన్ 29 ప్రభాతవార్తః త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు గురువారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాల వద్దకు వెళ్లి మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కారంపూడి, పెదకొదమగుండ్ల, చింతపల్లి, ఒప్పిచర్ల, నరమాలపాడు తదితర గ్రామాల్లో బక్రీదును ఘనంగా జరుపుకున్నారు. త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్‌ను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వక్ఫ్‌బోర్డు చైర్మన్ షేక్ అక్బర్ జానీబాషా, అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ ఆరీఫ్, జడ్పీటీసీ సభ్యుడు షేక్ షఫి, సయ్యద్ సాజన్, మత పెద్దలతో ప్రార్థనలో పాల్గొన్నారు.

## ఏఆర్ ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించిన ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

నరసరావుపేట, జూన్ 29 ప్రభాతవార్త : జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏకాదశి పర్వదినం సందర్భంగా నిర్వహించిన పలు కార్యక్రమాలలో ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి పాల్గొన్నారు. గురువారం



పోలీస్ కార్యాలయంలోని వ్యవసాయ క్షేత్రంలో విత్తనాలు చల్లి ఏరువాక కార్యక్రమాన్ని చేపట్టారు. అదే విధంగా నూతనంగా నిర్మించిన ఏఆర్ కార్యాలయాన్ని, గార్డు పోస్ట్ రూమును ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని క్యాంటీన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్యాంటీన్‌ను సేంద్రియ పద్ధతిలో పండించిన కూరగాయలు, ఆకుకూరలతో వంటలు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా జిల్లా పరిపాలనకు సంబంధించి ఏఆర్ విభాగం ఎంతో ముఖ్యమైందని, ఆ విభాగానికి సంబంధించిన కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం సంతోషమన్నారు. ఆయుధాలు, ఇతర భద్రతా పరికరాలు ఏఆర్ ప్రధాన కార్యాలయంలో భద్రపరుస్తామని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామచంద్రరాజు, ఎస్.కె.చంద్రశేఖర్, డిఎస్పీలు కె.వి.మహేష్, యు.రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రమూర్తికి బంగారు కిరీటం

నరసరావుపేట టౌన్, జూన్ 29 ప్రభాతవార్త : పట్టణంలోని సీతారామస్వామి దేవస్థానంలో రామచంద్రమూర్తి స్వామివారికి బంగారు కిరీటాన్ని బహూకరించారు. తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఊరా భాస్కరరావు కుటుంబసభ్యులు తొలి ఏకాదశిని పురస్కరించుకొని రామచంద్రమూర్తికి కిరీటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారికి జరిగిన ప్రత్యేక పూజలను తిలకించారు. తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## పాత్రికేయులు లక్ష్మీనారాయణను యువత ఆదర్శంగా తీసుకోవాలి

గురజాల, జూన్ 29 ప్రభాతవార్తః యువత, పాత్రికేయులు సీనియర్ జర్నలిస్టు, కామ్రేడ్ యేచూరి లక్ష్మీనారాయణను ఆదర్శంగా తీసుకోవాలని సీనియర్ పాత్రికేయుడు బడేజాని అన్నారు. లక్ష్మీనారాయణ 12వ వర్ధంతిని గురువారం పట్టణంలోని ఆనిగ్రేస్ వృద్ధాశ్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు, లక్ష్మీనారాయణ కుటుంబసభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ



చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు షేక్ హుస్సేన్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలో లక్ష్మీనారయణ క్రియాశీలకంగా వ్యవహరించారన్నారు. అనంతరం వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు సుబ్రహ్మణ్యం, అలరాజు, జక్కా రవి, గురజాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు షేక్ సైదా, కమిటి సభ్యులు శ్రీనివాసరావు, బండి రవి, నాగుల్‌మీరా, స్మైల్ ఫౌండేషన్ అధ్యక్షుడు గుండా కాశీ విశ్వనాథం, లక్ష్మీనారాయణ కుమారుడు మణిదీప్, కుటుంబసభ్యులు ప్రభాకరరావు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తొలిఏకాదశి వేడుకలు

యడ్లపాడు, జూన్ 29, ప్రభాతవార్త : మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని దేవాలయాలలో తొలిఏకాదశమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి దేవాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు భక్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ హరిహరక్షేత్రం అర్చకులు వివరిస్తూ అషాడ శుద్ధ ఏకాదశమి రోజు శ్రీమహావిష్ణువు పాలసముద్రంలో శేషపాన్పుపై పవళించి తిరిగి కార్తీక శుద్ధ ద్వాదశమి రోజన తిరిగి వస్తారని, దీనిని చాతుర్మాసం అంటారన్నారు. ఈ సమయంలో శ్రీమహావిష్ణువుకు ఏవ్రతం చేసినా ప్రీతికరమైనదేనన్నారు. దేవాలయాలలో ప్రత్యేకంగా స్వామివార్లను పూలతో అలంకరించారు. దేవాలయాలకు భక్తులువిచ్చేసి స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేక అభిషేకాలను, పూజలను నిర్వహించారు.



## భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి పూజలు

పొన్నూరు,జూన్ 29,ప్రభాతవార్త: మండల, పట్టణ పరిధిలోని పలు దేవాలయాల్లో గురువారం తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయాల్లో పెద్ద ఎత్తున వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. విష్ణు సహస్రనామం, లలితా సహస్రనామం, అష్టోత్తర శతనామావళి వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయంలో వేకువజామునే స్వామివారికి విశేషార్చనలు నిర్వహిం చారు. ఈ సందర్భం గా స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. అదే విధంగా శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి వారి దేవాలయంలో దశావతారముల దేవాలయంలో శ్రీ మహా విష్ణువుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా దేవాలయాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అసిస్టెంట్ కమిషనర్ ఆర్.రవణమ్మ , తుల్లిమిల్లి శ్రీనివాస్‌లు ఏర్పాట్లు చేశారు. మండల పరిధిలోని వెల్లలూరు, బ్రాహ్మణకోడూరు, మునిపల్లె, ములుకుదురు, మాచవరం, వడ్డిముక్కల తదితర దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు పేలపిండి పంపిణీ చేశారు. తీర్థ ప్రసాద వినియోగం జరిగింది.



## ఏకలవ్యుడిని ఆదర్శంగా తీసుకోవాలి

### -వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు

పొన్నూరు,జూన్ 29,ప్రభాతవార్త: పట్టుదల విషయంలో ప్రతి ఒక్కరూ ఏకలవ్యుని ఆదర్శంగా తీసుకోవాలని వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వేంకటేశ్వరరావు సూచించారు.



స్థానిక ఐలాండ్ సెంటర్‌లో ఏపి ఎరుకుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఏకలవ్యుని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సభలో ఛైర్మన్ ఆకుల మాట్లాడుతూ పట్టుదల, శ్రమించే తత్వం, పోరాట పటిమ, స్ఫూర్తితో పనిచేసే వారు తాను అనుకొన్న, ఎంచుకొన్న లక్ష్యాన్ని చేధిస్తారనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఏకలవ్యుడు మహాభారతంతో గురుభక్తిని చాటే ఒక గొప్ప ఔన్నత్యం ఉన్న పాత్ర అని చెప్పారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎరుకుల సేవా సంఘం రాష్ట్ర జాయింట్ కార్యదర్శి దేవరకొండ గోపి అధ్యక్షత వహించి మాట్లాడుతూ మన సంఘీయులంతా ఏకలవ్యుని గుణగణాలను, ఆయనలోని పోరాట పటిమను, ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాని, అప్పుడే విజయాలను సొంతం చేసుకోవచ్చన్నారు. ద్రోణాచార్యుని గురుకులంలో విలువిద్యను అభ్యసించాలని కోరికను కలిగి ఉండేవాడన్నారు.ద్రోణుడు తిరస్కరించడంతో బంకమట్టితో అతని విగ్రహాన్ని ప్రతిష్టించుకొని స్వాధ్యయనం ప్రారంభించాడన్నారు. తొలుత పెద్ద కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ కార్పోరేషన డైరెక్టర్ దాసరి నారాయణరావు, వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ బొద్దులూరి రంగారావు, దేవరకొండ చంటి, దేవరకొండ చిన్న గోపి, తుపాకుల అనీల్, గరికపాటి రామకృష్ణ, పాలపర్తి బాలకృష్ణ, కట్టా సోమయ్య, దేవరకొండ నాగరాజు, నాంచారయ్య, దుర్గారావు, కుంభా రమణ, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## వీధులను శుభ్రంగా ఉంచుకుందాం!!

### -మునిసిపల్ కమిషనర్ సిఎంఎ నయీం అహ్మద్

పొన్నూరు,జూన్ 29,ప్రభాతవార్త: స్వర్ణపురి పట్టణ పురవీధులన్నీ పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు మునిసిపల్ అధికారులకు సహకరించాలని మునిసిపల్ కమిషనర్ సీఎంఎ నయీం అహ్మద్ కోరారు. పట్టణంలోని ఇటికంపాడు రోడ్డు, ఈద్గా వద్ద జరుగుతున్న పారిశుద్ధ్యపనులను ఆయన పరిశీలించారు. అపరిశుభ్ర వాతావరణం లేకుండా చూడాల్సిన బాధ్యత మునిసిపల్ అధికారులతో పాటు ప్రజలకు కూడా ఉందన్నారు. కాలువలు, రోడ్ల



వెంట పిచ్చిమొక్కలను, ముళ్ళపొదలను తొలగించారు. కాలువల్లో సిల్ట్ తీసి సున్నం, బ్లీచింగ్ చల్లారు. దోమల నివారణకు దోమల మందును పిచికారి చేశారు. మునిసిపల్ కమిషనర్ నయీం అహ్మద్ ప్రత్యేక పారిశుద్ధ్య పనులను పరిశీలించిన అనంతరం శానిటరీ ఇన్‌స్పెక్టర్ టివిఎస్ఎన్ ప్రసాద్‌కు కొన్ని సూచనలు చేశారు.

## రేపటి నుంచి జగనన్న సురక్షా కార్యక్రమం



పొన్నూరు,జూన్ 29,ప్రభాతవార్త: ఏపి ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ నెల ఒకటో తేదీ నుంచి 31వ తేదీ వరకు చేబ్రోలు మండలంలో జగనన్న సురక్షా కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపిడిఓ బి.బాబూరావు తెలిపారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. రెండు బృందాలుగా మండలంలో జగనన్న సురక్షా కార్యక్రమం జరుగుతుందన్నారు. ఒక బృందానికి ఎంపిడిఓ, మరొక బృందానికి తహాశీల్దార్ టీమ్ లీడర్లుగా ఉంటారన్నారు. ఒకటో తేదీన వేజండ్ల, 4వ తేదీన చేబ్రోలు-1,2, ఆరవ తేదీన చేబ్రోలు-3,4, 11వ తేదీన శ్రీరంగపురం, చేబ్రోలు-5, 13వ తేదీన నారాకోడూరు-1, మంచాల, 15వ తేదీన నారాకోడూరు-2, గొడవర్రు, 18న శలపాడు, శేకూరు, 20వ తేదీన సుద్దపల్లి, వేంజడ్ల-2, 22న వడ్లమూడి-1,2లో జరుగుతుందన్నారు. ప్రజలు వారికి సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. పంచాయితీ కార్యదర్శులందరూ వారికి కేటాయించిన తేదీలలో ఆయా వేదికల వద్ద షామియానాలు, కుర్చీలు, వాటర్ తదితరాలను ఏర్పాటు చేయాలన్నారు. నాలుగు హెల్ప్ డెస్క్‌లను కూడా ఏర్పాటు చేయాలన్నారు. అందులో రిజిస్ట్రేషన్ హెల్ప్ డెస్క్, వెరిఫికేషన్ హెల్ప్ డెస్క్, సర్వీస్ హెల్ప్ డెస్క్, జెకెసి (జగనన్నకి చెబుదాం) ఆయా క్యాంప్‌లలో అన్ని రకాల ఆధార్ సర్వీసులు నడుస్తాయన్నారు. 24వ తేదీ నుంచి ప్రతి వాలంటీర్ వారి యొక్క క్లస్టర్‌కు వెళ్ళి వారి సమస్యలను తెలుసుకొని రిజిష్టర్ చేయాలని తెలిపినట్లు చెప్పారు. జగనన్న సురక్షా కార్యక్రమాన్ని గురించి ఆయా గ్రామాల్లోని ప్రజాప్రతినిధులకు పంచాయితీ కార్యదర్శులు తెలియజేయాలని ఆదేశించారు.

# బాపట్ల జిల్లా వార్త



## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు

### -స్పెషల్ డ్రైవ్‌లో 281 కేసులు నమోదు: ఎస్పీ

బాపట్ల.జూన్29,ప్రభాతవార్త : బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని ఉపేక్షించేది లేదన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి,ప్రజా శాంతికి భంగం కలిగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అటువంటివారిని అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేసి న్యాయం స్థానం ఎదుట హాజరు పరుస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ నెల 28వ తేది రాత్రి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న 281 మందిని అదుపులోకి తీసుకుని వారిపై కేసులు నమోదు చేశామన్నారు.



జూన్ 1వ తేది నుంచి ఇప్పటి వరకు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న 2387 మందిని అ1దుపులోకి తీసుకుని వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. బహిరంగప్రదేశాల్లో మద్యం సేవిస్తూ వారిలో వారు గొడవలు పడి హత్యలు ,హత్యాయత్నాలకు ,ఇతర నేరాలకు పాల్పడే అవకాశం ఉంటుందన్నారు. అటువంటి వారి వలన ప్రశాంతతకి భంగం కలిగి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. అటువంటి వారిపై చర్యలు తీసుకుంటే నేరాలు తగ్గుతాయన్నారు. ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్నా,ప్రజా జీవనానికి భంగం వాటిల్లే విధంగా వ్యవహరిస్తున్నా వెంటనే సంబందిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని లేదా టోల్ ఫ్రీ నెంబర్ లు డైల్ 100,112లకు లేదా ఎస్పీ బాపట్ల హెల్ప్‌లైన్ నెంబర్ 8333813228 కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. తరచుగా వాహన తనిఖీలు,డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలన్నారు. ప్రశాంతతకు భంగం వాటిల్లకుండా ఉండడానికి నిత్యం నిర్మానుష ప్రదేశాల్లో ,బహిరంగ ప్రదేశాల్లో పోలీస్ సిబ్బంది గస్తీలు నిర్వహిస్తూ ఉండాలని జిల్లా పోలీస్ అధికారులను ఆదేశించారు.

## నరేంద్రవర్మ నారా లోకేష్ అభినందన



బాపట్ల.జూన్29,ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ పిలుపునిచ్చిన కార్య క్రమాల నిర్వహణలో బాపట్ల నియోజకవర్గం ఉన్నత స్థానంలో నిలిచిందని బాగా కష్టపడిపార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నావంటూ బాపట్ల టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మను టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ అభినందించారు. రాష్ట్ర ప్రజలకు భరోసానిస్తూ తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ చెపట్టిన యువగళం క్యాంప్ సైట్ నందు లోకేష్‌తో గురువారం వేగేశన నరేంద్రవర్మ ప్రత్యేకంగా భేటి అయ్యారు.బాపట్ల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పటిష్టతకు చేపడుతున్న చర్యలు,పార్టీ కార్యకలాపాల నిర్వహణ గురించి లోకేష్‌కు వర్మ వివరించారు.సభ్యత్వ నమోదుతో పాటు నియోజకవర్గంల ఓ మీ మాట-నా బాట కార్యక్రమాల ద్వారా పార్టీని మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్తున్న విధానాన్ని ఆయనకు తెలియజేశారు.నేతలంగా కలిసి కట్టుగా పనిచేసి పార్టీని బలోపేతం చేయడం ద్వారా రానున్న ఎన్నికల్లో బాపట్ల నియోజకవర్గంలో పార్టీ జెండా ఎగరవేయాలని లోకేష్ సూచించనట్లు సమాచారం.

## కళాకారులకు బి.వి.రావ్ పురస్కారం

గుంటూరు కల్చరల్, జూన్ 29, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై శ్రీబి.వి.రావ్ మెమోరియల్ థియేటర్స్ ఆధ్వర్యంలో బి.వి.రావు 17వ వర్థంతి సందర్భంగా రంగస్థల నటుడు కర్నాటి కోటేశ్వరరావు,సాహితీవేత్త డాక్టర్



యల్లాప్రగఢ మల్లికార్జునరావు లను బి.వి.రావు కళాసేవా పురస్కారంతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా జరిగిన సభకు రంగస్థల నటుడు ఎం.వి.ఎల్.నరసింహారావు అధ్యక్షత వహించారు.అతిథులుగా ఆలయ కమిటీ అధ్యక్షుడు సిహెచ్ మస్తానయ్య,రంగస్థల నటులు కావూరి సత్యనారాయణ,డి.తిరుమలేశ్వరరావు,ఐతి వాసుదేవశర్మ,బివిఎస్ ప్రసాద్,బి.శ్రీనివాస్,విఎస్‌విఎస్ రోహిత్ తదితరులు పాల్గొని కర్నాటి కోటేశ్వరరావు,డాక్టర్ యల్లా ప్రగఢ మల్లికార్జునరావు లను ఘనంగా సత్కరించారు.అనంతరం మైత్రి కళానిలయం విజయవాడ వారు స్నిగ్ధారచనకు టి.వి.పురుషోత్తం దర్శకత్వం వహించిన ఇతిహాసం ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.తొలుత కార్యక్రమాలను ఆలయ పాలకమండలి సంయుక్త కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు,అతిథులు జ్యోతిప్రకాశనం చేసి ప్రారంభించారు.



## పేకాట స్థావరంపై దాడి ఆరుగురు అరెస్టు

తెనాలి,జూన్ 29, ప్రభాతవార్త : మండలంలోని నందివెలుగు గ్రామ శివారు పొలాల్లో పేకాట ఆడుతున్న స్థావరంపై గురువారం రూరల్ పోలీసులు దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.1550లు నగదు, నాలుగు ద్విచక్ర వాహనాలను, ఒక ఆటోను సీజ్ చేయడం జరిగిందని రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ళ వెంకటేశ్వర్లు తెలిపారు. కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పర్చనున్నట్లు వివరించారు.



## ఈద్గాలో ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు

తెనాలి,జూన్ 29, ప్రభాత వార్త : బక్రీద్ పండుగను పురస్కరించుకుని స్థానిక చెంచుపేటలోని ఈద్గాలో ముస్లిం సోదరులు అల్లాపై విశ్వాసముంచి గురువారం ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఉదయమే మసీదుల్లో నమాజు చేసిన ముస్లిం సోదరులు 10వేల మందికిపైగా ఈద్గాకు వచ్చి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఫ్తీ ఉస్మాన్ బక్రీద్ పండుగ విశిష్టతను విశదపరిచారు. అదే విధంగా యూనివర్శిల్ సివిల్‌కోర్ వల్ల వివక్షతకు గురవుతున్న ప్రతి ముస్లిం తమ అభిప్రాయాలను జులై 15లోగా తెలపాలన్నారు. నమాజ్ దువ ముగిసిన అనంతరం ఈద్గా కమిటీ అధ్యక్షుడు సయ్యద్ గౌస్ మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ ముస్లిం సోదరులందరికి పండుగ శుభాకాంక్షలు తెలిపారన్నారు. ఈద్గా అభివృద్ధి కోసం అవసరమైన సదుపాయాల కల్పనకు తోడ్పాటునివ్వాలని ఈద్గా కమిటీ ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు. అనంతరం ఈద్గాలోని సమాధుల వద్ద పెద్దలను స్మరించుకుంటూ ప్రార్థనలు చేశారు.

## భక్తి శ్రద్ధలతో తొలి ఏకాదశి పర్వదిన వేడుకలు

తెనాలి,జూన్ 29, ప్రభాత వార్త : దక్షిణాయన ప్రారంభానికి ముందుగా వచ్చే తొలిఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని వైష్ణవ ఆలయాలు భక్తులతో రద్దీగా దర్శనమిచ్చాయి. ప్రధానంగా స్థానిక వైకుంఠపురం దేవస్థానంలో కలియుగ వరదైవం వెంకటేశ్వరస్వామి వారి దర్శనార్థం తొలిఏకాదశి ప్రాధాన్యతను చాటుతూ గురువారం భక్తులు పోటెత్తారు. అదే విధంగా పట్టణంలోని వివిధ కూడళ్ళలో గల వైష్ణవ ఆలయాల్లో తొలిఏకాదశి విశిష్టతను చాటుతూ ప్రత్యేక పూజలను నిర్వహించారు. సాంప్రదాయ బద్ధంగా ఉపవాస దీక్షలు పాటించి తొలి ఏకాదశి పూజల్లో భక్తులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశ సందర్భంగా కొల్లిపరలో భక్తులు పూజలు

కొల్లిపర,జూన్ 29 ప్రభాతవార్త: తొలి ఏకాదశ పర్వదినం సందర్భంగా మండల కేంద్రం కొల్లిపర గ్రామంలో శ్రీదేవి,భూదేవి సమేత శ్రీజనార్ధనస్వామి ఆలయంలో మూలమూర్తులకు ఆలయ అర్చకులు పరాశరం జగన్నాధాచార్యులు వివిధ రకాల అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.అనంతరం గ్రామంలో



పాడిపంటలుతో చల్లగా..సుభిక్షంగా ఉండాలని భగవంతుని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొల్లిపరలో ఘనంగా బక్రీద్ వేడుకలు

కొల్లిపర,జూన్ 29 ప్రభాతవార్త: బక్రీద్ పండుగ పర్వదిన వేడుకలను కొల్లిపర మండలంలోని ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు.మండల పరిధిలోని వల్లభాపురం, మున్నంగి, పిడపర్రు,తూములూరు,దావులూరులోని 6 మసీదుల్లో ముస్లింలు,ముతవల్లీలు ఉదయాన్నే నూతన వస్త్రములు దరించి,తలపైటోపీలు పెట్టుకుని అల్లాహు అక్బర్,అల్లాహు అక్బర్ లాఇలాహా ఇల్లల్లాహు అల్లాహు అక్బర్,అల్లాహు అక్బర్ వలిల్లాహిల్‌హంద్ అనే స్తోత్రాన్ని పఠిస్తూ సంప్రదాయం ప్రకారం ఏమీ భుజించకుండా పరగడుపులతోనే మసీదులో ప్రార్థన చేసారు.కొల్లిపరలోని ముస్లింలు ఈద్గా మైదానానికి చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.ఈ సందర్భంగా కొల్లిపర ఈద్గాలో ప్రార్థనల



అనంతరం పలువురు ముస్లిం పెద్దలు ఆధ్యాత్మిక ప్రసంగం చేస్తూ ప్రేమతత్వం,క్షమాగుణాన్ని అలవరుచుకోవాలని,ప్రతి ఒక్కరితో మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు.అనంతరం ఒకరికొకరు అలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం ప్రక్కనే ఉన్న ముస్లిం వాటికకు వెళ్ళి చనిపోయిన పెద్దల సమాధులపై పూలుచల్లి నివాళులు అర్పించారు.ఈద్గా నుండి ఇంటికి చేరిన పిదప ఆర్థికస్థోమత కలవారు ఖుర్బానీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా పొట్టేలు ఖుర్బానీ ఇచ్చిన వారు ఆ మాంసాన్ని మూడు భాగాలుగా విభజించి ఒక భాగాన్ని ఖుర్బానీ ఇచ్చిన వారు తీసుకుని,రెండవ భాగాన్ని బంధువులకు,మూడవ భాగాన్ని పేదలకు పంచిపెట్టారు.అందువల్లనే ఈ పర్వదినాన్ని ఈదె ఖుర్బాన్ అని కూడా వ్యవహరిస్తుంటారు.బక్రీద్ సందర్భంగా మసీదులు అన్నింటికీ విద్యుత్ దీపాలతో తీర్చిదిద్దారు.

## తొలిఏకాదశి విశేషార్చనలు

గుంటూరు కల్చరల్, జూన్ 29, ప్రభాతవార్త : స్థానిక మారుతీనగర్‌లోని శ్రీ కంచి కామకోటి పీఠ మారుతీ దేవాలయ ప్రాంగణంలో తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకాలు,సింధూర అలంకారం నిర్వహించి,స్వామివారికి విశేషార్చనలు నిర్వహించారు.సాయంత్రం 6.30గంటలకు శ్రీ శారదా రామలింగేశ్వర భజన సమాజం ద్వారా భక్తి సంకీర్తన నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో కొర్రపాటి రామారావు,తంగిరాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యాధునికతతో ఆవిష్కరణలు

గుంటూరు విద్య, జూన్ 29, ప్రభాతవార్త : తదుపరి తరం కాగ్నిటివ్ ప్రొఫెసర్ ఎక్స్ఆర్ ద్వారా ఆధారితమైన కొత్త బ్రావియా ఎక్స్ఆర్ ఎక్స్90ఎల్ సిరీస్‌ను అత్యాధునికతతో సోనీ ఇండియా ఆవిష్కరించినట్లు సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.కొత్తగా విడుదల చేసిన ఈ సీరీస్ విజన్,ధ్వనిని తదుపరి స్థాయికి తీసుకెళుతుంది,ఇది మానవ మెదడులా ఆలోచించటమే కాదు మిమ్మల్ని థ్రిల్ చేసే,కదిలించే,మన చుట్టూ ఉన్న ప్రపంచం వలె అనుభూతి చెందే అనుభవాల్లో పూర్తిగా లీనం చేస్తుంది.తమ శ్రేణిలో అత్యుత్తమంగా ఉండడంతోపాటుగా,అల్ట్రా-రియలిస్టిక్ పిక్చర్ క్వాలిటితో పాటు,లైఫ్ లైక్ కాంట్రాస్ట్‌తో నిండి ఉంది.

## నూతన ఆఫీస్ బేరర్‌ను ఎన్నుకున్న అసోచామ్

గుంటూరు విద్య, జూన్ 27, ప్రభాతవార్త : అసోసియేటెడ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా (అసోచామ్) తెలంగాణా,ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఛైర్మన్‌గా కటారు రవికుమార్ రెడ్డిని ఎన్నుకున్నారు.యాక్సిస్ ఎనర్జీ గ్రూప్ ఛైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ రవిరెడ్డి 2023-24సంవత్సరానికి గాను అసోచామ్ ఛైర్మన్ బాధ్యతలు స్వీకరించారు.అసోసియేటెడ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా అనేది 1920నుంచి దేశానికి సేవలందిస్తున్న దేశంలోని పురాతన అపెక్స్ చాంబర్ అసోచామ్ 400కంటే ఎక్కువ సంఘాలు,సమాఖ్యలు,ప్రాంతీయ చాంబర్లను కలిగి ఉంది.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

పొన్నూరు,జూన్ 29,ప్రభాతవార్త: మండల, పట్టణ పరిధిలోని ముస్లీం సోదరులు గురువారం ముస్లీం సమాజ త్యాగనిరతికి ప్రతీక అయిన బక్రీదు పర్వదినాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకొంటూ జరుపుకొనే పండుగ సహనం, త్యాగం, సందేశం ఇచ్చే బక్రీదు పండుగను పురస్కరించుకొని పట్టణంలోని ఇటికంపాడు ఈద్గా వద్ద పెద్ద ఎత్తున ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మత పెద్దలు బక్రీదు ప్రాముఖ్యతను వివరించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు



తెలుపుకొన్నారు. పర్వదినం సందర్భంగా పెద్ద ఎత్తున ముస్లీంలు దాన ధర్మాలను చేశారు. ప్రతి ముస్లీం ఐదుపూటలా నమాజ్ చేయాలని, ప్రతి ఒక్కరికి ఖురాన్ తెలిసి ఉండాలని మత గురువులు సూచించారు. బక్రీదు ప్రార్థనల్లో పాల్గొన్న రాష్ట్ర మైనార్టీ కమీషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా ముస్లీంలకు బక్రీదు శుభాకాంక్షలు తెలిపారు. సైఫుల్లా వెంట అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము)పాల్గొన్నారు.

# కలం పడితే కలదు సుఖం !



కాగితంమీద పెన్నుతో రాసి ఎన్నాళ్లవుతోంది. వారం నెల, ఏడాది? కంప్యూటర్, ఫోన్ వచ్చాక రాసే పద్ధతి మారిపోయింది. కానీ చేత్తో రాయడమనేది ఇటు మనసుకీ, అటు మెదడుకీ మంచిదంటున్నాయి అధ్యయనాలు.

- చేత్తో రాసినప్పుడు మెదడులో జ్ఞానేంద్రియాల్ని నియంత్రించే భాగాల్లో, అలాగే జ్ఞాపకశక్తికి మూలమైన హిప్పో క్యాంపస్‌లో కదలికలు వస్తాయి. దాంతో ఆయా భాగాల పనితీరూ మెరుగవుతుంది.
- కర్సివ్‌రైటింగ్ కలిపిరాత రాసేవాళ్లలో కొత్త విషయాన్ని నేర్చుకోవడంలో వేగంతోపాటు, జ్ఞాపకశక్తి మెరుగైనట్టు 'నార్వే యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ' తరగతి గదిలో విద్యార్థులపైన చేసి అధ్యయనంలో తేలింది.
- జాన్ హాప్కిన్స్ యూనివర్సిటీ అధ్యయనం ప్రకారం భాషాపరమైన నైపుణ్యాలు ఏదైనా అంశాన్ని టైప్ చేయడం, వీడియో రూపంలో చూడ్డంకంటే కూడా చేత్తో రాయడంవల్ల మెరుగ్గా ఉంటాయి.
- చేతి రాతతో శారీరక ఆరోగ్యమూ మెరుగవుతుంది. వివిధ రకాలైన శారీరక నొప్పులతో బాధపడుతున్నవారిచేత రోజూ కొన్ని నిమిషాలు రాయించగా నొప్పి తీవ్రత తగ్గడాన్ని గుర్తించారు. వారిలో కుంగుబాటు తీవ్రతా తగ్గింది.
- చేతి రాత ఎందుకు మంచిదో చెప్పడానికీ కారణాలున్నాయి. నిమిషంలో సగటున 40 పదాలు టైప్ చేస్తే, చేత్తో 13 పదాల్ని రాయగలం. చేత్తో రాసినప్పుడు ఆ పదాలతో కొన్ని ఆలోచనలు చేయడానికి మెదడుకు సమయం ఉంటుంది. సమాచార శోషణకూ, భావాల్ని లోతుగా అర్థం చేసుకోవడానికీ వీలు పడుతుంది కాబట్టి అప్పుడప్పుడూ అయినా కస్త కలం పట్టండి. ❑

# మహిళాసాధికారత కోసం కృషి..

ఆ ప్రాంతానికి ప్రత్యేక సంప్రదాయ కళ ఉంది. అయితే షీలా పవల్ చొరవ తీసుకొనేవరకు అక్కడివారికి అది చేయూత కాలేకపోయింది. వారిలోని సృజనాత్మకత అందరికీ తెలిసేలా చేయగలిగారామె. వారికే పరిమితం చేసుకొన్న ఆ ఎంబ్రాయిడరీ కళను ఆమె దేశవ్యాప్తం చేశారు. మహిళాసాధికారత కోసం కృషి చేస్తున్న షీలా పవల్ స్ఫూర్తి తెలుసుకుందాం.

మిథిపూవ్ 70 ఏళ్ల వయసులోనూ.. తమిళనాడు నీలగిరిలోని పోర్తిమండు నుంచి వారినికొకసారి ఊటీ వస్తారు. ముప్పావుగంట ప్రయాణం చేసి మరీ అక్కడికి చేరుకొనే ఆమె తనతోపాటు తెచ్చిన ఎంబ్రాయిడరీ వస్త్రాలను షీలాకు అందించి తగిన ధరను తీసుకొని వెనుదిరుగుతారు. ఇలా మిథిపూవ్ ఒక్కరే కాదు. వందలమంది తోడా గిరిజన మహిళలు ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడేలా చేశారు షీలా. గతంలో తమ దుస్తులకు మాత్రమే వినియోగించే ఎంబ్రాయిడరీ కళను అందరికీ తెలిసేలా చేయాలనే ఆలోచనను షీలా చెప్పేవరకు వీరికి రాలేదు.







**కలిసి పని చేసి..** ఊటీలో పుట్టిపెరిగిన షీలా తోడా గిరిజనులకు చదువు చెప్పేవారు. ఇక్కడి వారికి దుస్తులపై ఎంబ్రాయిడరీ చేసుకోవడం అలవాటు దీన్ని తోడా ఎంబ్రాయిడరీ అని పిలిచేవారు. ఎంతో కష్టమైన ఈ పనిని ఇక్కడివారు అతి సునాయాసంగా అల్లేస్తారు. దాదాపు 20 రకాల మోటిఫ్‌లుండే ఈ కళ వీరికి మాత్రమే ప్రత్యేకం. నేనూ నేర్చుకోవాలనుకున్నా. కానీ, ఇద్దరు పిల్లల పనులతో సమయం దొరికేది కాదు. వారు పెద్దయ్యే కొద్దీ ఇంటి అవసరాలు పెరగడంతో నేను కూడా ఏదైనా చేయాలనుకున్నా. కుషన్ కవర్లు, బ్యాగులు, టేబుల్‌క్లాత్‌లు సొంతంగా తయారుచేసి విక్రయించేదాన్ని నన్ను చూసి కొందరు గిరిజన మహిళలు తాము కూడా కవర్లు, బ్యాగులు తయారుచేసి ఇస్తామని, వాటిని విక్రయించి పెట్టమని అడిగారు. అది వారిని ఆర్థికంగా నిలబెట్టేలా ఉండాలని 20 మందితో ఒక స్వయం సహాయక బృందాన్ని ఏర్పాటుచేశానంటారు షీలా.

ఆ మహిళాబృందం తయారుచేసిన ఉత్పత్తులను షీలా మార్కెట్‌లో విక్రయించేవారు. కొన్నాళ్లకు సమీప గ్రామాల నుంచి మరికొందరు మహిళలు ఈ బృందంలో చేరడానికి ఆసక్తి చూపించారు. తాము ఎంబ్రాయిడరీ చేసిన శాలువాలను నావద్దకు తీసుకొచ్చారు. వాటిని పర్యాటకులకు అమ్మి పెట్టమని లేదా నన్ను కొనుగోలు చేయమని అడిగారు. ఎంతో కష్టపడి అల్లే షాల్స్‌కు వెంటనే నగదును ఇవ్వగలిగితే తమకు సాయంగా ఉంటుందన్నారు. దాంతో 'శాలోం ఊటీ' పేరుతో సంస్థను ప్రారంభించి వారి ఉత్పత్తులను కొనడం మొదలుపెట్టా. ఆ తర్వాత వాటిని మార్కెట్‌లో విక్రయించేదాన్ని దాదాపు 250 మందిపైగా గిరిజన మహిళలు నాతో కలిసి పనిచేస్తూ నేను చెప్పే ఉత్పత్తులను తయారు చేసేవారు. మరో 200 మంది తాము సొంతంగా ఎంబ్రాయిడరీ చేసిన శాలువాలను మాకు విక్రయించి వెళతారు. ఇప్పుడు వీరందరికీ ముడిసరకును ఇవ్వడం ప్రారంభించా. ప్రస్తుతం ఈ మహిళలంతా వారానికి తలా రూ.5వేలు ఆదాయాన్ని అందుకుంటున్నారు. శాలువాలు సహా బ్యాగులు, దిండు కవర్లు వంటి 20 రకాలకుపైగా ఉత్పత్తులు ఆన్‌లైన్, ఎగ్జిబిషన్ల ద్వారా హైదరాబాద్, బెంగళూరు, ముంబయి, తమిళనాడు తదితర ప్రాంతాలన్నింటిలోనూ అమ్ముడవుతున్నాయి' అంటోన్న షీలా గత రెండు దశాబ్దాలుగా అందిస్తున్న ఈ ప్రోత్సాహం.. ఇప్పుడు వందలమంది గిరిజన మహిళలను ఆర్థికంగా నిలబెట్టింది. ❑

# కండిషనర్ ఇలా కూడా !



**కొన్ని ఉత్పత్తులు గడువు దాటితే ఏం చేయాలో తెలియదు. దీంతో చెత్తబుట్ట పాలు చేస్తాం. అలాంటి వాటిల్లో కండిషనర్ ఒకటి. కానీ దీన్ని ఎన్నో రకాలుగా తిరిగి ఉపయోగించుకోవచ్చని తెలుసా?**

- పొడిబారిన పాదాలు పగుళ్లా? రాత్రిపూట ఈ కండిషనర్ రాసి మృదువుగా మర్దనా చేయండి. తడి ఆరాక సాక్సులు వేసుకొని పడుకొంటే సరి. ఓ వారం ఇలా చేస్తే పాదాల చర్మాన్ని మృదువుగా మార్చడమే కాదు. పగుళ్లూ తగ్గుతాయి.
- దీన్ని చేతివేళ్ల సంరక్షణకీ ఉపయోగించొచ్చు. వేళ్లు అందంగా కనిపించడానికి క్యూటికల్స్, గోళ్లు తొలగిస్తుంటాం కదా! పగుళ్లూ తగ్గుతాయి.
- బిగుతుగా అయిన గాజులు, ఉంగరాలను తీయడానికి సబ్బు నురగను ఉపయోగిస్తాం కదా! కండిషనర్‌ని వాడినా పని తేలిక అవుతుంది. గట్టిగా మారిన గడియలు, సరిగా పనిచేయని జిప్‌లకి దీన్ని రాయండి. తిరిగి గాడిలో పడతాయి.
- కళ తప్పిన చెప్పులు, బూట్లను ఈ కండిషనర్‌లో ముంచిన వస్త్రంతో తుడిచి చూడండి. తిరిగి మెరవడమే కాదు త్వరగా లెదర్ పాడవదు కూడా. దీంతో స్టవ్, ట్యాపులు సింకు వంటివీ శుభ్రం చేయొచ్చు.
- పిల్లల పెయింట్ బ్రష్‌లు ఒక్కో సారి గట్టి పడి పనికిరాకుండా పోతాయి. వాటిని ఈ కండిషనర్ కలిపిన గోరువెచ్చని నీటిలో నానబెట్టి చూడండి. తిరిగి ఎంచక్కా వాడుకోవచ్చు. ❑

# నీటిలో తేలియాడేలా..

ఫ్లవర్ వాజ్‌ల్లో పూలను సర్దడం పాత పద్ధతి. అదే జార్‌లో నీటిలో మునిగి తేలేలా పూలను సర్దడం కొత్త ట్రెండ్. ఇంటికొచ్చే అతిథులను అలరించేలా పూలను రకరకాలుగా తీర్చిది దొద్దచ్చు అంటున్నారు ఇంటీరియర్ నిపుణులు.

- గులాబీ, తులిప్, జెర్బరా, చామంతి వంటి పూలు డైనింగ్ టేబుల్ లేదా టీపాయ్‌పై అలంకరించ డానికి బాగుంటాయి. ముందుగా గదికి తగినట్లుగా పూలను ఎంపిక చేసుకోవాలి. ఎలక్ట్రానిక్ వస్తువుల ప్యాకింగ్‌లో వచ్చే బబుల్ ర్యాప్‌ను గుండ్రంగా కత్తిరించుకుని ఒక్కో పువ్వు అడుగున అతికించాలి. ఇప్పుడు ఆ పూలను సగం నీటితో నింపిన గాజు పాత్రలోకి వేస్తే సరి. అవి మునగకుండా అందంగా తేలుతూ కనిపిస్తాయి. ఎక్కువ సమయం తాజాగానూ ఉంటాయి.



- పొడవాటి గ్లాసుల్లా ఉండే రెండు మూడు జార్స్‌ను ఎంపిక చేసుకోవాలి. విరిసీ విరియని మొగ్గల్లా ఒకేలా ఉండే లేత రంగు గులాబీలను తీసుకోవాలి. వీటి కాడలు పొడవుగా ఉండేలా కట్ చేయాలి. జార్స్‌లో సగంపైగా నీటిని నింపి అడుగున గోళీలను రెండు వరుసలొచ్చేలా వేయాలి. వీటి మధ్యలో గులాబీలనుంచాలి. నీటిలో మునిగి, తేలియాడుతూ.. గులాబీలు చూడచక్కగా ఉంటాయి.
- నాలుగైదు రంగుల తులిప్ పూలను ఎంచుకోవాలి. చిన్న వెడల్పాటి గ్లాసు లేదా గుండ్రని వెడల్పాటి జార్‌లను తీసుకొని అందులో సగం నీటిని నింపాలి. వీటిలో మునిగేలా పూల కాడను కట్ చేయాలి. వీటిని నీటిలో ఉంచగానే గ్లాసు లోపలే కనిపిస్తూ రంగురంగుల పూలు గదికే అందాన్ని తెస్తాయి. ఈ రకమైన పూల అలంకరణతో ఇంటిని మరింత అందంగా మార్చుకోవచ్చు. ❑



# చిన్ని మనసులు జాగ్రత్త !

**పిల్లలు తిరిగి చదువుల్లో పడుతున్నారు. వాళ్లకేం ఒత్తిడి అనుకుంటాం కానీ.. కొత్తవారి మధ్య ఇమడటం నుంచి కొత్త విషయాలు తెలుసుకోవడం వరకు ప్రతిదీ చిన్న బుర్రలపై భారం మోపేదే! అడ్డుకట్ట వేయాలంటే ఈ అలవాట్లు చేయండి.**

- నచ్చిన మొక్కను ఎంచుకోమని కొనివ్వండి. దాని సంరక్షణ బాధ్యత వారికే అప్పగించండి. రోజూ నీరందించడం దాని చుట్టూ శుభ్రం చేయడం, చీడ పీడల గురించి పట్టించుకోవడం సహా వాళ్లనే చూసుకోమనండి. ఆ చిట్టినేస్తం వారి ఒత్తిడి, ఆందోళనలను దూరం చేస్తుంది.
- స్కూళ్లు మొదలయ్యాయంటే చాలు. చదువు తప్ప ప్రతిదీ అనవసరంగానే తోస్తుంది. మనకు ఏమాత్రం సమయం దొరికినా చదవొచ్చుగా, రాయొచ్చుగా అనేస్తాం. నిరంతరం మెదడుని చదువుతో నింపేస్తూ పోతే మానసికంగా అలసిపోతారు. ఓ గంట పెయింటింగ్, డ్యాన్స్.. ఇలా నచ్చినవి చేయనీయండి.
- నచ్చిన విషయం, స్నేహితులతో గొడవ.. ఏదైనా మనతో పంచుకోవడానికి వెనకెనకే తిరుగుతుంటారు. ఈ సారి నుంచి కాగితంపై పెట్టమనండి. ఇదో థెరపీ లాంటిదే ఆలోచించి అక్షరరూపం ఇస్తారు కదా.. ఒత్తిడి దూరమవుతుంది. భావోద్వేగాల పైనా, భావవ్యక్తీకరణ పైనా పట్టు వస్తుంది.



- కొత్త పాఠమో, పద్యమో నేర్చుకోమంటే 'అబ్బా.. అమ్మా' అనేస్తారు కానీ. భాష నేర్చుకోమనండి ఆత్మ విశ్వాసం పెరుగుతుంది. నేర్చుకున్నది ప్రయత్నించే క్రమంలో కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా పెరుగుతాయి.
- ఉదయాన్నే మన అరుపులు, కేకలే వాళ్లకిసుప్రభాతాలు. లేవమనో, ఆలస్యమవుతోందనో.. వాళ్ల కోసమే అరుస్తుంటాం. కానీ, ఆ అరుపులు చిట్టి మెదళ్లపై ప్రతికూల ప్రభావం పడేలా చేస్తాయట. శ్లోకాలు, వ్యా సంగీతం.. వంటివి పెట్టి లేపే ప్రయత్నం చేయండి. మనసు ఆహ్లాదంగా మారుతుంది. ❑

### చెలి చిట్కా



కొవ్వొత్తులని కొద్దిసేపు ఫ్రిజ్‌లో ఉంచి ఆపై వెలిగిస్తే ఎక్కువ సేపు వెలుగుతాయి. ❑

# పన్నీర్ వైట్ గ్రేవీ కూర



**కావలసినవి :** పనీర్ ముక్కలు - పావుకేజీ, నెయ్యి రెండు టేబుల్‌స్పూన్లు, బిర్యానీ ఆకు-ఒకటి, అనాసపువ్వు-ఒకటి, నల్ల యాలక్కాయ- ఒకటి, దాల్చిన చెక్క- అంగుళం ముక్క, పచ్చిమిర్చి-రెండు కస్తూరీ మేథి టీస్పూను , జీడి పప్పు- పావుకప్పు, పాలు పావు కప్పు, పెరుగు-అరకప్పు, ఉప్పు-రుచికి సరిపడా.

**తయారీ :** జీడిపప్పుని పాలలో ఇరవై నిమిషాలపాటు నానబెట్టాలి. తరువాత పేస్టులా రుబ్బుకోవాలి. బాణలిలో నెయ్యి వేసి వేడెక్కనివ్వాలి. కాగిన నెయ్యిలో పచ్చిమిర్చిని చీల్చివేయాలి. దీనిలోనే బిర్యానీ ఆకు, అనాస పువ్వు, యాలక్కాయ, దాల్చిన చెక్క వేసి వేయించాలి. ఇప్పుడు కస్తూరీ మేథి, జీడిపప్పు పేస్టు, పెరుగు, పనీర్ ముక్కలు, రుచికి సరిపడా ఉప్పు వేసి కలిపి పదిహేను నిమిషాలపాటు సన్నని మంటమీద మగ్గనివ్వాలి. నెయ్యి పైకి తేలిన తరువాత దించేసి సర్వ్ చేసుకోవాలి. రోటీ, చపాతీలోకి ఈ గ్రేవి మంచి సైడ్ డిష్. ❑

# దిండుతోనూ వ్యాయామం !

ప్రసవ మయ్యాక క్యాల్షియం తగ్గడం, ఇంటి పనుల్లో భాగంగా గంటల తరబడి నిలుచుని ఉండటం.. ఆడవాళ్లలో త్వరగా మోకాళ్ల నొప్పులకుకారణాలెన్నో. ఇక ఆర్థరైటిస్ కూడా తోడైతే నడవడమూ ఇబ్బందే ! ఉపశమనానికి మంచం మీదచేసే ఈ వ్యాయామాలు ప్రయత్నించేయండి.



- మంచం మీద కాళ్లు కిందకి వేలాడేలా కూర్చోవాలి. కాళ్ల కింద వరకు దిండు అమర్చుకోవాలి. చేతులు వెనక ఆధారంగా చేసుకొని నెమ్మదిగా రెండు కాళ్లను పైకి లేపి, కొన్ని సెకన్లు ఉంచి, నెమ్మదిగా కిందకి దించాలి. ఇలా అయిదు సెట్లు చేస్తే సరి. తర్వాత ఒక కాలిని నేలకి అన్చి, మరోదాన్ని పైకి లేపాలి. వీలైనంత సేపు అలా ఉంచి, మరో కాలితో చేయాలి. అలా ఒక్కో కాలితో అయిదు సెట్లు చేయాలి.
- విశ్రాంతిగా పడుకొని నెమ్మదిగా కాళ్లను ముడవాలి. చేతులు పక్కగా ఉంచాలి. కాళ్లను కాస్త దూరంగా జరిపి, మోకాళ్ల మధ్యలో దిండును పట్టి గట్టిగా అదిమినట్లుగా చేయాలి. ఇలా కొన్ని సెకన్లు ఉంచి, యథాస్థితికి రావాలి. దీన్ని పది సెట్లు చేయాలి.
- సుఖాసనంలో పడుకోండి. చేతులు కాళ్లకు పక్కగా ఉండాలి. మోకాళ్ల కిందుగా దిండును ఏర్పాటు చేసుకోవాలి. నెమ్మదిగా ఒక కాలిని పైకి లేపాలి. పది సెకన్లు ఉంచి, నెమ్మదిగా కిందకి దింపాలి. వీటిని ఉదయం, సాయంత్రం రెండుసార్లు చేస్తే కీళ్లు పట్టేసినట్లు ఉండటం, నొప్పి వంటివి క్రమంగా తగ్గుతాయి. ❑

# ఇవి ఫ్రిజ్‌లో పెడుతున్నారా..

**కనిపించిన ప్రతి ఆహారాన్ని ఫ్రిజ్‌లో పెట్టేయడం మనలో చాలామందికి అలవాటు కానీ, కొన్ని పదార్థాలను ఇలా పెట్టడం వల్ల లాంభం కంటే నష్టమే ఎక్కువట.**

**బ్రెడ్:** దీన్ని ఫ్రిజ్‌లో ఉంచడం వల్ల త్వరగా తేమను కోల్పోయి ముందుగానే పాడవుతుంది. దీన్ని పొడిగా, చల్లగా ఉండే ప్రదేశంలో ఉంచితే సరిపోతుంది. లేదంటే బ్రాడ్ బ్యాగుల్లో భద్రపరచొచ్చు.



**అరటిపండ్లు :** వీటిని ఫ్రిజ్‌లో పెట్టడం కంటే.. గాలి తగలేలా వేలాడదీస్తే సరి. లోపలి చల్లదనంతో కాయ నల్లగా మారిపోయి క్రమంగా తినడానికి పనికి రాకుండా పోతాయి. మరీ పండిపోతే మాత్రం కొద్దిసేపు లోపల ఉంచితే మిగల మగ్గిపోకుండా ఉంటుంది. ❑

## ఆధ్యాత్మికం

# పులి-గిలి

**ఎందుకు మనకు భయం?**


ఖాళీ చేతులతో వచ్చాం, ఖాళీ చేతులతోనే వెళ్లాం అని అందరికీ తెలుసు. కానీ సమస్య మనదాకా వస్తే, గిలగిల లాడిపోతాము. మనం ఎదుర్కొంటున్న సమస్య ఈ భూలోకంలో ఎవ్వరికీ మంచి వుండదన్నట్లుగా తల్లిడల్లిపోతాము.

భయపడే మనల్ని చూసి ఎవరైనా నవ్వితే నా చెప్పులోకాళ్లు పెట్టి నిలబడు, నా బాధ నీకు అర్థమవుతుంది! అని ఎదురు మాట్లాడతాము. మనసు ప్రశాంతం చేసుకుని తాపీగా అదే భయాన్ని బాగా గమనిస్తే, భయమనే పులి చిన్నగా పిల్లిలా మారిపోతుందని తెలుసుకోము. భయపడుతూ కూర్చుంటే అదే గిలి ప్రాణాంతకమవుతుందని ఆలోచించం. గిలి ఎంత పని చేస్తుందో, ఒక సంఘటన చూద్దాం. పట్టణంలో పెద్ద పేరున్న నర్సింగ్ హూమ్ అది. ఆ రోజు డాక్టర్ గారి అబ్బాయి ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లబోతున్నాడు. అప్పుడే ఇద్దరు కరోనా పేషెంట్లు అడ్మిట్ అయ్యారు. వారి కేస్ హిస్టరీ అంతా డాక్టర్ గారి అబ్బాయే నమోదు చేశాడు. వైద్యానికి వచ్చిన వారిలో ఒకరు యూనివర్సిటీ ప్రొఫెసర్ కాగా మరొకరు దినకూలీ. సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చి వైద్యం ప్రారంభించి డాక్టరుగారి అబ్బాయి అమెరికా వెళ్లిపోయాడు. కొన్ని నెలల తర్వాత మాటల సందర్భంలో తను అమెరికా వచ్చే రోజున అడ్మిట్ అయిన రోగుల పరిస్థితి ఎలా ఉందని తండ్రితో వాకబు చేశాడు. తండ్రి బాధగా ఆ ప్రొఫెసర్ అప్పుడే చనిపోయాడు. అని చెప్పాడు. ఆశ్చర్యంగా అదేమిటి ఎందుకలా జరిగింది? అని బాధపడ్డాడు అమెరికా అబ్బాయి. కొద్దిసేపటికి తేరుకుని మరి ఆ కూల పరిస్థితి ఏమిటి? అని అడిగాడు. అందుకు బదులుగా తండ్రి అతడు వెంటనే కోలుకున్నాడు. అంతే కాదు, ఈ మధ్యనే అతడికి బ్లాక్ ఫంగస్ కూడా వచ్చి బాగయ్యింది అని బదులిచ్చాడు. అమెరికా అబ్బాయి ఆశ్చర్యంగా అడ్మిషన్ సమయంలో నేను గమనించింది ఏమిటంటే.. ప్రొఫెసర్ శరీరం పట్ల ఎంతో శ్రద్ధ, ఆరోగ్యం మీద చక్కటి స్పృహ కలిగినవాడు. కూలీ ఆలోచనా విధానం ఈ ప్రాణం ఉంటే ఉండనీ, పోతే పోనీ.. అన్నట్లుగా అనిపించింది అని అన్నాడు. ఏమీ లేదు బాబూ.. ప్రొఫెసర్ తనకు వచ్చిన రోగం గురించి అనేక విషయాలు సేకరించి ఆందోళన చెంది నెత్తిమీదకు తెచ్చుకున్నాడు. అదే కూలీ తనకు ఏమి రోగం వచ్చిందో కూడా పట్టించుకోలేదు. మనం ఇచ్చిన వైద్యాన్ని తీసుకున్నాడు. బతికి బయటపడ్డాడు అని వివరించాడు తండ్రి. నిజమే పులికన్నా గిలి ప్రమాదమంటారు. నాకేమయ్యింది? నాకే ఎందుకొచ్చింది? నాకే ఎందుకిలా జరుగుతోంది. అని ఆలోచిస్తూ కూర్చుంటే మంచికన్నా చెడే ఎక్కువ జరుగుతుంది అని గుర్తించాడు అమెరికా అబ్బాయి.

- ఆర్.సి. కృష్ణస్వామి

## కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేతో
# రెండుదేశాల రాయబారులు భేటీ

**న్యూఢిల్లీ,జూన్ 29:** భారత్‌తో తమ రెండుదేశాల సంబంధాలను పటిష్ఠంచేసుకునే అంశాలపై రెండు అగ్రరాజ్యాలకు చెందిన రాయబారులు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేను ఆయన నివాసంలో కలిసి చర్చించారు. జర్మనీ హైకమిషనర్ ఫిలిప్ ఆకర్‌మ్యాన్, ఆస్ట్రేలియా హైకమిషనర్ బ్యారీ ఓ ఫ్యారెల్‌లు ఇరువురు మల్లి ఖార్జున్‌ను ఆయన నివాసంలోనే కలిసి చర్చలు జరి పారు.



జర్మనీ దేశంలో దౌత్య పరమైన బంధం పటిష్టం చేసుకున్న దేశా ల్లో భారత్ మొట్టమొదటి దేశం అని ఖర్గే పేర్కొన్నారు. ప్రపంచ దేశాల తీరుతో చూసినా, ద్వైపాక్షిక హోదాతో చూసినా జర్మనీ భారత్‌కు అత్యంత కీలకమైన స్నేహ పూర్వకదేశమని పేర్కొ న్నారు. అత్యం త నమ్మకమైన, పర స్పరం గౌరవించుకునే దిశగా రెండుదేశాలు కృషిచేస్తున్నాయని తెలిపారు. అలాగే భారత్ ఆస్ట్రేలియాలకు అనేక అంశాల్లో భావసారూప్యత ఉందని, విభిన్నరంగాల్లో రెండుదేశాలమధ్య పరస్పరసహకారం ఎంతో ఉందని అన్నారు. మా వ్యూహాత్మక భాగస్వామ్యం రెండుదేశాలను మరింత ఉన్నతస్థాయికి చేర్చిందని అన్నారు. రెండుదేశాలమధ్య బంధం మరింత బలపడేందుకు ఉన్న మార్గాలపై ఆస్ట్రేలియా హైకమిషనర్‌తో చర్చించినట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు వెల్లడించారు.

# టైటాన్ శకలాల్లో మానవ అవశేషాలు!



**న్యూయార్క్, జూన్ 29:** అట్లాంటిక్ మహాసముద్రంలో మునిగిపోయిన టైటానిక్ నౌక శకలాల వద్దకు బయల్దేరిన టైటాన్ అనే మినీ జలాంతర్గామి సాహసయాత్ర విషాదాంతమైన విషయం విదితమే. ఇప్పుడు ఆ మినీ జలాంతర్గామి శకలాలు తీరానికి చేరాయి. ఈ క్రమంలో మాన అవశేషాలుగా అను మానిస్తున్న భాగాలను నిపుణులు సేకరించారు. ఈ అవశేషాలను అమెరికాకు చెందిన వైద్య నిపుణులు విశ్లేషించనున్నారని యుఎస్ కోస్ట్ గార్డ్ వెల్లడించింది. ఇటీవల టైటానిక్ శకలాలను వీక్షించేందుకు వెళ్లి టైటాన్ జలాంతర్గామిలో ఈ యాత్ర నిర్వహకుడైన ఓషన్ గేట్ సిఇఒ స్టాక్టన్ రష్, పాకిస్థానీ బిలియనీర్ షాజాదా దావూద్‌తో పాటు ఆయన కుమారుడు సులేమాన్, యుఎఇలో ఉంటున్న బ్రిటిష్ వ్యాపారవేత్త హమీష్ హార్డింగ్, ఫ్రెంచ్ మాజీ నౌకాదళ అధికారి పాల్ హెన్రీ ఉన్నారు. ఇక ఈ మినీ జలాంతర్గామి అదృశ్యమైన కొద్ది గంటలకే విచ్ఛిన్నమైందనే అంచనాలు వెలువడ్డాయి. ఈ ప్రమాదానికి గల స్పష్టమైన కారణాలను గుర్తించడానికి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూసేందుకు గణనీయమైన కృషి అవసరమని ఈ విషాదంపై దర్యాప్తు జరుపుతోన్న కెప్టెన్ జేసన్ వెల్లడించారు. ఇదిలా ఉండగా, కెనడాలోని న్యూ ఫౌండ్‌లాండ్ అండ్ లాబ్రడార్ ప్రావిన్స్‌లో సెయింట్ జాన్స్ ఓడరేవుకు బుధవారం టైటాన్ శకలలు చేరుకున్న విషయం విదితమే. ఈ ప్రమాదానికి కారణాలేంటో తెలుసుకునేందుకు జరుగుతున్న దర్యాప్తులో ఇది కీలక పరిణామమని నిపుణులు అభిప్రాయం వ్యక్తంచేశారు. ఈ సాహసయాత్రలో సులేమాన్ స్థానంలో అతడి తల్లి క్రిస్టిన్ దావూద్ వెళ్లాల్సి ఉంది. అయితే కుమారుడి ఆసక్తిని గమనించిన ఆమె వెనక్కి తగ్గారు. ఈ విషయాన్ని ఆమె వెల్లడించారు. ఆ యాత్రలో భాగం కావాలని నా కుమారుడు ఎంతో ఆసక్తి ప్రదర్శించాడు.



## దేశప్రజలకు మోడీ తొలి ఏకాదశి, బక్రీద్ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ,జూన్ 29: తొలి ఏకాదశి, ఈద్ ఉల్ అధా సందర్భంగాను ప్రధానిమోడీ భారత ప్రజలకు శుభాకాంక్షలు అందచేసారు. ఈదుల్ అధా సందర్భంగా అందరి కుటుంబాల్లో మతసామరస్యం మరింత పెంపొందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేసారు. అలాగే సమాజంలో సర్వమానవ సమానత్వం నెలకొంటుందని ఆయన ఆకాం క్షించారు. భగవాన్ విఠల్ ఆశీస్సులతో దేశ ప్రజలందరూ శాంతి సామరస్య వాతావరణంలో పరస్పరం గౌరవించుకోగలరని మోడీ ఆకాం క్షించారు. గురువారం సంభవించిన ఆషాది ఏకా దశితో విష్ణుమూర్తి నాలుగునెలలపాటు విశ్రాంతి లోకి వెళతారని ప్రజలు విశ్వసిస్తారని, ఈ విశ్రాంతినే చాతుర్మాస్ అని చెపుతుంటారని ప్రజలకు ఈకాలం ఎంతో ప్రాధాన్యతమైనదని అన్నారు. తొలి ఏకాదశిరోజున ప్రజలు మరింత భక్తిప్రపత్తులతో కొనసాగాలని, వర్కారి సాంప్ర దాయం ప్రకారం ప్రజలు పూజలు చేసి భగవాన్ విఠల్ ఆశీస్సులు అందుకోగలరని తెలిపారు.

## రూ.4 కోట్ల బీమా కోసం స్నేహితుడినే చంపి
# తానే చనిపోయినట్లు నమ్మించిన యువకుడు

**ఛండీగఢ్, జూన్ 29:** మానవ జీవితాల్లో ప్రధానంగా మారిన డబ్బు మనుషులను కిరాతకంగా మార్చుతోందని చెప్పడానికి ఇది మరో ఉదాహరణ. వ్యాపారంలో నష్టపోయిన ఓ వ్యక్తి తన పేరున ఉన్న రూ.4 కోట్ల బీమా సొమ్మును కొట్టేసేందుకు ప్లాన్ చేశాడు. స్నేహితుడిని దారుణంగా చంపేసి ఆపై తానే చనిపోయినట్లు నమ్మించే ప్రయత్నం చేశాడు. పంజాబ్‌లో జరిగిందీ ఘటన. హతుడు సుఖ్‌జీత్ సింగ్ భార్య జీవన్‌దీప్ కౌర్ కనిపించడం లేదన్న ఫిర్యాదుతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనకు సంబంధించి రాందాస్ నగర్ ప్రాంతానికి చెందిన గురుప్రీత్ సింగ్, ఆయన భార్య ఖుష్‌దీప్ సింగ్, మరో నలుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వ్యాపారంలో నష్టపోయిన గురుప్రీత్ తన భార్య మరో నలుగురు, సుఖ్వందర్ సింగ్ సంగ్త, జస్పాల్ సింగ్, దినేశ్ కుమార్, రాజేశ్‌కుమార్‌తో కలిసి సుఖ్‌జీత్ హత్యకు కుట్ర పన్నాడు. అతడిని చంపి తానే చనిపోయినట్లు నమ్మించడం ద్వారా తన పేరున ఉన్న రూ.4 కోట్ల బీమా సొమ్మును సొంతం చేసుకుని అప్పుల నుంచి బయటపడాలని పథకం వేశాడు. సుఖ్‌జీత్‌ను చంపే ఉద్దేశంతో గురుప్రీత్ అతడితో స్నేహం చేశాడు. ఈ క్రమంలో ఈ నెల 19న సుఖ్‌జీత్ హఠాత్తుగా అదృశ్యమయ్యాడు. తన భర్త కనిపించడం లేదంటూ అతడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు పాటియాలా రోడ్డులోని ఓ కాలువ వద్ద సుఖ్‌జీత్ మోటార్ సైకిల్, చెప్పులను గుర్తించారు. దీంతో అతడు ఆత్మ హత్య చేసుకుని ఉంటాడని భావించారు. మరో వైపు గుర్‌ప్రీత్ కొన్ని రోజులుగా తన భర్త కోసం మద్యం కొంటున్నట్లు సుఖ్‌జీత్ భార్య పోలీసులకు తెలిపింది. దీంతో ఆ దిశగా విచారణ జరిపిన పోలీసులకు గురుప్రీత్ రోడ్డు ప్రమాదంలో చనిపోయినట్లు అతడి కుటుంబసభ్యులు తెలిపారు. వాని సమాధానంతో అనుమానించిన పోలీసులు గురుప్రీత్ కుటుంబసభ్యులను మరోమారు ప్రశ్నించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. రూ.4 కోట్ల ఇన్సూరెన్స్ డబ్బు కోసమే ఈ నాటకం ఆడారని, గురుప్రీత్ బతికే ఉన్నాడని నిర్ధారించుకున్నారు. మరోవైపు గురుప్రీత్ రోడ్డు ప్రమాదంలో మరణించినట్లు ఆయన కుటుంబసభ్యులు రాజ్‌పురా పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 20న ఫిర్యాదు చేసినట్లు తేలింది. అంతకుముందు రోజులు సుఖ్‌జీత్‌ను మద్యం మత్తులో ముంచి అపస్మారక స్థితిలోకి తీసుకెళ్లాడు. ఆ తర్వాత అతడి దుస్తులు విప్పి తాను వేసుకుని, తన దుస్తులను అతడికి తొడిగాడు. ఆపై ట్రక్కు కిందకి తోసి ఎవరూ గుర్తుపట్టకుండా నుజ్జునుజ్జు చేశాడు. చివరికి విషయం వెలుగులోకి రావడంతో అందరూ జైలుపాలయ్యారు.

# రథయాత్ర ప్రమాదంపై మేజిస్టీరియల్ విచారణ
### మృతులు, గాయపడిన వారికి ఆర్థికసాయం: త్రిపుర సిఎం మాణిక్‌సాహా

**అగర్తలా,జూన్ 29:** త్రిపురలో నిర్వహించిన ఉల్టారథయాత్ర ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం మరో 15 మందికి తీవ్రగాయాలు జరిగిన సంఘటనపై ముఖ్యమంత్రి మాణిక్‌సాహా దర్యాప్తునకు ఆదేశించారు. త్రిపురలోని ఉనాకోటి జిల్లాలో ముందురోజు రథానికి 133కెవి విద్యుత్‌వైర్లు తగిలి షాక్ ఇవ్వడంతో ఏడుగురు అక్కడికక్కడేచనిపోగా మరో 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటనపై మెజిస్టీరియల్ విచారణకు ఆదేశించామని, నివేదిక అందిన వెంటనే చర్యలు తీసుకుంటామని సాహా చెప్పారు. ముఖ్యమంత్రి స్వయంగా హోంశాఖను పర్యవేక్షిస్తున్నారు. ప్రమాద వార్త తెలిసిన వెంటనే కుమార్‌ఘాట్‌కు రైలులో వెళ్లి ప్రమాదంపై ఆరాతీసారు. రథయాత్ర ఏడురోజుల అనంతరం ఈ రథం తిరిగి జగన్నాద్ బారి దేవాలయానికి వెళుతున్న సమయంలో ఈప్రమాదం చోటుచేసుకుంది. సీఎం సాహా చికిత్స పొందుతున్నవారిని ఆసుపత్రికివెళ్లి పరామర్శించారు. నాలుగులక్షలు మృతుల కుటుంబాలకు, 2.5 లక్షల రూపాయలు తీవ్ర గాయాలపాలయినవారికి, 75వేల రూపాయలు స్వల్పగాయాలయినవారికి అందిస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే ప్రధానమంత్రి రెండులక్షల రూపాయలు చొప్పున మృతుల కుటుంబాలకు



ప్రకటించారు. 50వేల రూపాయలు గాయపడినవారికి పిఎం రిలీఫ్‌ఫండ్‌నుంచి అందిస్తారు. చికిత్సపొందుతున్న వారి పూర్తి ఖర్చులనుప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. అవసరమైతే గాయపడినవారికి బయట ఆసుపత్రుల్లో చికిత్సకు కూడా పంపిస్తుందని, ఆఖర్చుకూడా ప్రభుత్వమే భరిస్తుందని సాహా తెలిపారు. రాష్ట్ర విద్యుత్‌మంత్రి రతన్‌లాల్‌నాథ్ విద్యుత్ శాఖ డిజిఎం కుమార్‌ఘాట్ సర్కిల్ అధికారులను ఈసంఘటనపై పూర్తి విచారణజరిపి నివేదిక ఇవ్వాలనికోరినట్లు సోషల్‌మీడియా పోస్టుపెట్టారు. తాను త్రిపురలో లేనని, సంఘటన వివరాలను స్థానిక ఎమ్మెల్యే భగబాన్‌దాస్, ఇతర అధికారులను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు.

## సుశాంత్ మృతికేసులో కీలక సాక్ష్యాలు లభ్యం
### మహారాష్ట్ర డిప్యూటీ సిఎం ఫడ్నవీస్

**ముంబై, జూన్ 29:** బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మరణంపై మిస్టరీ ఇంకా వీడట్లేదు. తాజాగా ఈ కేసుపై మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసుకు సంబంధించిన కీలకమైన సాక్ష్యాలను సేకరించినట్లు తెలిపారు. మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాలను వెల్లడించారు. సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మృతిపై జరుగుతున్న సిబిఐ దర్యాప్తు గురించి దేవేంద్ర ఫడ్నవీస్ స్పం దిస్తూ,' ఈ కేసులో తొలుత ఉన్న సమాచారం వాళ్లూవీళ్లు చెప్పిన మాటల ఆధారంగానే ఉంది. కానీ ఆ తర్వాత కొంతమంది ఈ కేసుకు సంబంధించి తమ వద్ద బలమైన సాక్ష్యాలు ఉన్నాయని చెప్పారు. దానిపై మేం చర్యలు చేపట్టాం. వారి వద్ద ఉన్న ఆధారాలను పోలీసులకు సమ ర్పించాలని కోరాం. ప్రాథమిక సాక్ష్యాలను సేక రించాం. ప్రస్తుతం వాటి విశ్వస నీయతను అధికారులు పరిశీలిస్తున్నారు. దర్యాప్తు కొన సాగుతోంది. ఈ దశలో నేను కేసు గురించి ఏం చెప్పలేను' అని వెల్లడించారు. 2020 జూన్ సుశాంత్



సింగ్ రాజ్‌పుత్ ముంబైలోని తన అపార్ట్‌మెంట్‌లో విగత జీవిగా కనిపించిన విషయం విదితమే. ఆయన మృతి బాలీవుడ్‌తో పాటు దేశ వ్యాప్తంగా సినీ అభిమానులను షాక్‌కు గురిచేసింది. తొలుత ఆయనది ఆత్మహత్య అని వార్తలు వచ్చాయి. అయితే సుశాంత్ మృతితో కుట్ర కోణం ఉందని ఆయన కుటుంబసభ్యులు ఆరోపించారు.

దీంతో ఈ కేసులో సిబిఐ దర్యాప్తు చేపట్టింది. అయితే మూడేళ్లు గడచినా, ఇప్పటి వరకు ఈ కేసులో ఎలాంటి పురోగతి లభించకపోవడం విశేషం. మరోవైపు సుశాంత్ మరణానికి వారం రోజుల ముందే ఆయన మాజీ మేనేజర్ దిశా సాలియన్ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందారు.

## కొలీజియంలోకి జస్టిస్ బి.ఆర్ గవాయ్ జస్టిస్ సూర్యకాంత్

**న్యూఢిల్లీ, జూన్ 29:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని కొలీజియంలో మార్పులు చేర్పులు జరిగాయి. కొలీజియం సభ్యులు జస్టిస్ కె.ఎం.జోసెఫ్, జస్టిస్ అజయ్ రస్తోగీ పదవీ విరమణ చేయడంతో వారి స్థానంలో జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ సూర్యకాంత్‌లను సిజెఐ తీసుకున్నారు. కొత్త కొలీజియంలో సిజెఐతో పాటు, జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ సూర్యకాంత్‌లు సభ్యులు. వీరిలో జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ సూర్యకాంత్‌లకు భవిష్యత్తులో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం వేసవి సెలవుల్లో ఉన్న సర్వోన్నత న్యాయస్థానం వచ్చే నెల 3న తెరుచుకోనుంది. ఇటీవల ముగ్గురు న్యాయమూర్తులు పదవీ విరమణ చేయడంతో సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్య పూర్తి సామర్థ్యమైన 34 సభ్యుల నుంచి 31కి తగ్గిపోయింది. జులై 8న జస్టిస్ కృష్ణమురారి కూడా పదవీ విరమణ చేయనున్నారు. దీంతో ఈ సంఖ్య 30కి పరిమితం కానుంది. ఈ ఖాళీలను కొత్త కొలీజియం భర్తీ చేయాల్సి ఉంటుంది. హైకోర్టు న్యాయమూర్తుల పేర్లను సిఫార్సు చేసే ముగ్గురు సభ్యుల కొలీజియంలోనూ ఒక మార్పు జరిగింది. జస్టిస్ కె.ఎం.జోసెఫ్ స్థానంలో జస్టిస్ సంజీవ్ ఖన్నా వచ్చారు. సిజెఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్, జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ ఇందులోని ఇతర సభ్యులు.

## ప్రభుత్వ ఉద్యోగ పరీక్షకు ఒకరికి బదులు వేరొకరు
# నకిలీల భరతం పట్టిన కృత్రిమ మేధ

**లక్నో, జూన్29:** ఉద్యోగ నియామకం కోసం నిర్వహించిన పరీక్షకు అసలు అభ్యర్థి స్థానంలో హాజరైన నకిలీలను కృత్రిమ మేధ పట్టించింది. ఉత్తరప్రదేశ్‌లో విలేజ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఉద్యోగాలకు రాత పరీక్ష నిర్వహించారు. అసలైన అభ్యర్థులకు బదులుగా పరీక్షకు హాజరైన వారిని పోలీసులు అరెస్టు చేశారు. కృత్రిమ మేధ ఆధారిత ఫేస్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్ సాయంతో వీరి మోసం బయటపడినట్లు అధికారులు తెలిపారు. అత్యధికంగా లక్నోలో 11 మంది నకిలీ అభ్యర్థులు పట్టుబడ్డారు. గౌతమ్ బుద్ధ నగర్, ఘాజియాబాద్ జిల్లాల్లో 12 మందిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. నకిలీ అభ్యర్థుల్లో ఓ మహిళ కూడా ఉన్నారని తెలిపారు. యూపి సబార్టినేట్ సర్వీసెస్ కమిషన్ నిర్వహించిన పరీక్షల్లో మొత్తం 87 మంది నకిలీ అభ్యర్థులను అరెస్ట్ చేశామని పోలీసులు తెలిపారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మార్గదర్శకత్వంలో పరీక్షలను ఎటువంటి అవకతవకలు జరగకుండా నిర్వహించడానికి యుపిఎస్ఎస్ఎస్సీ అన్ని ప్రయత్నాలు చేసింది. పరీక్షా కేంద్రంలో కార్యకలాపాలను ప్రత్యక్ష ప్రసారం చేయడంతో నిశితంగా పరిశీలించి, పర్యవేక్షించడం జరిగింది అని సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. అధునాతన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఫేస్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్, టెక్నాలజీని ఉపయోగించడం, స్పెషల్ టాస్క్ ఫోర్స్, స్థానిక పోలీసు యంత్రాంగం క్రియాశీల మద్దతుతో మంగళవారం 87 మంది నకిలీ అభ్యర్థులు పట్టుబడ్డారు అని చెప్పారు. లక్నోలో అత్యధికంగా 11 మంది, బాందాలో 10, అలీగఢ్ 8,
కాన్పూర్ 8, వారణాసి 8, ఘాజియాబాద్ 7, గోరఖ్‌పూర్ 6, అజంగఢ్ 5, గౌతమ్ బుద్ధనగర్ 5, మీర్జాపూర్ 5, ఆగ్రా 4, ఝాన్సీ 4, బస్తీ 2, బరేలీ, మీరట్, ప్రయాగ్‌రాజ్, మొరాదాబాద్‌లో ఒక్కొక్కరిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. నిందితులపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు.



# వంశపారంపర్య, ఓటు బ్యాంకు రాజకీయాలకు చెక్ పెట్టిన బిజెపి
### బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా

**జైపూర్, జూన్ 29:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ అమెరికాలో ఇటీవల జరిపిన తన పర్యటనలో భాగంగా అంతరిక్షం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, సాంకేతిక మద్దతు ఒప్పందాలపై సంతకాలు జరిగాయని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా గురువారం అన్నారు. అయితే గతంలో ప్రధానమంత్రులు జరిపే విదేశీ పర్యటనలు ఉగ్రవాదంపై చర్చలు జరపడానికి మాత్రమే పరిమితమయ్యేవని ఆయన అన్నారు. రాజస్థానలోని భరత్‌పూర్‌లో నిర్వహించిన ర్యాలీ సందర్భంగా బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ప్రసంగిస్తూ పైవిధంగా అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలో వచ్చాక వంశపారంపర్య, ఓటుబ్యాంకు రాజకీయాలను రూపుమాపిందంటూ ప్రత్యర్థి పార్టీలను దుయ్యబట్టారు. అలాగే, దేశంలోని పార్టీలన్నీ కుటుంబ పార్టీలుగా తయారయ్యారని, కానీ బిజెపి పార్టీయే ఓ కుటుంబంగా ఉంటుందని, అలాగే వ్యవహరిస్తుందని జెపి నడ్డా అన్నారు. ఇంతకుముందు ప్రధానమంత్రులు అమెరికా పర్యటనలకు వెళ్లినప్పుడు ఆ పర్యటలను కేవలం ఉగ్రవాదాన్ని ఎలా ఎదుర్కోవాలా అనే అంశంపైనే చర్చలు జరిపేందుకు ఉపయోగించుకునే వారని, కానీ ప్రధాని మోడీ ఇటీవల అమెరికా పర్యటలనకు వెళ్లినప్పుడు అంతరిక్షం, ఎఫ్‌డిఐ, సాంకేతిక మద్దతు వంటి ఒప్పందాలపై సంతకాలు చేశారని ఆయన అన్నారు. ప్రస్తుతం భారత్ గురించి మాట్లాడేటప్పుడు ఎవరూ కూడా పాకిస్థాన్ గురించి ప్రస్తావించరని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా పేర్కొన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో దేశాన్ని సురక్షితంగా ఉంచుకునే సామర్థ్యాన్ని మనం అందిపుచ్చుకున్నామని ఆయన అన్నారు. భరత్‌పూర్‌లో నిర్వహించిన ర్యాలీలో ప్రసంగించడానికి ముందు జెపి నడ్డా ఇక్కడ కొత్తగా నిర్మించిన బిజెపి కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. కాగా, కార్యక్రమానికి రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి వసుంధరారాజే తదితర నేతలు హాజరయ్యారు. అలాగే రాజస్థాన్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత రాజేంద్ర రాథోడ్ భరత్‌పూర్‌లో మీడియాతో మాట్లాడుతూ యూనిఫామ్ సివిల్ కోడ్ అవసరమెంతమైనా ఉందన్నారు. అందరికీ ఒకే చట్టం ఉండాలని అంటూ దీనిపై పార్టీ కేంద్ర నాయకత్వం నిర్ణయం తీసుకోవాలి ్ ఉందని ఆయన అన్నారు. ద్వంద్వ చట్టాలతో దేశం ఎలా పనిచేస్తుందని, ఎలా ముందుకెళుతుందని అంటూ ఏకరూప సివిల్ కోడ్ అవసరాన్ని మంగళవారం ప్రధానమంత్రి నరేంద్రమోడీ నొక్కి చెప్పారు.

యుసిసి అంశాన్ని ప్రతిపక్షా పార్టీలు సాకుగా తీసుకుని ముస్లిం సమాజాన్ని తప్పుదోవ పట్టిం చడమే కాకుండా ముస్లింలను రెచ్చగొడుతున్నాయని ఆయన ఆరోపించారు.



## రష్యాపై తిరుగుబాటులో అసలు ప్రిగోజిన్ ప్లాన్ ఏమిటి?

**మాస్కో, జూన్29:** రష్యాలో తిరుగబాటు చేసిన వాగ్నర్ బాస్ ప్రిగోజిన్ రక్షణశాఖలో ఇద్దరు వ్యక్తులను లక్ష్యంగా చేసుకొన్నాడని అమెరికా పత్రిక వాల్‌స్ట్రీట్ పేర్కొంది. వీరిని బంధించాలనే లక్ష్యంతో అతడు రొస్తోవ్ ఆన్ డాన్‌లోని సైనిక స్థావరాన్ని ఆధీనంలోకి తీసుకొన్నాడని వెల్లడించింది. రక్షణ మంత్రి సెర్గీ షోయిగు, ఆర్మీ జనరల్ గెరసిమోవ్ ఉక్రెయిన్ సైనిక స్థావరాన్ని ఆధీనంలోకి తీసుకొన్నాడని వెల్లడించింది. రక్షణ మంత్రి సెర్గీ షోయిగు, ఆర్మీ జనరల్ గెరసిమోవ్ ఉక్రెయిన్ సరిహద్దుల సందర్శనకు వచ్చిన సమయంలో తన కుట్రను అమలు చేయాలని ప్రిగోజిన్ భావించాడు. ఈ కుట్రను రెండు రోజులు ముందే రష్యా ఫెడరల్ సెక్యూరిటీ సర్వీస్ పసిగట్టింది. దీంతో ప్రిగోజిన్ కూడా చివరి నిమిషంలో తన పథకాన్ని పూర్తి చేసుకుని మాస్కో దిశగా కిరాయి సైన్యంతో కవాతు మొదలుపెట్టాడు. ఈ క్రమంలో మార్గం మధ్యలో ఉన్నరొస్తోవ్ ఆన్ డాన్‌లోని సైనిక స్థావరాలను వాగ్నర్ గ్రూప్ ఆక్రమించుకొంది. ప్రిగోజిన్ తిరుగుబాటును నిలిపివేసే సమయానికి ఈ కిరాయి సైన్యం మాస్కో వైపు పయనం మొదలుపెట్టింది. ఈ మొత్తాన్ని చూస్తే కీలక సైనిక నాయకత్వాన్ని బంధించాలనే ఉద్దేశంలో ప్రిగోజిన్ ఉన్నాడని ఐరోపాకు చెందిన భద్రతా నిపుణులు వెల్లడించారు. కాకపోతే అతడి వద్దఖచ్చితమైన ప్రణాళిక ఉందనడానికి ఆధారాలు లేవన్నారు. మరోవైపు రష్యా సైన్యంలోని ఓ కీలక కమాండర్‌కు కూడా ప్రిగోజిన్ తిరుగుబాటు చేస్తాడనే విషయం తెలుసని అమెరికా పత్రికలు పేర్కొన్నాయి. ఈ తిరుగుబాటు మొదలయ్యాక అతడే ప్రిగోజిన్‌ను వెనక్కి తగ్గాలని కోరాడని పేర్కొన్నాయి. ఈ రకంగా తాను పుతిన్ పక్షం వహిస్తున్నట్లు సంకేతాలు పంపినట్లు వెల్లడించాయి. ఐరోపాలోని ఇంటెలిజెన్స్ వర్గాలు ప్రిగోజిన్ పథకాల గురించి రష్యా భద్రతా దళాల్లోని కొన్ని వర్గాలకు తెలి సినా ఉన్నత స్థాయిలోని వారికి తెలియ జేయలేదని చెబుతున్నాయి. అతడి పథకాలు విజయవంతం కావాలని ఆశించినట్లు పేర్కొన్నాయి.

## ఆఫ్రికా టీనేజర్‌ను కాల్చి చంపిన పోలీసులు ఫ్రాన్స్‌లో విధ్వంసం

**ఫ్రాన్స్, జూన్29:** ఉత్తర ఆఫ్రికా జాతీయుడైన 17 ఏళ్ల టీనేజర్‌ను పోలీసులు కాల్చిం చంపడంపై ఫ్రాన్స్ అట్టుడుకుతోంది. పారిస్ శివారులోని నాంటెర్రిలో ట్రాఫిక్ స్టాప్ ప్రాంతంలో కుర్రాడిని పోలీసులు కాల్చి చంపడంపై నిరసనలు వెల్లువెత్తాయి. పోలీస్ స్టేషన్‌పై టపాసులు విసిరిన నిరసకారులు కార్లకు మంటపెట్టారు. వరుసగా రెండో రాత్రి కూడా అల్లర్లు కొనసాగాయి. ఆందోళనకారులను అడ్డుకునేందుకు లీల్లీ, టౌలౌస్ నగరాల్లో పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు. అమీన్స్, డిజోన్, ఎస్సోలోను అశాంతి నెలకొంది. పారిస్‌లోని మరికొన్ని ప్రాంతాల్లోనూ ఘర్షణలు జరుగుతున్నట్లు స్థానిక మీడియా పేర్కొంది. పారిస్ తూర్పు దిక్కున ఉన్న మాంట్రూయిల్ టౌన్ హాల్‌పైకి నిరసకారులు డజన్ల కొద్దీ టపాసులను విసురుతున్న వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. టీనేజర్‌పై పోలీసుల కాల్పులను ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మా న్యుయేల్ మక్రాన్, వివరించలేని, క్షమించ రానివిగా పేర్కొన్నారు. నాంటెర్రిలో ట్రాఫిక్ తనిఖీల సందర్భంగా 17 ఏళ్ల నయెల్ అనే డెలివరీ వాహన డ్రైవర్‌పై అనుమానంతో పోలీసులు కాల్పులు జరిపారు.

## షహబాద్ డెయిరీ హత్యకేసులో 640 పేజీల ఛార్జిషీట్
### నిందితుడికి మరణశిక్ష విధించాలని పోలీసుల వాదనలు

**న్యూఢిల్లీ,జూన్ 29:** ఢిల్లీలోని షాబాద్ డైయిరీవద్ద జరిగిన బాలిక హత్యకేసులో మాజీ బాయ్‌ఫ్రెండే నిందితుడని తేలింది. నిందితుడు కాపుకాచి ఆయువతిని అనేక సార్లు పొడవడంతో తీవ్ర రక్తస్రావంతో ఆ బాలిక చని పోయింది. ఈకేసును నెలరోజుల్లోపే ఛేదించి ఢిల్లీ పోలీసులు 640



పేజీల ఛార్జిషీటును దాఖలుచేసారు. రోహిణి కోర్టులో గురువారం అభియోగపత్రం దాఖలయింది. లైంగిక వేధింపులు, హత్య సెక్షన్లకింద నిందితుడు సాహిల్‌పై కేసునమోదుచేసారు. ఐపిసి 302, 354ఎ, 509 కింద కేసులునమోదుచేసినట్లు స్పెషల్ కమిషనర్ దీపేందర్‌పాథక్ తెలిపారు. అంతేకాకుండా సాహిల్‌పై పోక్సో చట్టం సెక్షన్ 3(2)(ఐ) ఎస్సీఎస్టీ చట్టం, ఆయుధచట్టం సెక్షన్ 25,27 కింద కూడా కేసులునమోదుచేసారు. బాధితురాలి తండ్రి నిందితుడికి ఖచ్చితంగా ఉరిశిక్ష పడాల్సిందేనని పేర్కొన్నారు. పోలీసులు సమర్థవంతంగా శరవేగంగా దర్యాప్తుచేసారని చెప్పాడు. ఉత్తరప్రదేశ్‌నుంచి వచ్చిన ఈ కుటుంబం చిన్న సింగిల్‌బెడ్‌రూమ్ ఇంటిలో నివసిస్తున్నారు. తల్లితండ్రులతోపాటు ఆ బాలిక మరో పదేళ్ల సోదరుడు ఉన్నారు. తన అక్కకు ఏమయిందోకూడా తెలుసుకోలేని వయసు ఆతడిది. పదోతరగతి పరీక్షలురాసిన ఈ బాలిక ఇటీవలే ఉత్తీర్ణురాలయినట్లు తెలిపింది. న్యాయవాది అవుతానని ఆమె చెప్పేదని, ఆలోపు ముందు ఇంటర్మీడియేట్ పూర్తిచేస్తానని కూడా చెప్పింది. బాలిక తండ్రి మాట్లాడుతూ ఆమె ఎంతో తెలివైనదని, చలాకీగా ఉంటుందని చదువు అంటే ఎంతో ఇష్టమని చెప్పారు. ఇంటిచుట్టుపక్కలవారికి కూడా ఎంతో సాయం చేసేదని తన తమ్ముడు అంటే ప్రాణంగా చూసుకునేదని ఆతడు చెపుతూ ఆమె మరణవార్త ఆతడిని షాక్‌కు గురిచేసిందని, తన అక్కను ఆతడు ఎప్పటికీ మరువలేడని చెప్పారు. స్పెషల్ సిపి మాట్లాడుతూ నెలరోజుల్లోపే మొత్తం ఆధారాలన్నింటినీ సేకరించి ఛార్జిషీటు దాఖలుచేసినట్లు తెలిపారు. నిందితుడికి మరణశిక్ష విధించడమే సరైన శిక్ష అని స్పెషల్ సిపి కూడా అన్నారు.

# అమెరికా కాన్సులేట్ బయట కాల్పులు దుండగుడితోపాటు సెక్యూరిటీగార్డు మృతి

**జెడ్డా,జూన్ 29:** సౌదీఅరేబియాలోని ఓడరేవునగరం జెడ్డాలో ఉన్న అమెరికా కాన్సులేట్‌కార్యాలయం బయట ఆగంతకుడు జరిపిన కాల్పుల్లో నేపాల్ సెక్యూరిటీ గార్డు చనిపోయాడు. గుర్తుతెలీని దుండగుడు అకస్మాత్తుగా కాల్పులుప్రారంభించడంతో కాన్సులేట్ బయట సెక్యూరిటీ ఉన్న నేపాలి సెక్యూరిటీ ఎదురుకాల్పులకు తెగబడ్డాడు. ఈ కాల్పుల్లో ఇరువురూ చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. అమెరికా, సౌదీ అరేబియా రెండుదేశాలు



కూడా ఈ కాల్పుల సంఘటనను ధృవీకరించాయి. ఒక వ్యక్తి కారులో వచ్చి జెడ్డాలోని గవర్నరేట్ కార్యాలయం పక్కనే ఉన్న అమెరికన్ కాన్సులేట్ భవనం వద్ద నిలిపాడు. దీనితో అనుమానం వచ్చిన సెక్యూరిటీ ఆతడిని వివరాలుప్రశ్నించడంతో కాల్పులకు దిగాడు. ఫలితంగా జరిగిన ఎదురుకాల్పుల్లో ఆతడు చనిపోయినట్లు సౌదీ అదికారులు తెలిపారు. అమెరికా పౌరులు ఎవరూ ఈ కాల్పులఘటనలో చనిపోలేదని కాన్సులేట్ అధికారులు ప్రకటించారు. ఈసంఘటనపై దర్యాప్తు జరుగుతున్నందున కాన్సులేట్ కార్యాలయం సౌదీ అదికారులకు టచ్‌లోనే ఉందని అమెరికా విదేశాంగశాఖ ప్రకటించింది. జెడ్డాలోని కాన్సులేట్ గత కొంతకాలంగా ముష్కరులకు టార్గెట్‌గా ఉంది. 2016 నుంచి హింసాత్మక ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఒక వ్యక్తి ఆనాడు డా.సులేమాన్ ఫకీ ఆసుపత్రివద్ద ఉన్నట్లు గుర్తించిన అధికారులు ఆతడిని వెంబడించి పట్టుకోడానికి ప్రయత్నిస్తే వెంటనే ఆతడు ఆత్మాహుతికి పాల్పడ్డాడు. తన నడుముకు చుట్టుకున్న బెల్ట్‌బాంబును పేల్చేసుకున్నాడు. ఈసంఘటనలో ఆగంతకుడు చనిపోవడంతో పాటు మరో ఇద్దరు గాయపడ్డారు. దాడులకు పాల్పడిన ఐదుగురిలో ముగ్గురు అక్కడే చనిపోయారు. మరో ఇద్దరు గాయపడ్డారు. 2013లో సౌదీ అరేబియా కోర్టు ఒక వ్యక్తికి మరణశిక్ష విదించింది. 2004 దాడులకు సంబంధించిన విచారణలో ఈ శిక్ష వేసింది.

## మధ్యప్రదేశ్ సిఎంపై పోస్టర్లు - కాంగ్రెస్‌కు ఫోన్‌పే హెచ్చరిక!

**భోపాల్, జూన్ 29:** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కర్ణాటకలో మాదిరిగానే మధ్యప్రదేశ్‌లోనూ అధికార, ప్రతిపక్షాల మధ్య పోస్టర్ యుద్ధం మొదలైంది. అయితే బిజెపిని ఉద్దేశించి కాంగ్రెస్ వెలువరించిన పోస్టర్లపై అభ్యంతరం వ్యక్తమైంది. డిజిటల్ పేమెంట్స్ సంస్థ ఫోన్‌పే ఈ పోస్టర్లపై మధ్యప్రదేశ్ కాంగ్రెస్‌కు హెచ్చరిక పంపింది. చట్ట




పరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. ఇంతకీ ఏం జరిగిందంటే..ఈ యేడాది మధ్యప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో బిజెపి, కాంగ్రెస్ పోస్టర్ వార్ మొదలుపెట్టాయి. ఆ పోస్టర్ల మీద ప్రత్యర్థి ఫోటోతో పాటు క్యూఆర్ కోడ్‌ను ముద్రిస్తున్నాయి. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఫోటోలు, క్యూఆర్ కోడ్స్ ఉంటున్నాయి. అంతేకాకుండా ఫోన్‌పే బ్రాండ్ నేమ్, లోగో కూడా కనిపిస్తున్నాయి. ఈ చిత్రాలను మధ్యప్రదేశ్ కాంగ్రెస్ తన ట్విట్టర్ ఖాతాలో షేర్ చేసి, రాష్ట్ర ప్రభుత్వంలో ఒక పని జరగాలంటే 50శాతం కమీషన్ ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొందని విమర్శలు గుప్పించింది. ఇప్పుడు దీనిపై ఫోన్‌పే స్పందించింది. 'మా బ్రాండ్ లోగో దుర్వినియోగాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. మాకు ఏ రాజకీయ పార్టీ లేక ప్రచారంతో సంబంధం లేదు. ఫోన్ పే లోగో, మా సంస్థకు చెందిన రిజిస్టర్ ట్రేడ్‌మార్క్ దీని అనధికారిక వినియోగంపై చట్టపరమైన చర్యలు తీసుకునే వీలుంది.

# పర్యావరణ పరిరక్షణ పౌరులందరి బాధ్యత

## ఉద్బోధించిన పలువురు వక్తలు

**జగ్గయ్యపేట, జూన్ 29, ప్రభాతవార్త :** సకల జీవరాశి ఉనికికి ప్రమాద ఘంటికలు మోగించే కాలుష్య సమస్యల నుండి బయట పడేందుకు పర్యావరణ పరిరక్షణ పౌరులందరు ప్రాథమిక బాధ్యతగా స్వీకరించాలని, మొక్కలను నాటి వాటిని సంరక్షించుకోవటం అత్యావశ్యమని పలువురు వక్తలు ఉద్బోదించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని సెయింట్ ఆన్స్ అమెరికన్ హాస్పటల్ అనుబంధ సంస్థ సర్వజన స్నేహ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ ఆకాంక్షిస్తూ అవగాహన సభ, భారీ ర్యాలీ, మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఎస్‌జిఎస్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఈకార్యక్రమంలో టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ఏపి ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను సతీమణి, విమలాభాను ఫౌండేషన్ చైర్‌పర్సన్ సామినేని విమలాభాను, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. విద్యాసంస్థలు, కర్మాగారాల వారు పర్యావరణను రక్షించుకునేందుకు బాధ్యత వహించాలని, ప్రభుత్వం కూడా ఎంతో సహాయ సహకారాలను కూడా అందిస్తుందని, ఆరోగ్యకరమైన జీవన విధానాల కోసం మార్పు అవసరమని తమ ప్రసంగాల్లో నాయకులు ఉద్ఘాటించారు. స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్స్ తుమ్మల ప్రభాకర్, హాఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, కౌన్సిలర్ వట్టెం మనోహర్, కెసిపి సిమెంట్స్ ఉపాధ్యక్షులు మధుసూదనరావు, పట్టణ ఎస్ఐ బి వెంకటరామారావు, అటవీ అధికారి సాగర్, సెయింట్ ఆన్స్ సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు, పలు సామాజిక సంస్థల సభ్యులు పాల్గొన్నారు. సభానంతరం పట్టణ వీధుల్లో భారీ ఎత్తున పర్యావరణ అవగాహన ర్యాలీ నిర్వహించారు.

# భక్తి ప్రపత్తులతో తొలి ఏకాదశి వేడుకలు


వెండి ఆలయం వద్ద తొలి ఏకాదశి వేడుకల్లో భక్తులు

**జగ్గయ్యపేట, జూన్ 29, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ, మండల ప్రాంతంలో తొలి ఏకాదశి పర్వదిన వేడుకలు గురువారం వైభవంగా జరిగాయి. పట్టణంలోని సంపూర్ణ వెండి శ్రీమహాలక్ష్మి అమ్మవారి ఆలయం, ఆనందసాయి మందిరం, రుక్మిణీ-సత్యభామా సహిత సంతాన శ్రీవేణుగోపాలస్వామి ఆలయం, బలుసుపాడు రోడ్‌లోని స్వయంభూ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం, శ్రీరంగనాయకస్వామి ఆలయం, శ్రీవరదరాజస్వామి ఆలయం, వేదాద్రి శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, తిరుమలగిరి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాల్లో జరిగిన తొలి ఏకాదశి వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు, హోమాలు, అర్చనలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను సతీమణి, విమలాభాను ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు విమలాభాను పేదలకు అన్నదానం చేశారు. కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్-వైస్‌చైర్మన్లు రంగాపురం రాఘవేంద్ర, తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్ వట్టెం మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# పొలాల్లో విద్యుత్ లైన్ తగిలి ఇద్దరు మృతి



**కలిగిరి(నెల్లూరు),జూన్29, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కలిగిరి మండలం కుమ్మరకొండూరు వ్యవసాయ పొలాల్లో విద్యుత్ లైన్ తగిలి గ్రామానికి చెందిన రైతు కంచంరెడ్డి మల్లికార్జునరెడ్డి (47), వేల్పుల నారాయణ (40) మృతి చెందారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్లికార్జునరెడ్డి పొలంలో విద్యుత్‌తీగలు వేలాడుతుండగా గ్రామంలో ప్రైవేటు హెల్పర్‌గా పనిచేస్తున్న నారాయణతో వెళ్లి తీగలు సరిచేసేక్రమంలో పైనున్న యల్‌టిలైన్‌కు తీగలు తగిలి కరెంట్ రావడంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంభందిత అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని జరిగిన విషయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీనిపై విద్యుత్‌శాఖ ఎఇ మాట్లాడుతూ రైతు తన పొలంలో ఉన్న కేబుల్ వైర్ బలంగా లాగే క్రమంలో కేబుల్‌వైర్ యల్‌టిలైన్‌కు తగిలి ఇద్దరు మృతిచెందినట్లు తెలిపారు. గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు కరెంట్ షాక్‌తో మృతిచెందడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

# ఇంద్రకీలాద్రిపై భక్తుల సందడి



**ఇంద్రకీలాద్రి, జూన్ 29, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో అమ్మవారికి ఆషాడమాస పవిత్ర సారె సమర్పించుటకు వచ్చే భక్తులతో పాటు సెలవు రోజు సందర్భంగా భక్తులు గోదావరి వరదలా పోటెత్తారు. ఆలయంలోని ప్రతి అధికారి ఆలయ ప్రాంతంలో ఆటంకాలు ఎదురవ్వకుండా భక్తుల రాకపోకలను నియంత్రించారు. ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ అమ్మవారి గర్భాలయ ప్రాంతంలో భక్తుల రాకపోకలను నియంత్రించారు. ఆషాడమాస పవిత్ర సారె సమర్పణకు శాసన మండలి సభ్యులు టి కల్పలత రెడ్డి మరియు పి.సునీత'లు కుటుంబ సభ్యులతో రాగా ఆలయ ఈవో వీరిని ఆలయ మర్యాదలతో స్వాగతించి వీరికి దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేసి ప్రసాదము అందచేశారు. వీరితో పాటు గురువారం జై దుర్గాభవానీ భజన మండలి 350 మంది, విజయవాడ అల్లరి పిల్లలు బృందం 200 మంది, పద్మ బృందం 150 మంది, డి.సారధి బృందం 100 మంది, నంది బృందం 100 మంది, సింగ్‌నగర్ సాయి బృందం 85 మంది మరియు ఇత ప్రాంతాల బృందాలు మొత్తం 1600 మందిపైగా అమ్మవారికి సారె సమర్పించుకున్నారు. అదే క్రమంలో ఆలయ పాలక మండలి, ఆలయ ఈవో, ఆలయ చైర్మన్‌లు పలు అంశాలపై చర్చించి ఆలయంలో పలు ప్రయోజనాలు తదితరాల నిమిత్తం ఆలయ భూముల కౌలు, మరణించిన చెవిపోగు కుట్టే రవిశంకర్ స్థానంలో వారికుటుంబ సభ్యునికి ఉద్యోగ భృతి, కనకదుర్గ ప్రభ పత్రిక ధర రూ.20/- కు పెంపు తదితర పలు కాంట్రాక్ట్‌లకు టెండర్లకు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే నిరతాన్నదాన పథకమునకు విజయవాడ శివాలయం వీధి గాయత్రీ మెటల్‌స్టోర్స్‌కు చెందిన కె.రవితేజ కుటుంబ సభ్యులతో కలిసి రూ.1,01,116/-లు విరాళమును ఆలయ ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుకు అందచేశారు. దాతలకు స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.

# ఆత్మ బలిదానాలు విద్యార్థులవి.. రాజభోగాలు కెసిఆర్ కుటుంబానివి

## రైతులను మోసగించిన కెసిఆర్‌కు ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి

### మహాజన సంపర్క్ అభియాన్ బహిరంగ సభలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

**వనపర్తి, జూన్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం కోసం 1400 మంది విద్యార్థులు ఆత్మ బలిదానాలు చేసుకుంటే ఏర్పడిన తెలంగాణలో కేసీఆర్ కుటుంబం రాజభోగాన్ని అనుభవిస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహజన సంపర్క్ అభియాన్ సభను గురువారం వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ బహిరంగ సభకు హాజరైన బండి సంజయ్ ప్రజలనుద్దేశించి మాట్లా డుతూ...రాష్ట్ర ప్రజలను తన మాటల గారడితో మభ్యపెట్టి రెండుసార్లు అధి కారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజలను అన్ని విధాలుగా మోసం చేశారని, రైతులకు ఇచ్చిన రుణమాఫీ,ఉచిత ఎరువులు, గిరిజనుల, వాల్మీకుల రిజర్వేషన్లు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. బంగారు తెలంగాణ పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్ కుటుంబం బంగారు కుటుంబంగా మారిపోయిందని ఆయన విమర్శించారు. తెలంగాణలో నిరుద్యోగులకు ఉద్యోగాలు లేకపోయినా కేసీఆర్ కుటుంబంలో ఆయన కూతురు, కొడుకు, అల్లు డు ఉద్యోగాలు వచ్చాయని తెలంగాణ కోసం సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకుని తెలంగాణ వాదాన్ని ప్రపంచానికి చాటిన కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబానికి అమరవీరుల కుటుంబాలకు న్యాయం జరగలేదని ఆయన అన్నారు. మక్తల్ నియోజకవర్గంలోని ఆత్మకూరులో నిర్వహించిన బహిరంగ సభను చూస్తుంటే బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీకి వెన్నులో వణుకు పుడుతుందని, కేసీఆర్ సర్వేలో బీజేపీ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి ఖా యం గా తేలిపోయిందని ఆయన స్పష్టం చేశారు. సభకు వచ్చిన ప్రజలను చూస్తుంటే మక్తల్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ గెలవడం ఖాయ మని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ఎద్దుల రాజవర్ధన్‌రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు ఏపీ జితేందర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్‌రెడ్డి, రాష్ట్ర కోశాధికారి బండారి శాంత కుమా ర్, రాష్ట్ర కార్య వర్గ సభ్యులు మాదిరెడ్డి జలేందర్‌రెడ్డి, రతంగ్ పాండురెడ్డి, బి. కృష్ణ, నాగురావ్ నామాజీ, సుదర్శన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ బాల మణెమ్మ, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.


సభలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

# సిద్దిపేటలో మహాజన్ సంపర్క్ అభియాన్

- ఇంటింటా ప్రచారంలో భాగంగా అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల కరపత్రాల పంపిణీ
- ప్రముఖులను కలిసిన కేంద్రమంత్రి పురుషోత్తం రూపాల


ఇంటింటా బిజెపి కరపత్ర ప్రచారం నిర్వహిస్తున్న కేంద్రమంత్రి రూపాల

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో 9 యేండ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా పార్టీ అధ్వర్యంలో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కేంద్ర పశు సంవర్ధశాఖ మంత్రి పురుషోత్తం రూపాల అన్నారు. మోడీ 9 యేండ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి నాయకులు సిద్దిపేట పట్టణంలో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రం మంత్రి సిద్దిపేట జిల్లా కేంద్రంలో పర్యటించి పట్టణంలోని ప్రముఖ డాక్టర్ చాకుంట రామచంద్రరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు జనా ర్ధన్‌రెడ్డి, వ్యాపారి కూర పాండరి ఇండ్లకు అయన వెళ్లి కలిశారు. అనంతరం శివాజీ నగర్‌లో అయన పర్యటించి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం పేదల కోసం చేపట్టిన సంక్షేమ పథకాలు, దేశం కోసం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించారు. అలాగే సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులతో ముద్రించిన కరపత్రా లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తొలి ఏకదశి, బక్రిద్ పర్వదినం సందర్భంగా సిద్దిపేటలో పర్యటించి ప్రముఖులను కలవడం సంతోషంగా ఉందన్నారు. ప్రధాని నరేంద్రమోడీ దేశాభివృద్ధి కోసం పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరూ బిజెపికి అండగా నిలువాలని విజ్ఞప్తి చేశారు. కాగా శివాజీనగర్‌లో పలు సమస్యలను కాలనీవాసులు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకవచ్చారు. అయన వెంట బిజెపి జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు వంగ రామచంద్రారెడ్డి, బైరి శంకర్ ముదిరాజ్, కొత్తపల్లి వేణు, రాంచందర్‌గరవు,ఉపేందర్‌రావు, తోడుపునూరి వెంకటేశం, ఉడత మల్లేశం యాదవ్, అంబటిపల్లి శ్రీనివాస్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపక్కన అపస్మారకస్థితిలో శేజల్

## 'చంపేస్తారేమోనని భయంగా ఉందంటూ' లేఖలో వెల్లడి

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** అరిజిన్ డెయిరీ సీఈవో బోడపాటి శేజల్ మరో సారి ఆత్మహత్య ప్రయత్నం చేశారు. జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మగుడి సమీపంలో రోడ్డు పక్కన అపస్మారకస్థితిలో పడి ఉన్న ఆమెను స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచార మందించారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు ఆమెను ఆటోలో ఆస్పత్రికి తరలించారు. శేజల్ బ్యాగ్‌లో నిద్రమాత్రలు, లేఖను గుర్తించారు.గురువారం మధ్యా హ్నం ఒకటిన్నర సమయంలో ఆమెను పెద్దమ్మగుడి వద్ద ఎవరో డ్రాప్ చేశారని స్థానికులు చెబుతున్నారు. శేజల్ గత కొంతకాలంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. తనను లైంగికంగా వేధించిన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని ఇటీవల ఢిల్లీలో జాతీయ మహిళా కమిషన్, హెచ్‌ఆర్‌సికి ఫిర్యాదు చేశారు. ఆతర్వాత తెలంగాణ భవన్ వద్ద ఆమె ఆత్మహత్యకు యత్నించారు. ప్రస్తుతం శేజల్ నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యకు యత్నించినట్లు పోలీసులు భావిస్తున్నారు. 'ఢిల్లీలో నిరసన తెలుపుతున్నప్పుడు మంత్రి కెటిఆర్ కలిశారు. దుర్గం చిన్నయ్యపై చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు. కెటిఆర్‌తోపాటు పార్టీ పెద్దలు కూడా ఉన్నారు. దుర్గం చిన్నయ్యపై కచ్చి తంగా యాక్షన్ తీసుకుంటామని హామీ ఇచ్చారు. నన్ను హైదరాబాద్ వెళ్లిపోమని చెప్పారు. వారం రోజులకి సమస్య పరిష్కారం అవు తుందని చెప్పారు. కానీ మొన్న కెటిఆర్ చేసిన వ్యాఖ్యలు నన్ను నమ్మకద్రోహం చేసినట్లు అనిపించింది. నామీద లైంగికదాడి జరగలేదు అని చెప్పాడు. నన్ను చంపడానికి దుర్గం చిన్నయ్య ప్రయత్ని స్తున్నాడు. నన్ను ఎప్పుడు చంపుతారో తెలియదు. పెద్దమ్మతల్లి నన్ను కాపాడు' అని శేజల్ లేఖలో పేర్కొంది.



# కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ 40 యేళ్ల డిమాండ్

## ప్రధాని మోడీ స్పందించాలి

### రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 29:** కాజీపేటకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కావాలనేది 40 ఏళ్ల డిమాండ్ అని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. మినిస్టర్ క్వార్టర్స్‌లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ ఇస్తామని గత ప్రభుత్వాలు చెప్పాయని, ఏర్పాటు ప్రక్రియ ఆలస్యం కావడంపై గతంలో ఎన్నో ఉద్యమాలు చేశామని గుర్తు చేశారు. గతంలో కాజీపేటకు రావాల్సిన కోచ్ ఫ్యాక్టరీలు వేరే రాష్ట్రాలకు తరలి వెళ్లాయన్నారు. జూలై 8న ప్రధాని మోడీ కాజీపేట పర్యటనలో కోచ్ ఫ్యాక్టరీపై స్పందించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాల హయాంలో రైల్వే శాఖ మంత్రి ఏ ప్రాంత వాసి అయితే... ఆ రాష్ట్రానికి కోచ్ ఫ్యాక్టరీలు కేటాయించారని ఆరోపించారు. రైల్వే శాఖ మంత్రిగా ఉన్న జాఫర్ షరీఫ్ బెంగుళూరుకు,మమత బెనర్జీ రైల్వే శాఖ మంత్రిగా ఉన్నప్పుడు పశ్చిమబెంగాల్,లాలూ ప్రసాద్ యాదవ్,నితీష్‌కుమార్ రైల్వే మంత్రిగా ఉండగా బీహార్‌కు,యుపిఏ చైర్‌పర్సన్‌గా సోనియాగాంధీ ఉండగా రాయ్‌బరేలికి,పీయుష్ గోయల్ రైల్వే మంత్రిగా ఉండగా మహారాష్ట్ర లాతూర్‌కు, ప్రధాని నరేంద్రమోడీ గుజరాత్‌లోని దాహోల్‌కు రైల్వే కోచ్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేసుకున్నారని వినోద్‌కుమార్ తెలిపారు. కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వాలని విభజన చట్టంలోనూ ఉంది. దాన్ని కాదని గతంలో వేరే రాష్ట్రంలో కోచ్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేశారు. గతేడాది గుజరాత్‌లో ఎన్నికల సందర్భంగా కోచ్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేశారు. మహారాష్ట్రలో బిజెపి అధికారంలో ఉన్న సమయంలో అక్కడ కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేశారు. ఇప్పుడు కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ కాకుండా... పీరియాడికల్ ఓవర్ హాలింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నారు. వ్యాగన్ల శుభ్రం,మరమ్మత్తు చేసే ఓవర్ హాలింగ్ సెంటర్ ఏర్పాటుకు ప్రధాని రావడం ఆశ్చర్యంగా ఉంది' అని వినోద్ అన్నారు.

# ఎన్నికల బదలీలు సిద్ధం

## ఐఎఎస్‌లపైనే ప్రధాన దృష్టి తుదిదశకు చేరిన కసరత్తు వారంలోగా ఉత్తర్వులు విడుదల

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు గడువు దగ్గర పడుతున్న నేపథ్యంలో అధికార యంత్రాంగంలో బదిలీల కసరత్తు చివరి దశకు చేరింది. ప్రభుత్వ యంత్రాంగంలో పెద్ద ఎత్తున మార్పులు, చేర్పులు జరగనున్నాయి. అధికారులు, ఉద్యోగుల బదిలీల విషయమై రాష్ట్ర సర్కారు కసరత్తును ప్రారంభించింది. కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారుల బదిలీలపై చర్యలు చేపట్టింది. కొన్ని జిల్లాల ఎస్పీలు కూడా ఈ ఎన్నికల బదిలీల జాబితాలో ఉన్నట్లు తెలియవచ్చింది. వీరితో పాటు రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల బాధ్యతలను నిర్వర్తించే పలువురిని మార్చనుంది. వీరితో పాటు కొన్ని చోట్ల ఇన్ చార్జీలు ఉన్న పరిస్థితుల్లో అటువంటి ప్రాంతాల్లో పూర్తి స్థాయి అధికారులను కూడా నియమించాల్సి ఉంటుంది. ఈ లెక్కన పలువురు ఐఏఎస్, ఐపీఎస్‌లతో సహా, రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల విధులు నిర్వర్తించే వారిలో పెద్ద ఎత్తున బదిలీ కావచ్చని అంచనా వేస్తోంది. ఇప్పటికే జిల్లా స్థాయిలో అధికారుల బదిలల జాబితా సిద్ధం కాగా, ప్రస్తుతం ప్రధానంగా ఐఎఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీలపై రాష్ట్ర సర్కార్ దృష్టిసారించింది. వచ్చే వారం లోగా ఈ బదిలీ ఉత్తర్వులు వెలువడనున్నట్లు సమాచారం. తాజాగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ లోకేశ్‌కుమార్‌ను రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారిగాను, ఎక్సైజ్ శాఖ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌ను రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారిగాను కేంద్ర ఎన్నికల సంఘం నియమించింది. వీరితో పాటు మున్సిపల్ శాఖ డైరక్టరుగా పనిచేస్తున్న సత్యన్నారాయణ ఈ నెల 30న పదవీ విరమణ చేస్తున్నారు. వీరిని ఇప్పటికే రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీకి (రేరా) చైర్మన్‌గా నియమించింది. పదవీ విరమణ వెంటనే సత్యన్నారాయణ రేరా బాధ్యతలను చేపట్టనున్నారు. ఈ ముగ్గురు అధికారులను రిలీవ్ చేయడమే కాకుండా వారి స్థానాల్లో కొత్త వారిని నియమించడం ప్రభుత్వానికి అత్యవసరం. మరోపక్క ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఎన్నికల బాధ్యతలు నిర్వర్తించే అధికారులు మూడేళ్లు ఒకే చోట పని చేయడం, స్థానిక ప్రాంతంలో పనిచేయడం, వివాదాస్పద అధికారులుగా ఉండకూడదు. జిల్లా కలెక్టర్లు ఆయా జిల్లాల రిటర్నింగ్ అధికారులుగా బాధ్యతలు నిర్వహించాల్సి ఉండటంతో అటువంటి వారిని బదిలీ చేయడం తప్పనిసరి కానుంది. వీరితో పాటు, పలువురు ఐఏఎస్ అధికారులు వెయింటింగ్‌లో ఉన్నారు. శైలజరామయ్యర్, నిచల, ముషారఫ్ అలీ ఫరూఖీ, హరిచందన, హైమావతి, ఎస్ శారద పోస్టింగ్‌లుఇవ్వాల్సి ఉంటుంది. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం బదిలీలు చేపట్టేందుకు చేస్తున్న కసరత్తు దాదాపు పూర్తి కావచ్చి వచ్చింది.

# ముగింపు దశకు పత్తి కొనుగోళ్లు

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త :** తెలంగాణలో పత్తి కొనుగోళ్ల ముగింపు దశకు చేరింది. దీంతో వాటి ధరలు ఒక్కసారిగా ధర పెరిగింది. క్వింటాలుకు 7,800 రూపాయల వరకూ కొనుగోలు చేస్తుండగా, పక్క రాష్ట్రాల్లో 8,300 రూపాయల ధర పలుకుతోంది. అయితే ఇప్పటికే చిన్న, సన్నకారు రైతులు తమ పంటను విక్రయించారు. కానీ పెద్ద ఎత్తున నిల్వ చేసిన పెద్ద రైతులు మాత్రం పత్తిని ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. రాష్ట్రంలోని నల్లగొండ, భువనగిరి, సూర్యాపేట్ తదితర జిల్లాల నుండి పత్తిని ఇతర రాష్ట్రాలకు తలిస్తున్నారు. క్వింటాలుకు 500 నుండి 800 రూపాయల వరకూ లాభం వస్తుండటంతో ఇతర రాష్ట్రాల వ్యాపారులు వీటిపై దృష్టిసారించారు. ప్రధానంగా గుజరాత్, రాజస్థాన్‌లో జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లులు ఎక్కువగా ఉన్నాయి. అక్కడి నుండి ఎగుమతి అయ్యే ముడి సరుకుకు దేశీయ మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంది. దీంతో ఇతర రాష్ట్రాల నుండి వ్యాపారులు తెలంగాణకు వచ్చి పత్తిని కొనుగోలు చేస్తున్నారు. రాష్ట్రంలోని పత్తి నాణ్యతగా ఉండటం మరో కారణం. క్వింటాలు పత్తి జిన్నింగ్ చేస్తే తరుగు పోను 33 కిలోల దూది, 66 కిలోల గింజలు వస్తున్నాయి.

# ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నివాసాన్ని సందర్శించిన మేడ్చల్ జోన్ డిసిపి

## భద్రత విషయంపై చర్చించిన సందీప్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 29, ప్రభాతవార్త:** మాజీ మంత్రి, హుజూరా బాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నివాసాన్ని గురువారం రెండవ రోజున మేడ్చల్ జోన్ డిసిపి సందీప్ సందర్శిం చారు. మేడ్చల్ జిల్లా పరిధిలోని ఈటల రాజేందర్ నివాసాన్ని సందర్శించి సెక్యూరిటీ భద్రత విషయంపై ఆయన ఆరా తీసినట్లు సమాచారం. అయితే ఇటీవలనే ఈటల రాజేందర్ సతీమణి జమున ఈటల రాజేందర్‌కు, తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. అయితే దీనికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈటల రాజేందర్‌కు భద్రత పెంచె విషయంపై మంత్రి కెటిఆర్ డిజిపి అంజన్‌కుమార్‌కు ఫోన్ చేసి మాట్లాడటం, డిజిపి ఆదేశాల మేరకు మేడ్చల్ జోన్ డిసిపి సందీప్ ఈటల రాజేందర్ నివాసాన్ని సందర్శించి సెక్యూరిటీ విషయం, భద్రత పెంపు విషయంపై చర్చించినట్లు తెలిసింది. ఈటల నివాసం వద్ద సెక్యూరిటీ గదిని ల్యాబ్‌లను పరిశీలించినట్లు తెలిసింది. అయితే బుధవారం ఈటల రాజేందర్ సతీమణి జమునతో భద్రత విషయంపై చర్చిం చటం జరిగింది. ఈటల రాజేందర్ మాత్రం అందుబాటులో లేక పోవటంతో గురువారం రెండవ రోజున డిసిపి సందీప్ సందర్శించి భద్రత విషయంపై ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌తో చర్చించినట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడ ఈటల రాజేందర్‌కు భద్రత పెంచటానికి చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. డిసిపి సందీప్ రాష్ట్ర డిజిపి అంజనీకుమార్‌కు ఈటల రాజేందర్ భద్రత పెంపు విషయంపై ఓ నివేధిక ఇచ్చిన తరువాత భద్రత పెంపు విషయం ఓ కొలిక్కి రానున్నట్లు స్పష్టం అవుతుంది. అయితే ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాత్రం తన భద్రత సరే కాని హుజూరాబాద్ నియోజకవర్గంలో బిజెపి నాయకుల,కార్యకర్తలపై వేధింపులు కొనసాగుతున్నట్లు వాటిని ప్రభుత్వం అరికట్టాలని, మా ప్రాంత నాయకులకు, కార్య కర్తలకు కూడ భద్రత అవసరం అని ఆయనకు తెలిపి నట్లు పార్టీ నాయకుల నుంచి విశ్వసనీయ సమాచారం.

### దేశంలో కరోనా తాజా కేసులు - 47

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 29:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 47 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,94,144కు చేరిందని కేంద్ర ఆరోగ్య సంక్షేమ శాఖ వెల్లడించింది.



ఒప్పందపత్రాలను మంత్రి సత్యవతిరాథోడ్ చేతుల మీదుగా తీసుకుంటున్న ఓ.యు రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ

## గిరిజన విద్యార్థుల కోసం ఒయు, గిరిజన సంక్షేమ శాఖ ఒప్పందం

**హైదరాబాద్ (తార్నాక), జూన్ 29, ప్రభాతవార్త:** గిరిజన విద్యార్థుల సంక్షేమం కోసం ఉస్మానియా యూనివర్సిటీతో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ పరస్పర అవగాహన ఒప్పందం చేసుకొంది. గిరిజన విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, నాణ్యమైన ఉన్నత విద్య కల్పించే ఉద్దేశంతో ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందంలో భాగంగా గిరిజన విద్యార్థుల వసతి గృహాల నిర్మాణం కోసం గిరిజన సంక్షేమ శాఖ రూ.20 కోట్లను కేటాయించింది. 300 మంది విద్యార్థినిల వసతి గృహం కోసం రూ.10 కోట్లు, మరో 300 మంది విద్యార్థుల వసతి గృహం కోసం మరో రూ.10 కోట్లను విడుదల చేయనుంది. దీంతో ఓ.యూలో దాదాపు 600 మందికి సరిపడే రెండు వసతి గృహాలు త్వరలోనే అందుబాటులోకి రానున్నాయి. ఇందు కోసం ఎకరం చొప్పున భూమిని ఓ.యూ కేటాయించింది. నిర్మాణ బాధ్యతలు పూర్తిగా గిరిజన సంక్షేమ శాఖనే చూసుకుంటుంది. వసతి గృహాల నిర్మాణం పూర్తి అయ్యాక పూర్తి మౌలిక వసతులతో సహా గిరిజన సంక్షేమ శాఖ ఓ.యూకు అప్పగించింది. ఈ మేరకు ఒప్పంద పత్రాలపై ఓ.యూ రిజిస్ట్రార్ ప్రొ. లక్ష్మీనారాయణ, మంత్రి సత్యవతి రాథోడ్, డా..క్రిస్టినా జె.చోంగ్తు సంతకాలు చేశారు. ఈకార్యక్రమంలో యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొ.మల్లేశం, ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొ.మంగు నాయక్, ప్రొ.గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాగాయకునికి కన్నీటి వీడ్కోలు

**ఉద్యమ గాయకుడుగా మొదలై.. కార్పొరేషన్ చైర్మన్‌గా ఎదిగి..**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 29, ప్రభాతవార్త:** కళాకారుడు, ఉద్యమ నాయకుడు, ప్రజాగాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. హైదరాబాద్‌లో ఆయన అంత్య క్రియలకు అభిమానులు పెద్దసంఖ్యలో తరలివచ్చి నివాళులర్పించారు.

1984 సెప్టెంబర్ 20న వనపర్తి జిల్లా అమరచింతలో తల్లిదండ్రులు వెంకట్రాములు,మణెమ్మల దంపతులకు జన్మించారు. భార్య రజిని, ఇద్దరు సంతానం. కూతురు నది, కుమారుడు చరిత్ వున్నారు.

అభ్యుదయ భావాలు కలిగిన సాయిచంద్ తండ్రిలాగే ప్రజా సమస్యలపై పాటలు రాస్తూ ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్యవంతం చేసేవారు మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఎన్నో ధూం ధాం కార్యక్రమాలను నడిపించి ఆడి, పాడి జనాల్లో ఉద్యమస్ఫూర్తిని రగిలించారు.

తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్ర అభివృద్ధిపై ప్రభుత్వ పథకాలపై ఆటపాటతో ప్రతి సభలో వివరిస్తూ వచ్చారు. పీడీఎస్‌యూ నాయకుడిగా విద్యార్థుల సమస్యలపై , ప్రైవేట్ విద్యపై గ్రామాల్లో ప్రజలు, హాస్టళ్లలో, పాఠశాలల్లో చైతన్యం చేసే దిశగా ప్రయాణించాడు.

పాలమూరు జిల్లా పేద జిల్లా..కరువు జిల్లా..వలస జిల్లా..వెనుకబాటుకు వివక్షకు గురైన పాలమూరు ప్రాంత ప్రజల కరువును కన్నీళ్లను, కష్టాలను తనపాటతో ఆటలతో, మాటలతో ప్రపంచానికి వినిపించిన గొప్ప కళాకారుడు సాయిచంద్. "రాతి గుండెల్లోనా కొలువైన శివుడా.. రక్తబంధం విలువ నీకు తెలియదురా.." అంటూ తన గొంతెత్తి పాడిన పాటకు యావత్ తెలంగాణ రాష్ట్రం కన్నీరు పెట్టుకున్నది. అమరవీరులను స్మరిస్తూ పాడిన పాటతో అందరికీ కన్నీళ్లు తెప్పించాడు.

**రాజకీయ జీవితం..**

ప్రతి ప్రగతి నివేదన సభలోనూ, 2014,2018లో బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎన్నికల సభలు సమావేశాల్లోనూ తనదైన శైలిలో పాటలతో కార్యక్రమాలను విజయ వంతం చేశారు. సాయిచంద్ లేని కార్యక్రమం, సభలు, సమావేశాలు ఊహించడమే కష్టం అనేస్థాయికి ఎదిగారు. 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి టికెట్ ఆశించినా కొన్ని కారణాల వల్ల టికెట్ దక్కలేదు. 2021లోనూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు టీఆర్ఎస్ అభ్యర్థిగా సాయిచంద్ పేరు ఖరారైన చివర నిమిషంలో జాబితాలో మార్పు చేయడం కారణంగా టికెట్ దక్కలేదు. 2021 డిసెంబర్‌లో సాయిచంద్‌ను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్‌గా సీఎం కేసీఆర్ నియమించారు. డిసెంబర్ 24లో బాధ్యతలు చేపట్టారు.



ప్రజాగాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న మంత్రులు కెటిఆర్, సబితాఇంద్రారెడ్డి తదితరులు

## రైల్వేలోని 3.22 లక్షల పోస్టులు తక్షణమే భర్తీ చేయాలి

### ప్రధాని నరేంద్రమోడీకి ఎంపి ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 29, ప్రభాతవార్త:** కొన్ని సంవత్సరాలుగా రైల్వే శాఖలో ఖాళీగా ఉన్న 3 లక్షల 22 వేల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఇడిక్కడ ఆర్. కృష్ణయ్య ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ఒక లేఖను రాశారు. రైల్వేలో తరుచు ప్రమాదాలు గురికావడానికి కారణం రైల్వేలో భారీగా ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయకపోవడమేనని ఆరోపించారు. ప్రజలను, ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని ప్రధాని తక్షణమే జోక్యం చేసుకుని రైల్వేలో ఖాళీగా ఉన్న 3 లక్షల 22 వేల పోస్టులు భర్తీకి ప్రత్యేకంగా చోరవ తీసుకోవాలని, ఉద్యోగాల భర్తీ కోసం విద్యావంతులైన లక్షలాది మంది నిరుద్యోగులు సంవత్సరాలు తరబడి ఎదురు చూస్తున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా నిత్యం కోట్లాది మంది ప్రయాణికులకు రవాణ సౌకర్యం రైల్వేలో కొనసాగుతున్నదని అయితే లక్షలాది ఉద్యోగాలను ఖాళీగా ఉంచడం సమంజసం కాదన్నారు. రైల్వే భద్రత కేటగిరిలో ముఖ్యంగా లోకో పైలట్లు, ట్రాక్ ఇన్‌స్పెక్టర్లు, పాయింట్స్ మెన్, ఇంజనీర్లు, ఎలక్ట్రిషియన్లు, సిగ్నల్ అసిస్టెంట్స్, ట్రైన్ మేనేజర్లు, స్టేషన్ మాస్టర్లు, టికెట్ కలెక్టర్లు, సూపర్ వైజర్లు వంటి పోస్టులు రెండు లక్షలకుపైగా ఖాళీగా ఉన్నాయని, వీటిని భర్తీ చేయకపోవ డంతో రైల్వే శాఖ బలహీనపడిందని ఆరోపించారు. భద్రత కేటగిరిలో రెండు లక్ష లకుపైగా ఖాళీలు ఉండటంతో ప్రమాదాలు జరుగుతు న్నాయని ఇంతపెద్ద మొత్తంలో ఖాళీలు ఉంటే రైల్వేకు భద్రత ఎలా? ఉంటుందని ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. ఖాళీ పోస్టులను భర్తీ చేస్తే రైల్వే శాఖ సమన్వ యంగా, సాఫీగా, పటిష్టంగా పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## అణచివేస్తే నిజాలు అబద్ధాలు కావు

### గవర్నర్, వైద్యులకు వెంటనే క్షమాపణ చెప్పండి

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** పేదల కోసం ఒక ఆసుపత్రి కట్టించండి అని రాష్ట్ర ప్రథమ పౌరురాలు ఆవేదనతో కోరితే, గవర్నర్ కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్లా హరీష్‌రావు గారూ అంటూ వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. స్వయంగా వైద్యురాలైనా గవర్నర్ పేదల ఆరోగ్యం కోసం ఆందోళన చెందిన మాట్లాడితే ఆమెను గౌరవించాల్సింది పోయి ఒక వీధి రౌడి కంటే హీనంగా మాట్లాడుతారా అన్నారు. వైద్యులు ఆవేదన వ్యక్తం చేస్తే వాళ్ల ద్రోహులేనా? మీ పనితీరు మీద నిందలు వేసినట్లా అంటూ ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతులను మూయించే మీకు గవర్నర్ అంటే లెక్కేలేదు, అందులో మహిళలు అంటే అసలు గౌరవమే లేదన్నారు. ఉస్మానియా ఆసుపత్రి పాడుబడదని, అద్భుతమైన ట్విన్ టవర్స్ కడతామని, 2015లో చెప్పి మీ పిట్టల దొర కెసిఆర్ మాటలు గుర్తు తెచ్చుకోవాలన్నారు. టోపి పెట్టుకుని రెండేళ్లలో కొత్త భవనాలు అని మాట ఇచ్చిన సంగతి యాది చేసుకోండి అన్నారు. ఈ అంశం కోర్టు పరిధిలో ఉంటే ఒక ఆరోగ్యశాఖ మంత్రిగా తాత్కాలిక సౌకర్యాలు కల్పించాలన్న సోయి వైద్యఆరోగ్యశాఖ మంత్రిగా మీకు ఉండాలే అన్నారు. వైద్యం అందడం లేదు మహాప్రభో అని రోగులు ఆర్తనాదాలు అంతా ఇంతా కాదన్నారు. ప్రాణం మీదకొచ్చిందని పెద్దాసుపత్రికొస్తే బెడ్లు లేవని రోజుకు వందల మందిని తిప్పిపంపిస్తున్నారన్నారు. ఒక్కో బెడ్డు మీద ముగ్గురు, నలుగురు వైద్యం చేస్తున్నాం అంటూ వైద్యులే స్వయంగా చెప్తున్నారన్నారు. మీ విలాసాల కోసం రూ.1600కోట్లతో రెండేళ్లకే సచివాలయం పూర్తయితే, వెయ్యికోట్లతో నిర్మించే ఉస్మానియా టవర్లకు పునాది రాయి కూడా పడలేదన్నారు. కనీసం నలుమూలల కడతామని చెప్పిన పెద్దాసుపత్రులకు దిక్కులేదన్నారు. ఆపరేషన్ సక్సెస్ పేషంట్ డెడ్ లెక్కనే ఉందన్నారు. మీ ఆరోగ్యశాఖ పనితీరు ఉందన్నారు. ఉస్మానియా ఆసుపత్రిని పరిశీలించడానికి వెళ్లిన నన్ను పోలీసులతో అక్రమంగా అరెస్టు చేశారు. ఎక్కడ మీ డొల్లతనం బయటపడుతుందోనని నా గొంతు నొక్కారన్నారు. మీరు అణచినంత మాత్రాన నిజాలు అబద్దాలు కాదన్నారు. గవర్నర్‌కు, వైద్యులకు క్షమాపణ చెప్పి ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలన్నారు. ప్రజారోగ్యంపైన మీకు చిత్తశుద్ధి ఉంటే వైద్యులు డిమాండ్ చేసినట్లుగా సచివాలయం భవనం ఉస్మానియా ఆసుపత్రి ఇవ్వాలని, లేకపోతే మాట ఇచ్చినట్లు వెటనే ట్వీట్ టవర్స్ అయినా కట్టాలన్నారు.

# సివిల్ సర్వీసెస్‌కి ఉచిత లాంగ్ టర్మ్ కోచింగ్

**జూలై 31 నుంచి వచ్చే యేడాది ఏప్రిల్ 30 వరకు**

**ఒయు క్యాంపస్‌లోని బిసి స్టడీ సర్కిల్‌లో శిక్షణ**

**టిఎస్‌బిసి ఇఎస్‌డిటిసి డైరెక్టర్ అలోక్‌కుమార్**

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని బీసీ విద్యార్థులకు సివిల్ సర్వీసెస్‌కి ఉచిత కోచింగ్‌ను బీసీ సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఇవ్వనున్నారు. ఉచిత లాంగ్ టర్మ్ కోచింగ్‌ను జులై 31 నుంచి వచ్చే ఏడాది ఏప్రిల్ 30 వరకు ఇవ్వనున్నట్లు తెలంగాణ స్టేట్ బీసీ ఎంప్లాయిబిలిటీ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రెయినింగ్ సెంటర్ డైరక్టర్ అలోక్ కుమార్ తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో గల బీసీ స్టడీ సర్కిల్‌లో జులై 31న ఉచిత సివిల్ సర్వీసెస్ లాంగ్ టర్మ్ కోచింగ్‌ను ప్రారంభించనున్నారు. 150 మంది ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉచిత కోచింగ్ ఇవ్వనున్నారు. 50 మందిని నేరుగా.. మరో 100 మందిని ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ఎంపిక చేస్తారని తెలిపారు. జులై 16న ఆన్‌లైన్ స్క్రీనింగ్ నిర్వహించబడుతుందని అలోక్ కుమార్ తెలిపారు. లాడ్జింగ్ మరియు బోర్డింగ్‌తోపాటు రవాణా ప్రయోజనం కోసం నెలకు రూ. 5000 చెల్లించబడుతుందని తెలిపారు. ప్రవేశం పొందిన అభ్యర్థులకు రూ. 5000 విలువైన స్టడీ మెటీరియల్‌ను అందించ బడుతుందన్నారు. 31 సంవత్స రాల కంటే తక్కువ వయస్సు కలిగి ఉండాలి. గతంలో సివిల్ సర్వీసెస్(ప్రిలిమ్స్) పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు సివిల్ సర్వీసెస్ లాంగ్ టర్మ్ (ప్రలిమ్స్ న కమ్ మెయిన్స్) ఎగ్జామినేషన్-2024 ఉచిత కోచింగ్‌కు డైరక్ట్ అడ్మిషన్స్ ఇవ్వ బడతాయని అలోక్ కుమార్ తెలిపారు. ఇందుకోసం బీసీ స్టడీ సర్కిల్ ఓయూ సెంటర్‌లో సంబంధిత పత్రాలతో జులై 10లోపు నేరుగా అప్లికేషన్స్ సమర్పిం చవచ్చని తెలిపారు. మిగిలిన వారు జులై 10లోపు ఆన్‌లైన్ ద్వారా నిర్వహించే పరీక్షకై దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులను తమ అధికారిక వెబ్‌సైట్‌లో సమర్పించాలని అలోక్ కుమార్ సూచించారు.

## సాయిచంద్ మృతి పట్ల సిపిఐ సంతాపం

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ మలిదశ ఉద్యమ గాయకుడు రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ హఠన్మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సాయిచంద్ మృతికి సీపీఐ రాష్ట్ర సమితి తరపున సంతాపం తెలియజేస్తున్నట్టు ఆయన తెలిపారు. అతిచిన్న వయస్సులోనే మృతి చెందడం బాధాకరమని తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో ఉద్యమాన్ని ఉధృతం చేశారని అన్నారు. ఆయన మృతిపట్ల సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.



సమావేశంలో పాల్గొన్న ఆర్టీసి యూనియన్‌ల ప్రతినిధులు

## ఆర్టీసి కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏకమైన వివిధ యూనియన్‌లు

### టిఎస్‌ఆర్‌టిసి జెఎసిగా ఆవిర్భావం..

### చైర్మన్‌గా అశ్వథ్థామరెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసి కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అన్ని యూనియన్‌లు ఏకమైనాయి. ఈ సందర్భంగా టిఎస్ఆర్‌టిసి జేఏసీగా ఆవిర్భవించింది. గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన సమావేశంలో జేఏసీ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకుంది. చైర్మన్‌గా ఇ.అశ్వథ్థామరెడ్డి(టిఎంయు), కన్వీనర్‌గా కె.హనుమంతుమదిరాజ్ (టిజేఎంయు)లకు సమాన హోదాను అధికారాలను కల్పిస్తూ నిర్ణయించారు. అదే విధంగా కోకన్వీనర్‌లుగా ఎం.నరేందర్(ఎన్ఎంయు), ఎర్రం స్వామి, కెఎస్(బిఎంఎస్), కె.అబ్రహం, ఎస్‌డబ్ల్యుయు (ఐఎన్‌టటియుసి), సుద్దాల సురేశ్(డబ్ల్యుయు), బి.యాదగిరి కెపి(టిఎన్‌టియుసి), పున్న హరికిషన్(ఎస్‌టిఎంయు)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అశ్వథ్థామరెడ్డి, హనుమంతు మూదిరాజ్ మాట్లాడుతూ ఆర్టీసి కార్మికులకు చట్టప్రకారం నాలుగు సంవత్స రాలకు ఒకసారి వేతన సవరణ చేయాల్సి ఉండగా ప్రభుత్వం, యాజమాన్యం కలిసి 10 సంవత్స రాలవుతున్నా నేటికి వేతనాలు పెంచకుండా రావాల్సిన బకాయిలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టవ్యతిరేక డ్యూటీలతో అధికారుల వేదింపులు వెంటనే మానుకోవాలని డిమాండ్ చేశారు. ఆయా డిమాండ్ల సాధనలో భాగంగా జూలై 1న బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఉదయం మరోసారి సమావేశం కావాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.

# ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు పివి

### కేంద్రసాహిత్య అకాడమీ పురస్కారగ్రహీత ఆచార్య కొలకలూరి ఇనాక్

**హైదరాబాద్ (నాంపల్లి), జూన్ 29, ప్రభాతవార్త :** ప్రపంచమంతా ఆర్థిక సరళీకరణలో పోతోంటే భారతదేశం వెనుకబడిపోకుండా గొప్ప ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చిన ఆధ్యుడు, అద్భుతవ్యక్తి, చిరంజీవిగా భారతీయ చరిత్రలో నిలిచి పోయే మహోన్నతవ్యక్తి పి.వి.అని కొనియాడిన కేంద్రసాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు పద్మశ్రీ ఆచార్య కొలుకలూరి ఇనాక్ పార్లమెంటులో మెజారిటీ లేకుండా 5 సంవత్సరాలు ప్రధానమంత్రిగా ఉంటూ పాలన సాగించిన మొదటి, చివరి వ్యక్తి కూడా ఆయననేని, ఇది అపూర్వం అనితరసాధ్యమని, ఆయనే లేకుంటే భారతీయ ఆర్థిక పరిస్థితి నేడు ఇంత సరళీకృతమయ్యేదికాదని, ఈ అద్భుతం సాధించినవాడు తెలుగువాడు కావడం తెలుగుజాతి అదృష్టమని, ఆయన రచనలు వెలకట్టలేని వన్నారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, శ్రీమానస ఆర్ట్ థియేటర్స్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో భారత పూర్వప్రధాని పి.వి.నరసింహారావు 102వ జయంతిని పురస్కరించుకొని జరిగిన కవిసమ్మేళనం, పి.వి. నరసింహారావు స్మారక ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తిరుపతి శ్రీవేంటకేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్, విశిష్ట అతిథులు డి.చక్రపాణి, హాస్యబ్రహ్మ శంకర్‌నారాయణ, దైవజ్ఞ శర్మ, సంస్థ కార్యదర్శి రఘుశ్రీ తదిత రులతో పి.వి.నరసింహారావు చిత్ర పటానికి పూలమాలవేసి ఘననివాళు లర్పించి కవిసమ్మేళనంలో పాల్గొన్న ప్రముఖులను పి.వి.నరసింహా రావు స్మారక ప్రతిభా పురస్కారాలతో ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు. సభకు రఘుశ్రీ స్వాగతం పలుకగా, డా. కొదాటి అరుణ కవిసమ్మేళనాన్ని నిర్వహించారు.



పి.వి.నరసింహారావు స్మారక ప్రతిభా పురస్కారగ్రహీతలతో కొలుకలూరి ఇనాక్, రఘుశ్రీ, దైవజ్ఞశర్మ, చక్రపాణి తదితరులు

# దుమారం రేపిన బిజెపి నేత జితేందర్‌రెడ్డి ట్వీట్

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ బిజెపి నాయకత్వానికి ఇలాంటి ట్రీట్‌మెంట్ అవసరమంటూ ఆ పార్టీకి సంబంధించి నేత, మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి చేసిన ఓ ట్వీట్ పార్టీలో దుమారం రేపుతుంది. దున్నపోతుల్ని తన్నుకుంటూ వాటిలో ఓ వ్యక్తి ట్రాలీలో ఎక్కిస్తున్న విడియోను ట్విట్టర్‌లో పోస్టుల చేశారు. ఇలాంటి ట్రీట్‌మెంట్ ఇప్పుడు తెలంగాణ బిజెపికి అవసరమా అంటూ ట్వీట్‌కు క్యాప్షన్ పెట్టారు.

ట్వీట్ కలకలం రేగడంతో వెంటనే మరోట్వీట్‌లో వివరణ ఇచ్చారు. మొదటి ట్వీట్‌ను అమిత్ షా, బిఎల్ సంతోష్, సునీల్ బన్సాల్ లాంటి అగ్రనేతలకు ట్యాగ్ జితేందర్‌రెడ్డి ట్యాగ్ చేయడం చర్చనీయాంశంగా మారింది. కాగా ఈ ట్వీట్‌పై జితేందర్‌రెడ్డి వివరణ ఇచ్చారు. ఈ మేరకు ఆయన మరో ట్వీట్ చేశారు. కెసిఆర్ సోషల్ మీడియా ఊరకుక్కలకు తెల్వాల్సిన ముచ్చటం ఏందంటే బండి సంజయ్ నాయకత్వాన్ని ప్రశ్నించేటోళ్లకు ఎలాంటి ట్రీట్‌మెంట్ ఇవ్వాలో చెప్పేందుకు తాను చేసిన ప్రయత్నాన్ని తప్పుగా అర్థం చేసుకున్నారని మరో ట్వీట్ చేశారు.

### జితేందర్‌రెడ్డి గారూ..

### బిజెపిలో అంతర్గత తన్నులాటను అద్భుతమైన పోలికతో వివరించారు: రేవంత్ ట్వీట్

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** బిజెపి నేత, మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి ట్వీట్‌పై టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు. జితేందర్‌రెడ్డిగారూ బిజెపి అంతర్గత తన్నులాటను అద్భుతమైన పోలికతో ప్రజలకు వివరించారు. అన్నారు. ఈ పార్టీలో చేరిన వారి పరిస్థితి గురించి ఇంత కంటే గొప్పగా ఎవరూ చెప్పలేరు అంటూ ట్వీట్ చేశారు. అంతకంటే ముందు జితేంత్‌రెడ్డి దున్నపోతుల్ని తన్నుకుంటూ వాటిలో ఓ వ్యక్తి ట్రాలీలో ఎక్కిస్తున్న వీడియోను ట్విట్టర్‌లో పోస్టుల చేశారు. ఇలాంటి ట్రీట్‌మెంట్ ఇప్పుడు తెలంగాణ బిజెపికి అవసరమా అంటూ ట్వీట్‌కు క్యాప్షన్ పెట్టారు. ట్వీట్ కలకలం రేగడంతో వెంటనే మరోట్వీట్‌లో వివరణ ఇచ్చారు. ఈ ట్వీట్‌పై రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

# పిఆర్సీ కమిషన్‌ను వెంటనే నియమించాలి


### మధ్యంతర భృతిని ప్రకటించాలి.. టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటీ తీర్మానం

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** తెలంగాణలో మొదటి పీఆర్‌సీ గడువు నేటి(జూన్30)తో ముగుస్తున్నందున వెంటనే 2వ పీఆర్‌సీని నియమించాలని తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. టీపీటీఎఫ్ రాష్ట్ర కమిటీ సమావేశం గురువారం సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు వై అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు తీర్మానాలు చేసినట్టు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి నాగిరెడ్డి తెలిపారు. మొదటి పీఆర్‌సీని చాలా ఆలస్యంగా అమలు చేయడం వలన రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు చాలా అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. కావున 2వ పీఆర్‌సీ అయినా ఆలస్యం కాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉందన్నారు. జులై-2023 నుంచి మధ్యంతర భృతి(ఐఆర్)ని నేడు పెరిగిన ధరలనకు అనుగుణంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ టీచర్లకు రెగ్యులర్ స్కేళ్లను రెగ్యులరైజ్ చేసి పే స్కేళ్లను వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తెలంగాణ ఏర్పడిన తరువాత ప్రభుత్వం ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయకుండా విద్యారంగాన్ని నిర్వీర్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 8 ఏళ్లుగా పదోన్నతులు లేవు.. 5 ఏళ్లగా బదలీలు చేయకపోవడంతో పర్యవేక్షక పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు.

## మాజీ ఐఆర్ఎస్ అధికారి ఇంట్లో చోరీ కేసు.. ఎస్ఐ సస్పెన్షన్

### ఒకటి రెండు రోజుల్లో అరెస్ట్‌చేసే అవకాశం



సస్పెన్షన్‌కు గురైన ఎస్ఐ కృష్ణ (ఫైల్)

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జూన్ 29, ప్రభాతవార్త:** గత నెల 30 వ తేదీ మాజీ ఐఆర్ఎస్ అధికారి ఇంట్లో జరిగిన చోరీ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న దుండిగల్ ఎస్ఐ కృష్ణను గురువారం సైబరాబాద్ పోలీస్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర సస్పెండ్ చేశారు. గత నెల 30 వ తేదీ జరిగిన చోరీకి సంబంధించి ఈనెల 14వ తేదీ బాధితుడు మాజీ ఐఆర్ఎస్ అధికారి శామ్యూల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ముషీరాబాద్ పోలీసులు 18 వ తేదీ నిందితుడు సురేందర్‌ను అరెస్ట్ చేసిన విషయం తెలిసినదే. సురేందర్ దీనికి సూత్రధారి డీఎస్ఐ కృష్ణ అని వెల్లడించటంతో కృష్ణను విచారించేందుకు ప్రయత్నించిన పోలీసులతో ఒక దొంగ చెప్పిన మాట విని నన్ను విచారణకు పిలుస్తారా అంటూ ప్రశ్నించటంతో పోలీసులు వెనక్కు తగ్గారు. ఎస్ఐ ను తప్పించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారంటూ, కావాలనే కేసును గుట్టుగా ఉంచారని, ఇంకా వేరే పోలీసుల హస్తం ఉందేమో అంటూ పలు అనుమానాలు వివిధ మాధ్యమాలలో చక్కర్లు కొడుతున్న క్రమంలో ఎస్ఐ కృష్ణ సస్పెన్షన్‌పై ఆసక్తి నెలకొంది. అంతే కాకుండా డీఎస్ఐ కృష్ణ వ్యవహారంపై ఉన్నతాధికారితో విచారణకు ఆదేశించటం, ఏసీబీ అధికారులు సైతం కృష్ణ ఆస్తుల వివరాలపై ఆరా తీయనున్నట్లు సమాచారం. దీనితో ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో డీఎస్ఐ కృష్ణను ఒకటి రెండు రోజులలో అరెస్ట్ చేసే అవకాశం ఉందని, కృష్ణ అరెస్ట్ అయితే ఇంకా ఎవరికైనా ఈ వ్యవహారంతో లింకు ఉందా లేదా అనే విషయం స్పష్టం కానుందని భావిస్తున్నారు.

# సంస్కృతికి ప్రతిబింబాలు శాస్త్రీయ, సంప్రదాయ కళలు

- ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి
- వైభవంగా జాతీయస్థాయిలో

48వ నృత్య, సంగీత పోటీలు.. ఉత్సవాలు



48వ జాతీయస్థాయి నృత్య సంగీత పోటీలు- ఉత్సవాల వాల్‌పోస్టరును ఆవిష్కరిస్తున్న రమణాచారి, విజయకుమార్, వసుంధర, సుధామాల తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), జూన్ 29, ప్రభాతవార్త :** లలిత కళలు, సంగీతం, నృత్యం, జానపదులు అన్నీ మన సంస్కృతిలో భాగాలేనని, భారతీయ సంస్కృతిని ప్రతిబింబింపజేసేవి శాస్త్రీయ, సంప్రదాయ సంగీత నృత్యరీతులేనని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి అన్నారు. 1958వ సంవత్సరంలో భారతీయ సంప్రదాయ శాస్త్రీయ కళలు సంగీతం, నృత్యరీతులను జాతీయ స్థాయిలో ప్రోత్సహించేందుకు స్థాపింపబడిన నవ్యనాటక సమితి గత 65 సంవత్సరాలుగా కళాసేవలందిస్తూ ప్రతీయేటా వివిధ కళలలో దేశవ్యాప్తంగా జాతీయస్థాయిలో పోటీలు నిర్వహిస్తూ ఔత్సాహిక యువకళాకారులను ప్రోత్సహించడం, వేదికను అందించి వారి ప్రతిభకు పట్టం కట్టడం, సాంస్కృతిక కళారంగం ద్వారా దేశంలోని అన్ని ప్రాంతాలు, కళలు, భాషా సంప్రదాయలను సమైక్యపరుస్తూ ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకోవడానికి విశేష కృషిచేయడం అభినందనీయమన్నారు. నవ్యనాటక సమితి ఆధ్వర్యంలో ఆగస్టు 26నుండి 8రోజులపాటు పెద్దయెత్తున జాతీయస్థాయిలో నిర్వహించనున్న 48వ జాతీయస్థాయి శాస్త్రీయ నృత్య, సంగీత పోటీలకు సంబంధించిన గోడపత్రిక పోస్టర్‌ను గురువారం ఉదయం రెడ్‌హిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో డా. కె.వి.రమణాచారి సంస్థ అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్, నిష్టల సుధామాల, జి.వసుంధర, నృత్యగురువులు వై.చలపతిశాస్త్రి, గీతాగణేశన్, డా. ఇందిరాహేమ, వాణీరమణ, శ్రీలత నారపరాజు, వాసా గోపీనాథరావు, డా, అస్మితామిశ్రా, వి.దుర్గారావు, హరనాథ్‌బాబు, కె.చక్రపాణి, బి.వి.శర్మ తదితరులతో కలిసి ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ పోటీలను సీనియర్లు(17-23 సంవత్సరాలు); జూనియర్లు (13-16సంవత్సరాలు); సబ్‌జూనియర్లు (8-12సంవత్సరాలు)గా విభజించి నిర్వహిస్తున్నట్లు, సంగీతంలో కర్ణాటక, హిందూస్థానీ; నృత్యాలలో భరతనాట్యం, కూచిపూడి, ఆంధ్రనాట్యం, కథక్‌లలో పోటీలు నిర్వహిస్తామని, ఎంపికైన వందమంది కళాకారులకు బహుమతులు అందజేస్తారని, ఆసక్తిగల కళాకారులు పూర్తి వివరాలు, దరఖాస్తులకు వై.ఎం.సి.ఏ నారాయణగూడలోని తమ కార్యాలయంలో లేదా వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. నవ్యనాటకసమితి.ఆర్గ (ఓఆర్‌జి) నుండి పొందవచ్చునని వివరించారు.

# ఆసీస్ లియాన్ ఈజ్ లయన్!

## 100 టెస్టులు రికార్డు




**లండన్:** ఆస్ట్రేలియా కీలక స్పిన్నర్ నాథన్ లియాన్ అనూహ్యరికార్డు సాధించాడు. ఇంగ్లండ్‌లోజరుగుతున్న యాషెస్ సిరీస్‌లో లార్డ్స్ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌మ్యాచ్ ఆస్ట్రేలియా తుదిజట్టులో చోటు సాధించిన లియాన్ అంతర్జాతీయ క్రికెట్‌లో వరుసగా 100 టెస్టులు ఆడిన ఏకైక బౌలర్‌గా రికార్డుసాధించారు. మొత్తం ఇలా వరుసగా 100 టెస్టులు ఆడిన ఆరో ఆటగాడిగా లియాన్ నిలిచాడు. లియాన్‌కంటే ముందు ఈ జాబితాలో ఐదుగురున్నారు. వారంతా బ్యాటర్లు. వరుసగా వందటెస్టులు ఆడిన తొలి బౌలర్‌గా కూడా లియాన్ రికార్డు సాధించాడు. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ ఆలిస్టర్‌కుక్ 159, అలన్‌బోర్డర్ 153, మార్క్‌వా 107, సునీల్ గవాస్కర్ 106, బ్రెండన్ మెక్కల్లమ్ 101లు ఉన్నారు. వరుసగా అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా 159 టెస్టులతో ఇంగ్లండ్ మాజీ ప్లేయర్ ఆలిస్టర్‌కుక్ అగ్రస్థానంలో ఉన్నాడు. 35ఏళ్ల నాథన్ లియాన్ 2011 ఆగస్టు 31 ఆస్ట్రేలియా తరపున అరంగేట్రంచేసాడు. శ్రీలంకతో జరిగిన టెస్టు మ్యాచ్‌లో తొలిసారి ఆస్ట్రేలియా జెర్సీ ధరించి బరిలోకి దిగాడు. 2013నుంచి నిర్విరామంగా టెస్టుక్రికెట్ ఆడుతున్నాడు. అప్పటినుంచి టెస్టుల్లోప్రధాన స్పిన్నర్‌గా కొనసాగుతున్నాడు. ఇప్పటివరకూ మొత్తంగా 122 టెస్టులాడిన లియాన్ 495 వికెట్లు తీసాడు. మరో ఐదు వికెట్లు తీస్తే 500 వికెట్లను పూర్తిచేస్తాడు. టెస్టుల్లో ఇప్పటివరకూ 500 వికెట్లను ఏడుగురు బౌలర్లు మాత్రమే తీసారు. లియాన్ మరో ఐదు వికెట్లు తీస్తే ఈజాబితాలో ఎనిమిదో బౌలర్‌గా నిలుస్తాడు. 12 ఏళ్లుగా ఆసీస్ జట్టులో ఉన్నాడు. వన్డేలు, టి20లతోపోలిస్తే టెస్టులే ఎక్కువ ఆడాడు. 2012లో వన్డేల్లో అరంగేట్రంచేసిన ఈ ఆసీస్ స్పిన్నర్ ఇప్పటివరకూ 29 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. జాతీయ జట్టులోకి వచ్చిన ఐదేళ్ల తర్వాత అంటే 2016లో తొలి టి20 ఆడాడు. కెరీర్‌లో రెండు టి20ల్లో మాత్రమే ప్రాతినిధ్యం వహించాడు. ఇంగ్లండ్ వేదికగా యాషెస్ సిరీస్ జరుగుతోంది. ఉత్కంఠభరితంగా సాగిన తొలిటెస్టులో బజ్‌బాల్ టీమ్ ఇంగ్లండ్‌పై విజయం సాధించిన ఆస్ట్రేలియా ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో ఉంది. రెండో టెస్టులో గెలిచి సిరీస్ సమంచేయాలని ఇంగ్లండ్ జట్టు మంచి పట్టుతో ఉంది.

# బట్లర్‌కోసం రాజస్థాన్ భారీ ఆఫర్!




**జైపూర్:** ఐపిఎల్ స్టార్ జోస్ బట్లర్‌కోసం రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ బంపర్ ఆఫర్ ఇచ్చేందుకు రెడీ అవుతోంది. గ్లోబల్‌క్రికెట్‌లో ఆతడినితమ ఫ్రాంచైజీకి రాబట్టుకోవాలని ప్లాన్‌చేస్తోంది. రాజస్థాన్ రాయల్స్‌కు ఆడే బట్లర్ సౌతాఫ్రికా టి20 లీగ్‌లో పార్ల్ రాయల్స్‌కు ఆడుతున్నాడు. అయితే కరీబియన్‌ప్రీమియర్‌లీగ్‌లో మాత్రం బార్బడోస్ రాయల్స్‌కు ఆడటం లేదు. అందుకోసం ఒక భారీ డీల్‌ను తయారుచేసి మొత్తం రాజస్థాన్ రాయల్స్‌కు కట్టిపడేయాలనిచూస్తోంది. ఇంకా బట్లర్‌ముందు ఈ ఆఫర్ ఉంచలేదు. అదే సమయంలో వైట్‌బాల్‌క్రికెట్‌లో చాలా కెరీర్ ఉన్న బట్లర్ ఈ డీల్‌కు సమ్మతిస్తాడా అన్నది ప్రశ్నగా ఉంది. రాజస్థాన్‌తోనే కాకుండా ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీకూడా ఇలాంటి ఒక ఆఫర్‌రెడీచేసింది. ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ జోఫ్రా ఆర్చర్‌కు దీన్ని ఇవ్వాలని అనుకుంది. ప్రస్తుతం ఆర్చర్ ఐపిఎల్‌లో ముంబయి ఇండియన్స్ సౌతాఫ్రికా టి20 లీగ్‌లో ఎంఐ కేప్‌టౌన్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఈ డీల్ ఒప్పుకుంటే ఆర్చర్ మిగతా లీగ్‌లు కూడా ఆడే ఛాన్స్ ఉంటుంది. ఐఎల్‌టి20, ఎంఎల్‌సి వంటి లీగ్స్‌లో ముంబయి తరపున ఆడాలి. అయితే అందుకోసం తమ దేశ క్రికెట్ బోర్డుతో జాతీయ కాంట్రాక్టుకూడా వదులుకోవాలి. అందువల్లనే ఇసిబి ఇపుడు జాతీయ కాంట్రాక్టుల కాలపరిమితిని పెంచేయోచనలో ఉంది. ఆటగాళ్లకు నాలుగేళ్లపాటు నేషనల్ కాంట్రాక్టు ఇవ్వడం, వారి జీతభత్యాలు భారీగా పెంచడంద్వారా తమ ప్లేయర్లు ఫ్రాంచైజీ క్రికెట్ ఆడకుండాచేసేందుకు ఈసీబి ప్రయత్నిస్తోంది. బట్లర్, ఆర్చర్ మాత్రమేకాకుండా లియామ్ లివింగ్‌స్టోన్, శామ్‌కర్రన్ వంటి కీలకప్లేయర్లకు కూడా ఇలాంటి ఆఫర్లు ఇచ్చేందుకు ఫ్రాంచైజీలు సిద్ధంగా ఉన్నాయి.




# రీఎంట్రీకి సిద్ధం అవుతున్న క్రికెటర్లు!

## ఎన్‌సిఎలో భారీ ఎత్తున శిక్షణ

**ముంబయి:** వన్డే వరల్డ్‌కప్ సమీపిస్తున్నవేళ టీమిండియాకు మరింత కలిసొస్తోంది. జట్టుకు దూరం అయిన ఆటగాళ్లు అక్టోబరులోజరిగే వన్డే వరల్డ్‌కప్‌నాటికి సిద్ధం అవుతున్నారు. గాయాలతో వీరంతా దూరం కావడంతో తుదిజట్టు ఎంపికలో మార్పులుచోటుచేసుకుంటున్నాయి. కానీ అనూహ్యంగా అనుకున్న లక్ష్యంకంటే వేగంగా రికవరీ అవుతున్న క్రికెటర్లు మళ్లీ జట్టులోకి వచ్చే ఛాన్స్ ఉంది. బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీలో పేస్‌హార్స్ జస్‌ప్రీత్ బుమ్రా, కెఎల్‌రాహుల్, శ్రేయస్ అయ్యర్‌లు కోలుకుంటున్నారు. తొడగాయంతో ఐపిఎల్‌మధ్యనుంచే వెళ్లిన కెఎల్‌రాహుల్‌ప్రస్తుతం వేగంగా రికవరీ అవుతున్నాడు. చాలాకాలంగా దూరం అయిన పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా సైతం ఫిట్‌గా ఉన్నాడు. బుమ్రా, రాహుల్ సాధ్యమైనంత త్వరగా టీమిండియాకు అందుబాటులో ఉంటారని అంచనా. అయితే శ్రేయస్ అయ్యర్‌పరిస్థితిపై స్పష్టతలేదు. బుమ్రా గత మార్చిలో వెన్ను శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఐపిఎల్ 16సీజన్‌కు దూరం అయ్యాడు.

బుమ్రా వేగంగా కోలుకుంటున్నాడు. జాతీయ క్రికెట్ అకాడమీలో ఉన్న బుమ్రా ప్రాక్టీస్‌కూడా చేస్తున్నాడు. బుమ్రా రోజుకు ఏడు ఓవర్లపాటు బౌలింగ్‌చేస్తున్నాడట. అందువల్లనే ఆగస్టులో ఐర్లాండ్‌తో భారత్ ఆడే టి20 సిరీస్‌లో ఆతడు పునరాగమనంచేస్తాడని వార్తలు వినిపిస్తున్నాయి. ఐర్లాండ్‌తో ఆగస్టు 18 నుంచి 23మధ్యలోభారత్ 3 టి20 మ్యాచ్‌లు ఆడుతుంది. పాండ్యా కెప్టెన్సీలో భారత్ జట్టు అక్కడికి వెళుతుంది. దీనితో బుమ్రా ఐర్లాండ్ టూర్‌తో రీఎంట్రీ ఇచ్చి ఆసియాకప్‌నాటికి పూర్తిగా రెడీ అవుతాడని చెపుతున్నారు. వచ్చేనెలలోబుమ్రా కొన్ని ప్రాక్టీస్ మ్యాచ్‌లు ఆడతాడనితర్వాతనే పిట్‌నెస్‌పై ఒక అంచనాకు వస్తారని తెలుస్తోంది. అయితే బుమ్రాలాంటి కీలకపేసర్ పునరాగమనం పరంగా తొందరపడితే అసలుకే మోసం వస్తుందని మాజీకోసం రవిశాస్త్రి ఇటీవల వెల్లడించిన సంగతి తెలిసిందే. రికవరీకాకముందే మ్యాచ్‌లు ఆడిస్తే మళ్లీ గాయం తీవ్రత పెరుగుతుందని హెచ్చరించాడు.

# చీఫ్‌సెలక్టర్ రేసులో అజిత్ అగార్కర్!



**న్యూఢిల్లీ:** బిసిసిఐ చీఫ్ సెలక్టర్ పదవిని భర్తీచేసేపనిలో దరఖాస్తులు ఆహ్వానించిన బిసిసిఐ ఈ పదవికి ప్రముఖులపేర్లనుపరిశీలిస్తోంది. స్టింగ్ ఆపరేషన్‌లో చేతనశర్మ ఆఫ్‌దిరికార్డు అంశాలు లీక్‌చేయడంతో ఆతడే స్వచ్ఛదంగా వైదొలిగాడు. ఈక్రమంలోనే సెలక్షన్ కమిటీ సభ్యుడుఎస్ఎస్‌దాస్ తాత్కాలిక చీఫ్ సెలక్టర్ బాధ్యతలునిర్వర్తిస్తున్నాడు. ప్రస్తుతం చీఫ్‌సెలక్టర్ పదవికి వీరేంద్రసెహ్వాగ్‌పేరుకుడూఆ ప్రస్తావనకు వచ్చింది. ఇపుడు మాజీ దిగ్గజం అజిత్ అగార్కర్‌కు ఈ పదవి దక్కుతుందని అంచనా. చేతన్‌శర్మ ఉద్వాసన తర్వాత సెలక్షన్ కమిటీలో నార్త్‌జోన్‌నుంచి ఖాళీ ఉంది. ఈ క్రమంలోనే నార్త్‌జోన్ ప్లేయర్లనుంచి దరఖాస్తులు తీసుకున్నారు. వీరిలో షార్ట్‌లిస్ట్ అయిన వారిని ఇంటర్వ్యూచయేసేందుకు క్రికెట్ అడ్వయిజరీ కమిటీ రెడీ అయింది.జట్టు మేనేజ్‌మెంట్‌తో అభిప్రాయభేదాలు వస్తే వాళ్లముందు ధైర్యంగా నిలబడే వ్యక్తిని ఎంచుకోవాలని సిఎసి అనుకుంటున్నట్లు బిసిసిఐ వర్గాలు చెపుతున్నాయి. ఈక్రమంలోనే భారత్ తరపున మంచి రికార్డు ఉన్న అజిత్ అగార్కర్‌పేరు బయటకు వచ్చింది. అంతర్జాతీయ కెరీర్‌లోభారత్ తరపున ఎన్నో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడిన అగార్కర్ 2007లో టి20 ప్రపంచకప్ గెలిచిన జట్టులోసభ్యుడు. గతంలోకూడా అగార్కర్‌కు ఈ పదవి దక్కుతుందని వార్తలొచ్చాయి. కానీ ఈ సారి దాదాపుగా ఖరారయిపోయిందని టాక్.మరికొన్ని వారాల్లోనే చీఫ్ సెలక్టర్‌పదవిలో అగార్కర్‌బాధ్యతలు స్వీకరిస్తాడని సమాచారం.

# వన్డేవరల్డ్‌కప్‌పై గంగూలీ ఆసక్తికరపోస్ట్



**న్యూఢిల్లీ:** భారత్‌లో వన్డే వరల్డ్‌కప్ జరగనున్న నేపథ్యంలో బిసిసిఐ మాజీ బాస్ సౌరభ్ గంగూలీ ఉద్వేగభరిత పోస్టుపెట్టాడు. కరోనాకారణంగా తాను ఛీఫ్‌గా ఉన్న కాలంలో ప్రపంచకప్ నిర్వహించలేకపోయానని, ఈ వరల్డ్ కప్ ఎంత గొప్పగా ఉంటుందని ఆసక్తిగా ఉన్నట్లు చెప్పాడు. అద్భుతమైన వేదికలు చక్కగా కేటాయించారని ఇన్ని వేదికలు ఉన్నాయని మరేదేశం కూడా గర్వంగా చెప్పుకోలేదన్నాడు. అలాగే ప్రపంచం మొత్తం గుర్తుంచుకునేవిధంగా ఈ టోర్నీని బిసిసిఐ నిర్వహిస్తోందన్న ఆశాభావం వ్యక్తంచేసాడు. ప్రపంచం మరిచిపోలేనంతగొప్పగా బిసిసిఐ ఈ టోర్నీ నిర్వహిస్తుంది. బిసిసిఐ జైషా, రోజర్‌బిన్నీ అందరికీ కంగ్రాట్స్ అని గంగూలీ ట్వీట్‌చేసాడు. గంగూలీ అధ్యక్షుడుగా ఉన్నపుడు 2021 టి20 క్రికెట్‌వరల్డ్‌కప్‌ను భారత్‌లోనిర్వహించాలని అనుకున్నారని కానీ కరోనాకారణంగా ఈ టోర్నీని యుఎఇకి తరలించాల్సివచ్చింది.

### యాషెస్ రెండోటెస్ట్

# స్మిత్ సెంచరీ..416 పరుగులకు ఆసీస్ ఆలౌట్!




**లండన్:** యాషెస్ సిరీస్‌లోభాగంగా లార్డ్స్‌వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 416 పరుగులకు ఆలౌట్ అయింది. స్టీవ్‌స్మిత్ 110పరుగులతో సెంచరీ చేయగా ట్రావిస్‌హెడ్ 77, డేవిడ్ వార్నర్ 66 పరుగులుచేసారు. 339/5 ఓవర్‌నైట్ స్కోరుతో రెండోరోజు ఆటను ప్రారంభించిన ఆసీస్ తొలి సెషన్‌లోనే తమ పోరాటాన్ని ముగించింది. రెండో రోజు ఆట ప్రారంభం అయిన కాసేపటికే అలెక్స్ కేరీ వెనుదిరిగాడు. తర్వాత స్టార్క్ కూడా ఆరుపరుగులుచేసి ఔట్ అయ్యాడు. ఈ దశలో కమిన్స్ స్మిత్‌కు జతకలిసాడు. ఇద్దరూ కలిసి 8వ వికెట్‌కు 35పరుగులుజోడించి జట్టుస్కోరును 400 దాటించారు. ఈ దశలో స్మిత్ టెస్టుల్లో 32వ సెంచరీ మార్కును సాధించాడు. తర్వాత కాసేపటికే స్మిత్ ఔట్ కావడం, తర్వాత ఇంగ్లండ్ బౌలర్లు టెయిలెండర్ల పనికానిచ్చారు. ఇంగ్లండ్ బౌలర్లలో జోష్‌టంగ్, ఒలి రాబిన్సన్‌లు చెరో మూడు వికెట్లు తీస్తే జోరూట్ రెండు, ఆండర్సన్, బ్రాడ్‌లు ఒక్కోటిచొప్పున వికెట్లు పడేసారు. తర్వాత తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ వికెట్ నష్టానికి 145 పరుగులుచేసింది. జట్టు విజయానికి 271 పరుగులు దాటాల్సి ఉంటుంది.

# యుబిఎస్‌లో భారీ లేఆఫ్స్!




**వాషింగ్టన్, జూన్ 29:** ఈ యేడాది ఉద్యోగులకు కలిసిరాలేదు. ఎక్కడ చూసినా లేఆఫ్స్ అనే మాటే వినిపిస్తోంది. ఇటీవల ఏర్పడిన బ్యాంకింగ్ సంక్షోభం వల్ల కుప్పకూలిన క్రెడిట్ సూయిస్‌ను యుబిఎస్ గ్రూప్ టేకోవర్ చేసిన విషయం విదితమే. ఈ డీల్ ప్రభావం క్రెడిట్ సూయిస్ ఉద్యోగులపై పడనుంది. త్వరలోనే భారీ సంఖ్యలో సిబ్బంది కోతలు ఉండవచ్చని ఒక నివేదిక వెల్లడించింది. వచ్చే నెల నుంచి క్రెడిట్ సూయిస్ ఉద్యోగుల్లో సగానికిపైగా సిబ్బందిని తగ్గించాలని యుబిఎస్ గ్రూప్ భావిస్తున్నట్లు కూడా వెల్లడించింది. ఈ నిర్ణయం వల్ల లండన్, న్యూయార్క్, ఆసియాలోని క్రెడిట్‌సూయిస్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకుకు సంబంధించిన బ్యాంకర్లు, వ్యాపారులు, సహాయక సిబ్బంది ప్రభావితమవుతారని నివేదిక పేర్కొంది. దాదాపు అన్ని కార్యకలాపాలు ప్రమాదంలో పడతాయని తెలిపింది. క్రెడిట్ సూయిస్‌లో ప్రస్తుతం 45వేల మంది పనిచేస్తున్నారు. కాగా ఈ మొత్తం హెడ్ కౌంట్‌ను 30 శాతానికి లేదా 35వేల మందిని తగ్గించాలని యుబిఎస్ భావిస్తున్నట్లు సమాచారం. కేవలం రెండు బ్యాంకుల స్విస్ దేశీయ వ్యాపారాలను విలీనం చేస్తే దాదాపు 10వేల ఉద్యోగాలు కోతకు గురవుతాయని తెలుస్తోంది. ఈ విషయంపై వ్యాఖ్యానించడానికి యుబిఎస్ నిరాకరించింది. ఆస్ట్రేలియా, చైనాల నుంచి ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లు తగ్గడంతో వచ్చే నెల నుంచి క్రెడిట్ సూయిస్‌లో ఈ విభాగానికి సంబంధించి సిబ్బందినియుబిఎస్ తగ్గించనున్నట్లు కూడా తెలిపింది. యుబిఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సెర్గియో ఎర్మోట్టి కూడా క్రెడిట్ సూయిస్సే స్వాధీనం అనంతరం ఉద్యోగాల కోతల గురించి స్పందించారు. కొన్ని బాధాకరమైన నిర్ణయాలు తప్పవని హెచ్చరించారు. అయితే ఎంత మందిని తొలగిస్తారు అనే గణాంకాలు మాత్రం వెల్లడించలేదు.

# వర్క్ ఫ్రం ఆఫీస్‌పై ఇన్ఫోసిస్ ప్రత్యేకత: సిఇఒ

**ముంబై, జూన్ 29:** వర్క్ ఫ్రం ఆఫీస్ విధానంపై ఇన్ఫోసిస్ సిఇఒ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగులు ఇంటి నుంచి లేదా ఆఫీస్ నుంచి పనిచేసేలా వారికి అనువైన అవకాశాన్ని కంపెనీ కల్పిస్తోందని, అయితే తమ క్లయింట్లలో కొందరు వారి ప్రాజెక్టులను ఆఫీస్ నుంచే నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారని తాజాగా పేర్కొన్నారు. ఇన్ఫోసిస్ 42వ వార్షిక సర్వసభ్య సమావేశంలో షేర్‌హోల్డర్ అడిగిన ప్రశ్నకు కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్ సలీల్ పరేఖ్ స్పందిస్తూ, భవిష్యత్తులో మరింత సామాజిక మూలధనం అవసరమని, కొత్త విషయాలు నేర్చుకునేందుకు, శిక్షణ మొదలైన




వాటి కోసం ఒకరితో ఒకరు కనెక్ట్ అవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. 'మేము ఉద్యోగులకు అనువైన విధానాన్ని అమలు చేస్తున్నాం. ఉద్యోగులు ఇంటి నుంచి లేదా హైబ్రిడ్ విధానంలో పనిచేసే సామర్థ్యాన్ని కలిగి ఉన్నారని విశ్వసిస్తున్నాం. క్లయింట్‌లకు అవసరం అయినప్పుడు మాకు క్యాంపస్‌లో పనిచేసే ఉద్యోగులు ఉన్నారు. దీర్ఘకాలిక ప్రాతిపదికన సామాజిక అనుసంధానం, బృందంగా పని చేయాల్సినచోట ఆ మేరకు పనిచేసే ఉద్యోగులు ఉంటారు' అని సిఇఒ పరేఖ్ అన్నారు. సిఇఒ పరేఖ్ అభిప్రాయాలను ఇన్ఫోసిస్ ప్రతిధ్వనిస్తోందని ఇన్ఫోసిస్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ నిలంజన్ రాయ్ అన్నారు ఉద్యోగులు కొన్నిరోజుల పాటు ఆఫీస్‌కు వచ్చి పని చేసేలా ప్రోత్సహిస్తున్నాం. ఇది సామాజిక మూలధనాన్ని పెంచుతుందని నమ్ముతున్నాం. వర్క్ ఫ్రం ఆఫీస్ అన్నది మా క్లయింట్ అవసరాలపై ఆధారపడి ఉంటుంది. క్లయింట్లు పట్టుబట్టినట్లయితే ఉద్యోగులు ఆఫీస్‌కు వచ్చి పనిచేయాల్సి ఉంటుంది అని వివరించారు. దక్షిణఅమెరికా, మిడ్‌లీస్ట్ ప్రాంతాల్లో వ్యాపారం గురించి మరొక షేర్‌హోల్డర్ అడిగిన ప్రశ్నకు పరేఖ్ బదులిస్తూ, ఇన్ఫోసిస్ ఆ రెండు ప్రాంతాలలో ఉనికిని కలిగి ఉందని, అయితే ఆదాయంలో వాటివాటా చాలా తక్కువగా ఉందని చెప్పారు. కాగా ఇన్ఫోసిస్‌లో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 3.4లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు.

# ఐపిఒ లిస్టింగ్ రూల్స్ మార్చేసిన సెబి..




**ముంబై, జూన్ 29:** భారతీయ స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి, ముంబై స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ఐపిఒలను జారీచేసే కంపెనీల లిస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం కొనసాగుతున్న 6 రోజుల లిస్టింగ్ ప్రక్రియను మూడు రోజులకు తగ్గించేందుకు ఆమోదం తెలిపింది. సెబి ప్రకటించిన టిప్లస్3 రోజుల ప్రక్రియను రెండు దశల్లో అమలు చేయబడనుంది. కొత్త ఐపిఒ లిస్టింగ్ ప్రక్రియ సెప్టెంబర్ 1, 2023న లేదా ఆ తర్వాత రానున్న అన్ని ఐపిఒల కోసం కంపెనీలు 3 రోజుల నుంచి 6 రోజుల మధ్య ఎంచుకోవడానికి అవకాశం ఉంటుంది. మే నెలలోనే సెబి అధ్యయన నివేదిక పేరుతో ఐపిఒ లిస్టింగ్ వ్యవధిని టిప్లస్6 రోజుల నుంచి టిప్లస్3కి తగ్గించాలని నిర్ణయించింది. ఈ మార్పు కంపెనీలతో పాటు ఇన్వెస్టర్లకు కూడా మేలు చేస్తుందని సెబి అభిప్రాయపడుతోంది. గత కొన్ని సంవత్సరాలుగా సెబి దేశంలోని ఐపిఒ ఫ్రేమ్‌వర్క్, కంపెనీలు ఐపిఒ అప్లై కోసం ఫైలింగ్, డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్ ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి చర్యలు తీసుకుంటోంది.

# గుజరాత్‌కు మైక్రాన్ టెక్నాలజీస్

**గాంధీనగర్, జూన్ 29:** ప్రపంచంలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉన్న భారత్ కొత్త రంగాల్లోకి విస్తరించాలని ప్లాన్ చేస్తోంది. ప్రపంచ అవసరాలకు అవసరమైన ఉత్పత్తులను మేక్ ఇన్ ఇండియాకింద జరిగేలా చేసేందుకు ముమ్మర ప్రయత్నాలుచేస్తోంది. తాజాగా భారత దేశపు మొట్టమొదటి సెమీకండక్టర్ చిప్‌లతయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు మైక్రోన్ టెక్నాలజీతో గుజరాత్ ప్రభుత్వం మధ్య ఒప్పందం జరిగింది. ఒప్పందం ప్రకారం ఫ్యాక్టరీని గుజరాత్‌లోని సనంద్‌లో ఏర్పాటుచేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. దీనికింద కంపెనీ దేశంలో రూ.22,540 కోట్లు లేదా 2.75బిలియన్ డాలర్లను పెట్టుబడిగా పెట్టాలని నిర్ణయించింది. కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్వినీ వైష్ణవ్, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ సమక్షంలో మెగా పెట్టుబడి ఒప్పందం జరిగింది. ఇందులో మైక్రాన్ భారతప్రభుత్వం నుంచి మొత్తం ప్రాజెక్ట్ వ్యయానికి 50% ఆర్థిక సహాయాన్ని అందుకోనుంది. అలాగే ఒప్పందం ప్రకారం గుజరాత్ ప్రభుత్వం నుంచి మొత్తం ప్రాజెక్ట్ వ్యయంలో 20% ప్రోత్సాహకాలను పొందుతుందని వెల్లడైంది. ప్రపంచంలో అతిపెద్ద జనాభాతో కూడిన భారత మార్కెట్ భారత్ సెమీ కండక్టర్‌చిప్‌ల దిగుమతిపై ఆధారపడి ఉన్నందున తయారీ రంగం వృద్ధి చెంది డిమాండ్ పెరుగుతుందని భావిస్తున్నారు. దేశంలో మైక్రాన్‌పెట్టుబడి సెమీకండక్టర్ ఉత్పత్తిలో గ్లోబల్ హబ్‌గా మారాలనే భారత ఆశయాలను సుస్థిరం చేయనుంది. అమెరికా-చైనాల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలతో కంపెనీలు తమ కార్య కలాపాలను చైనా నుంచి ఇతర సురక్షితమైన దేశాలకు తరలిస్తున్నాయి. ఇది ఇండియాకు కలిసొస్తోంది.

# కళతప్పిన బులియన్ మార్కెట్

**ముంబై, జూన్ 29:** దేశంలో బంగారం ధరలు గతంలో ఎన్నడూ లేనంత వేగంగా పడిపోతున్నాయి. అయితే రేట్లు తగ్గుతున్నప్పటికీ డిమాండ్ మాత్రం పెరగడం లేదని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. గత కొన్ని రోజులుగా పడిపోతున్న పసిడి ధరలు, గురువారం కూడా అదే ధోరణిని కొనసాగించాయి. ఈ క్రమంలో 10గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.200 తగ్గింది. 24 క్యారెట్లు రూ.210 మేర తగ్గింది. 22 క్యారెట్ల 10 గ్రాముల ధర చెన్నైలో రూ.54,370, ముంబైలో రూ.53,850, ఢిల్లీలో రూ.54వేలు, కోల్‌కతాలో రూ.53,850, బెంగళూరులో రూ.53,850, వడోదరలో రూ.53,900, జైపూర్‌లో రూ.54 వేలు, మధురైలో రూ.54,370, పాట్నాలో రూ.53,900, నాసిక్‌లో రూ.53,880గా ఉన్నాయి. విజయవాడ, విశాఖ పట్నంలలో రూ.53,850గా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాముల చెన్నైలో రూ.59,300, ముంబైలో రూ.58,750, ఢిల్లీలో 58,900 రూపాయలు, కోల్‌కతాలో 58,750 రూపాయలు, బెంగళూరులో రూ.58,750, వడోదరలో రూ.58,800, జైపూర్‌లో రూ.58,900, మధురైలో రూ.59,300, పాట్నాలో రూ.58,800, నాసిక్‌లో రూ.58,750గా, విజయవాడ, విశాఖపట్నంలలో రూ.58,750గా కొనసాగుతున్నాయి. అదేవిధంగా దేశంలో కిలో వెండి ధర రూ.71,900గా కొనసాగుతోంది.



# కోటక్ మహీంద్రా బ్యాంకు రూపే క్రెడిట్ కార్డులు!

**న్యూఢిల్లీ, జూన్ 29:** ప్రైవేట్ రంగ కోటక్ మహీంద్రా బ్యాంకు తన క్రెడిట్ కార్డు వినియోగదారులకు కొత్తగా రూపే కార్డులను తీసుకొచ్చింది. దీనికోసం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ (ఎన్‌పిసిఐ)తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా వినియోగదారులు రూపే క్రెడిట్ కార్డులను యుపిఐ యాప్‌లలో వాడుకోవచ్చని ప్రకటించాయి. కోటక్ రూపే క్రెడిట్ కార్డులను యుపిఐకి అనుసంధానం చేయడం ద్వారా భౌతికంగా కార్డును వెంట తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదని కోటక్ మహీంద్రా బ్యాంకు వెల్లడించింది. క్యూఆర్ కోడ్, పిఓఎస్ పరికరాల వద్ద క్రెడిట్ కార్డు నుంచి లావాదేవీలను నిర్వహించవచ్చని, ఇ-కామర్స్ లావాదేవీలకోసం కూడా వాడుకోవచ్చని తెలిపింది. యుపిఐ చెల్లింపులకు రివార్డు పాయింట్లు, 50 రోజుల వరకు వడ్డీ లేకుండా వినియోగించవచ్చని వివరించింది. ఈ రూపే క్రెడిట్‌కార్డులను ఫోన్‌పే, గూగుల్ పే, భీమ్, మొబిక్విక్




వంటి యాప్‌లలో ఉపయోగించవచ్చు. కాగా రూపేకార్డులను యుపిఐతో అనుసంధానం చేసుకునే సదుపాయాన్ని వివిధ బ్యాంకులు అందుబాటులోకి తీసుకొచ్చాయి.

# వాణిజ్యం

## షావోమికి చుక్కలు చూపిస్తున్న భారత్

**వాషింగ్టన్, జూన్ 29:** చైనాకు చెందిన దిగ్గజ మొబైల్ ఉత్పత్తుల సంస్థ షావోమీ గత కొంత కాలంగా భారత్‌లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఐడి కేసులతో పాటు, మార్కెట్ షేరు కూడా పడిపోవడంతో షావోమీ ఇండియా సంస్థలో మార్పులకు సిద్ధమైంది. దీనిలో భాగంగానే భారీగా లేఆఫ్‌లు విధిస్తోంది. తన కంపెనీలో ఉద్యోగుల సంఖ్యను 1000 దిగువకు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఈ యేడాది ఆరంభం నాటికి షావోమీ ఇండియాలో దాదాపు 1400-1500మంది ఉద్యోగులున్నారు. ఇటీవల ఇందులో 30 మందిని కంపెనీ తొలగించింది. రానున్న రోజుల్లో మరింత మందికి పింక్




స్లిప్‌లు అందేఅవకాశాలున్నట్లు తెలుస్తోంది. సంస్థ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఉద్యోగుల సంఖ్యను 1000దిగువకు తీసుకు రావాలని ప్రయత్నిస్తోంది. దీనిపై షావోమీ అధికార ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ, ఇతరకంపెనీల మాదిరిగానే సంస్థ మార్కెట్ స్థితి, వ్యాపార అంచనాల ఆధారంగా ఉద్యోగుల సంఖ్యపై మేం నిర్ణయాలు తీసుకుంటున్నాం. మాకు సిబ్బంది అవసరమైనప్పుడు తప్పకుండా మళ్లీ నియామకాలు చేపడుతాం' అని చెప్పినట్లు ఒక నివేదిక వెల్లడించింది. కాగా షావోమీ ఇండియాలో పునర్వ్యవస్థీకరణ బాధ్యతలను చైనాలోని మాతృక సంస్థే చూస్తుందని, నిర్ణయాలన్నీ అక్కడి నుంచే అమలవుతున్నాయని తెలిసింది. గత కొన్ని రోజులుగా భారత్‌లో షావోమీ విక్రయాలు గణనీయంగా తగ్గిపోయాయి. మార్కెట్ షేరు కూడా పడిపోయింది. గతరెండు త్రైమాసికాల్లో మార్కెట్ షేరులో షావోమీ ఇండియా అగ్రస్థానం నుంచి మూడో స్థానానికి పడిపోయింది. 2023 తొలి త్రైమాసికంలో కంపెనీ ఎగుమతులు కూడా 7-8 మిలియన్ల నుంచి 5 మిలియన్లకు తగ్గాయి. దీనికి తోడు ఫెమా నిబంధనల ఉల్లంఘనల కింద షావోమీ టెక్నాలజీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన బ్యాంకు ఖాతాల్లోని రూ.5,551.27 కోట్ల డిపాజిట్లను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అధికారులు గతేడాది జప్తు చేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14